


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-8-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 188, పేజీలు : 10+4 వెల : 6.50


పాక్‌లో పట్టాలు తప్పిన ఎక్స్‌ప్రెస్, 33 మంది మృతి 5లో

మూడోరోజు కొనసాగిన జ్ఞానవాపి సర్వే

మూగవోయిన విప్లవ శంఖం

## ప్రజా గాయకుడు గద్దర్ ఇక లేరు

### ఉద్యమగళంతో తెలుగునాట లక్షలాది యువజనులకు స్ఫూర్తినిచ్చిన ప్రజాకవి

### నాలుగు దశాబ్దాలుగా అలుపెరుగక సాగిన 'ప్రజాయుద్ధనౌక'

### నేడు హైదరాబాద్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు



సాహిత్యం, ఉద్యమం గద్దర్ ఊపిరి 6లో

**హైదరాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** ప్రజా గాయకుడు గద్దర్(77) ఇక లేరు. ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు అమీర్‌పేటలోని అపోలో స్పెక్ట్రా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయనకు భార్య విమల, ముగ్గురుపిల్లలు, సూర్యుడు, చంద్రుడు (2003లో అనారోగ్యంతో మరణించాడు), కూతురు వెన్నెల ఉన్నారు. జూలై 20న గద్దర్ గుండెపోటుతో ఆస్పత్రిలోచేరినట్లు వైద్యులు తెలి ≫2

## పరిశ్రమలకు పూర్తి అండ



### ఎంఎస్ఎంఇలకు ఆర్థిక చేయూత

### ప్రభుత్వ సేవలో 25% ఎంఎస్ఎంఇల ఉత్పత్తులు, సేవలు వినియోగం

### చిన్న పరిశ్రమలను ఆదుకొనేందుకు 'రీస్టార్ట్' ప్యాకేజి: సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సూక్ష్మ,చిన్న తరహా, మధ్య పరిశ్రమలు (ఎంఎస్ఎంఇలను)కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఎంఎస్ఎంఇలకు పూర్తి ఆర్థిక చేయూతను ఇవ్వడం, మార్కెటింగ్ కల్పించడం ద్వారా మంచి గుర్తింపు ఇవ్వాలనుకుంటుంది. సమాచార పౌరసంబంధాల శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ యువతీ, యువకులు ఎక్కువ మంది ఆధారపడి ఉన్న ఎంఎస్ఇలను అభివృద్ధి చేసేందుకు వీలుగా వీటి ఉత్పత్తులకు ప్రభుత్వపర సహకారం అవసరమన్నారు. వీటి ఉత్పత్తుల వినియోగానికి ప్రభుత్వ రంగ సంస్థలన్ని తగిన రీతిలో స్పందించాలన్నారు. ఎంఎస్ఇలకు ప్రభుత్వ సంస్థలు, కార్పోరేట్ వ్యవస్థలనుంచి భారీగా రావాల్సిన బకాయిల చెల్లింపులో చొరవ చూపించాలన్నారు. ఈ పరిశ్రమల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ఎపి మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ ప్రైజెస్ ఫెసిలిటేషన్ కౌన్సిల్ వాటి బకాయిల వసూళ్లలోను సహాయ పడుతుందన్నారు.ఈ కౌన్సిల్‌కు రూ.654 కోట్లు బకాయిలకు సంబంధించిన 534 ఫిర్యాదులు వచ్చాయి. వాటిలో 149 ఫిర్యాదులను పరిష్కరించారు. తద్వారా రూ.97 కోట్లు బకాయిలకు పరిష్కారించారు.385 కేసుల్లో 60 కేసులను ఈ నెలలో జరిగే కౌన్సిల్ సమావేశంలో పరిష్కరించనున్నారు. కౌన్సిల్ ముందుకు కొత్తగా 65 కేసులు వచ్చాయి. మరో 78 కేసులు అర్బిట్రేషన్ ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు.

ఎక్కువ సమస్యలను ఇరు వర్గాలతో మాట్లాడటం ద్వారా పరిష్కారం చేస్తారు. సూక్ష్మ,చిన్న తరహా సంస్థలు ఆర్థిక ఇబ్బందులతో రుణాలను చెల్లించలేక ఎన్‌పీఎలుగా మారకుండా ఎంఎస్ఎంఇడి యాక్ట్ 2006 కింద ప్రభుత్వం కౌన్సిల్‌ను ఏర్పాటు చేసింది.సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు ఆర్థిక ఇబ్బందులతో రుణాలను చెల్లించలేక ఎన్‌పీఏలుగా మారకుండా ఎంఎస్ఎంఇడియాక్ట్ 2006 కింద ప్రభుత్వం ఈ కౌన్సిల్‌ను ఏర్పాటు ≫2

### వరద ప్రభావిత ప్రాంతాల్లో నేడు, రేపు సిఎం జగన్

## పర్యటన


**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇటీవల భారీవానలు,వరదలకు తీవ్రంగా ప్రభావితమైన ప్రాంతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సోమ,మంగళవారాల్లో అంటే ఈనెల 7,8 తేదిల్లో సిఎం జగన్ పర్యటిస్తారు. అల్లూరి సీతారామరాజు,ఏలూరు,డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో సీఎం జగన్ పర్యటిస్తారు. వరద ప్రభావిత గ్రామాల ప్రజలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాట్లాడతారు,7వ తేదిన ఆయన అల్లూరి జిల్లా కూనవరం, వీఆర్‌పురం వరద బాధితులతో సీఎం జగన్ సమావేశమవుతారు. రాత్రికి రాజమండ్రి ఆర్అండబి గెస్ట్ హౌస్‌లో అధికారులతో సీఎం జగన్ సమావేశం అవుతారు. ఈ నెల 8వ తేదిన కోనసీమ ≫2

## రాష్ట్రాన్ని కాపాడుకుందాం..

### • నీటి ప్రాజెక్టులు, రోడ్లు సర్వనాశనమయ్యాయి.. • రాష్ట్రాభివృద్ధి దృష్టితో ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలి: మాజీ సిఎం చంద్రబాబు

**నెల్లూరు ఆగస్టు 6, ప్రభాతవార్త-వైద్యం:** రాష్ట్రంలో సాగునీరు నీటిని అందించేందుకు తాను పోరాటం చేస్తుంటే, అవగాహన లేని జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని చంద్రబాబునాయుడు అనే నా రక్తంతో నింపాలని చూస్తున్నాడని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సిఎం జగన్, వైఎస్సార్సీ పాలనపై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై టిడిపి వాస్తవాల చర్చావేదిక ఆదివారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా కేంద్రంలోని కస్తూరిబా గార్డెన్స్‌లో నిర్వహించారు. రాష్ట్రంలో టిడిపి హయాంలో సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, పేద ప్రజలకు ఇళ్ల నిర్మాణం పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో ఆయన వివరించారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేస్తున్న జగన్ ఆకృత్యాలపై ప్రజలందరూ తిరగబడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఇది అని అన్నారు.

ఒక ప్రణాళికాబద్ధంగా భవిష్యత్తులో జరగాల్సిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తమ ప్రభుత్వం చేసిన ప్రతి ప్రణాళికను అవగాహన లేని జగన్ అధికారంలోకి వచ్చాక విధ్వంసం చేశాడని ఆగ్రహంతో ప్రతి అంశాన్ని విపులంగా విశదీకరించారు. ప్రభుత్వ విధివిధానాల వల్ల ≫7




## మల్లవల్లి రైతులకు పరిహారం చెల్లించండి

### పోలీసులు ప్రజల ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తున్నారు: పవన్

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వ అలసత్వ వహించడమే కాకుండా దుర్మార్గంగా ప్రవర్తిస్తోందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోపించారు. మల్లవల్లి రైతులు తమ భూములకు నష్ట పరిహారం అడిగితే పోలీసులతో కొట్టించారన్నారు. రైతుల ఇళ్లలో చొరబడితే ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే అవుతుందన్నారు.2016లో తెలుగుదేశం పార్టీ తీసుకున్న నిర్ణయం ఇది.వారికి టిడిపి అండగా ఉండాలన్నారు.కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లివల్లి రైతుల సమస్యలపై తాను స్పందించి ఉద్యమిస్తానని వెలిపారు.2016 పారిశ్రామికవాడ కోసం అప్పటి చంద్రబాబు ప్రభుత్వం 1,460 ఎకరాలను సేకరించింది.సాగుదారులకు ఎకరాకు ≫2





ఒకే వేదికపై ఇద్దరు విప్లవగాయకులు గద్దర్, వంగపండు (ఫైల్)



సోనియాగాంధీనుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న గద్దర్ (ఫైల్)

# గద్దర్ ఇక లేరు

≫ పారు. ఆగస్టు 3న గద్దర్‌కు బైపాస్ సర్జరీ చేయగా, కోలుకున్నట్లు కనిపించారు. అయితే ఊపిరితిత్తులు, యురినరీ సమస్యలతో గద్దర్ బాధపడుతుండటంతో ఆదివారం ఆయన ఆరోగ్యం మరింత క్షీణించగా, మధ్యాహ్నం కన్నుమూశారు. గద్దర్‌గా అందరికీ సుపరిచితమైన గుమ్మడి విఠల్‌రావు ప్రముఖ విప్లవ కవి. తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ఎంతో కీలక పాత్ర పోషించిన ప్రజాయుద్ధ నౌక గద్దర్. గద్దర్ మరణంతో సికింద్రాబాద్, అల్వాల్‌లోని భూదేవినగర్‌లోని ఆయన నివాసం వద్దకు బంధువులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. దీంతో భూదేవినగర్‌లో విషాద ఛాయలు అలముకున్నాయి. అభిమానుల సందర్శనార్థం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో గద్దర్ పార్థివ దేహాన్ని ఉంచారు.ఆయన మృతిపై పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**మహాబోధి విద్యాలయంలో నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు..**

సోమవారం మధ్యాహ్నం 12 గంటల వరకు ఎల్బీస్టేడియంలో గద్దర్ పార్థివదేహం ఉంటుంది. ఆయన స్థాపించిన విద్యాలయం గ్రౌండ్‌లో అంత్యక్రియలు చేసేందుకు నిర్ణయించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అల్వాల్‌లోని గద్దర్ ఇంటిసమీపంలో ఉన్న మహాబోధి విద్యాలయం ఆవరణలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

**ఐసీయూలోనూ పాటమ్మను వదలని ప్రజాగాయకుడు..**

ప్రజాగాయకుడు గద్దర్ తన స్వరంతో కోట్లాది మంది ప్రజల్లో చైతన్య జ్వాలను రగిల్చారు. చావుకు దగ్గరలో ఉన్నప్పుడు, చివరి క్షణాల్లో కూడా పాటను మాత్రం వదల్లేదు. అపోలో స్పెక్ట్రా ఆస్పత్రిలో ఐసీయూలోనూ పాటలు పాడారని మీడియాకు చెబుతూ ఆయన కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. గద్దర్ సాహిత్యాన్ని, స్వరాన్ని ఎన్నటికీ మరువలేమని నెటిజన్లతో పాటు ప్రజా సంఘాలు, విప్లవకారులు, ఎమోషన్ అవుతున్నారు.

**తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సంతాపం..**

తెలంగాణ తన అద్భుతమైన కవితా శైలి, నాయకత్వ పటిమతో చెరగని ముద్ర వేసిన ప్రముఖ కవి, ఉద్యమకారుడిని కోల్పోయిందని గవర్నర్ పేర్కొన్నారు.

**గద్దర్ మృతికి సిఎం కెసిఆర్ సంతాపం..**

ప్రజాగాయకుడు గద్దర్ మృతి పట్ల సిఎం కెసిఆర్ సంతాపం తెలిపారు. తెలంగాణ పాటకు ప్రపంచ ఖ్యాతి తెచ్చిన ప్రజాగాయకుడు గద్దర్. తన పాటలతో పల్లెపల్లెనా తెలంగాణ భావజాలం వ్యాప్తి చేశారన్నారు. ఆటపాటలతో ప్రజల్లో స్వరాష్ట్ర చైతన్యం రగిలించారని కొనియాడారు. ప్రజల హృదయాల్లో గద్దర్ ప్రజా యుద్ధనౌకగా నిలిచారని..ఆయన మరణంతో తెలంగాణ గొప్ప ప్రజాకవిని కోల్పోయిందన్నారు. ఈ మేరకు గద్దర్ కుటుంబ సభ్యులకు సిఎం కెసిఆర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**గద్దర్ మరణం చాలా బాధకరం: రాహుల్ గాంధీ**

'తెలంగాణ ప్రజాకవి, ప్రజాయుద్ధనౌక గద్దరన్న మరణం గురించి విని చాలా బాధపడ్డాను, తెలంగాణ ప్రజలపై ఆయనకున్న ప్రేమే అణగారిన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసేలా చేసింది. ఆయన వారసత్వం మనందరికీ స్ఫూర్తిదాయకంగా కొనసాగాలి.

**గద్దర్ మృతి బాధాకరం: ప్రియాంక గాంధీ**

గద్దర్ మృతికి ప్రియాంక గాంధీ ట్విటర్ వేదికగా సంతాపం తెలిపారు. ఆయన మృతి చాలా బాధాకరం అని ట్వీట్ చేశారు.

**మంత్రి కెటిఆర్ సంతాపం..**

ప్రజాగాయకుడు గద్దర్ మరణం బాధాకరం అని మంత్రి కెటిఆర్ అన్నారు. గద్దర్ తన గళంతో కోట్ల ప్రజలను ఉత్తేజపరిచారని వివరించారు.తెలంగాణ పాటకు ప్రపంచ కీర్తి తెచ్చారు. ఆయన మృతి బాధించింది. ఆయన లేని లోటు పూడ్చలేనిది. ప్రజా కలలు వర్థిల్లినంతకాలం ఆయన పేరు ఉంటుంది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను.

**తమ్ముడా..అంటూ ఆప్యాయంగా పలకరించారు: పవన్ కల్యాణ్**

ప్రజాగాయకుడు గద్దర్ మృతికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ గద్దర్ మరణించారంటే నమ్మశక్యం కావడంలేదు. అస్వస్థతతో బాధపడుతున్న ఆయన్ను చూడటానికి కొద్ది రోజుల క్రితమే ఆసుపత్రికి వెళ్లాను. తమ్ముడా..అంటూ ఆప్యాయంగా పలకరించారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో నెలకొన్న పరిస్థితులు, జాతీయ అంతర్జాతీయ విషయాల గురించి మాట్లాడుకున్నాం. 'మా భూమి' చిత్రంలో ఆయన గానం చేసిన బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి అనే చైతన్య గీతం అజరామరం' అని చెప్పారు.

**గద్దరన్న ఇక లేరన్న వార్త కలిచివేసింది: వైఎస్ షర్మిల**

ఇది అత్యంత విషాదభరితమైన వార్త. ప్రజా పోరాటాల మహా శిఖరం ఒరిగిపోయింది. మానవత్వం, త్యాగనిరతి, మహోన్నతమైన వ్యక్తిత్వం, ప్రజల గొంతు మూగబోయింది అని వైఎస్ షర్మిల అన్నారు.

**సోమవారం మధ్యాహ్నం వరకు ఎల్బీస్టేడియంలో గద్దర్ పార్థివదేహం: సీతక్క**

ప్రజల సందర్శనార్థం ఎల్బీ స్టేడియంలో గద్దర్ పార్థివ దేహం సోమవారం మధ్యాహ్నం వరకు ఉంటుందని ఎమ్మెల్యే సీతక్క చెప్పారు. గద్దర్ అభిమానులు, ప్రజలు, గద్దర్ పార్థివ దేహాన్ని చూడలనుకుంటున్న వారు ఎల్బీ స్టేడియానికి రావచ్చునని సీతక్క చెప్పారు. సోమవారం గద్దర్ అంత్యక్రియలు జరుగుతాయి.

**ప్రజా వాగ్గేయకారులలో మరో శకం ముగిసింది: ఆర్.నారాయణమూర్తి**

ఒక అన్నమయ్య పుట్టారు. దివంగతులయ్యారు. ఒక రామదాసు పుట్టారు. దివంగతులయ్యారు. ఒక పాల్ రబ్బన్ పుట్టారు. దివంగతులయ్యారు. ఒక గద్దర్ పుట్టారు. దివంగతులయ్యారు. ప్రజా వాగ్గేయకారులలో మరో శకం ముగిసింది అన్నారు.



ఆదివారం ప్రజాగాయకుడు గద్దర్ మృతదేహానికి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్

# పరిహారం చెల్లించండి

≫ రూ.7.50లక్షల పరిహారం చొప్పున ఇస్తానని నిర్ణయించింది.అయితే అప్పటి నుంచి అర్హులైన తమకు పరిహారం అందలేదంటూ అప్పటి నుంచి కొందరు రైతులు పోరాటాలె చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వారాహి విజయయాత్ర మూడవ దశకు సన్నద్ధమవుతున్న పవన్ కల్యాణ్ మల్లవల్లి పారిశ్రామికవాడలోని రైతులను పవన్ కల్యాణ్ ఆదివారం కలుసుకున్నారు. వారి సమస్యలను విన్నారు.సుదీర్ఘకాలం నుంచి తమ భూములకు నష్టపరిహారం అడుతుంటే ప్రభుత్వం స్పందించడం లేదని రైతుల పవన్‌కు వివరించారు.ఈ విషయంలో తమకు గత ప్రభుత్వంగాని,ఇప్పటి ప్రభుత్వం నుంచిగాని సహకారం లేదన్నారు.అందుకు స్పందించిన పవన్ కల్యాణ్ ఈ విషయంలో తాను ప్రభుత్వంతో పోరాడతామన్నారు.భూములు తీసుకున్న ప్రభుత్వ న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు.కులాలు,పార్టీ,ప్రాంతాల వారిగా రైతులను విడదీయలేమన్నారు.రైతుల్లో ఐక్యత లేకుంటే అనేక సమస్యలు వస్తాయన్నారు.కొత్త ప్రభుత్వం వచ్చాక మల్లవల్లి రైతుల సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు.రైతులపై దాడి చేసే హక్కు ప్రభుత్వానికి లేదన్నారు.పరిస్థితులకు అనుగుణంగా పనిచేసే పోలీసులను తాను తప్పుపట్టనన్నారు.ప్రభుత్వం ఎమ్మెల్యేలు చెప్పినట్లే పోలీసులు వింటారన్నారు. మల్లవల్లి రైతులకు పరిహారం ఇచ్చే వరకు అండగా ఉంటామన్నారు. మల్లవల్లి రైతులపై పోలీసుల దౌర్జన్యం సరికాదన్నారు. గ్రామంలో నష్టపరిహారం కోసం అడిగిన రైతులను జైలుకు పంపి ఇబ్బందులు పెట్టారన్నారు. ప్రభుత్వ అవసరాలకు ప్రజల నుంచి భూములు తీసుకోవచ్చునన్నారు.2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలన్నారు. మల్లవల్లి విషయంలో రైతులకు న్యాయం జరుగలేదు.పరిహారాన్ని కొందరు రైతులకే ఇచ్చారన్నారు.ఆ తరువాత రకరకాల కారణాలతో పరిహారం ఆపేసారన్నారు,వారికి జగన్ ప్రభుత్వం తక్షణం న్యాయం చేయాలన్నారు.వెంటనే బాధితులందరికి నష్ట పరిహారం అందించాలన్నారు.బెదిరించి రైతుల కనీస హక్కులను కాలరాయలే రన్నారు.ఈ విషయంలో తాము చాలా స్థిరంగా నిలిచి ప్రభుత్వంతో పోరాడతామన్నారు. రాష్ట్రంలో హక్కుల కోసం ఉద్యమిస్తే అణచివేయాలని చూస్తున్నారన్నారు. ఆ పరిస్దితి భవిష్యత్తులో ఉండదన్నారు.వచ్చే ఎన్నికలతో అరాచక శక్తులు అంతమవుతాయన్నారు. జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ నాదెండ్ల మనోహర్, ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అధికార లాంఛనాలతో నేడు గద్దర్ అంత్యక్రియలు

## సిఎస్ శాంతికుమారిని ఆదేశించిన తెలంగాణ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధానప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు6:** ప్రజాగాయకుడు,ప్రజాయుద్ధనౌక గద్దర్ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. తన జీవితకాలం ప్రజల కోసమే బతికిన ప్రజావాగ్గేయకారుడు గద్దర్ తెలంగాణ గర్వించే బిడ్డ అని సిఎం అన్నారు. జీవితాంతం చేసిన వారు చేసిన త్యాగాలు ప్రజా సేవకు గౌరవ సూచకంగా దివంగత గద్దర్ అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. ఈ మేరకు గద్దర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి సంబంధించిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని సిఎం కెసిఆర్ ఆదేశించారు. మరోవైపు ఎల్బీ స్టేడియానికి వెళ్లిన మంత్రి కెటిఆర్... గద్దర్ పార్థీవ దేశానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాగా, గద్దర్ అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని కాంగ్రెస్ నేతలు, కవులు,ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.

# సిఎం జగన్ పర్యటన

≫ జిల్లా ముమ్మిడివరం మండలం గురజాపు లంకలో పర్యటించనున్నారు.తానేలంక, రామాలయం పేటలో వరద బాధితులతో సీఎం జగన్ మాట్లాడతారు,అయినవిల్లి మండలం తోటరాముడి వారిపేట,కొండకుదురు సందర్శనకు సీఎం జగన్మోహనరెడ్డి వెళ్తారు.

# పరిశ్రమలకు పూర్తి అండ

≫చేసింది.ఈ అంశాలను అధికారులకు సిఎం జగన్ వివరిస్తూ రాష్ట్రంలో లక్షకుపైగా ఉన్న సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమలను రక్షించుకోక పోతే నిరుద్యోగం గణనీయంగా పెరుగుతుందని అన్నారు.ఈ పరిస్థితిని నియంత్రించేందుకు ఎంఎస్ఎంఇలను ఆదుకునేందుకు రూ.1,110కోట్లు 'రీస్టార్ట్' ప్యాకేజీని అందిస్తున్నామని సిఎం జగన్ స్పష్టం చేసారు.దీని ద్వారా 10 లక్షల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. ఎంఎస్ఎంఇల సమస్యలను పరిష్కరించే విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేటు రంగంలో ఎక్కువ మందికి ఉపాధిని కల్పించేది ఎంఎస్ఎంఇలేనని ఈ సందర్భంగా సిఎం జగన్ అన్నారు. లాక్‌డౌన్ కారణంగా ఈ రంగం పూర్తిగా కుదేలైన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.వీటిని ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అన్ని రకాలుగా ఆదుకుంటున్నామన్నారు. ప్రతి పరిశ్రమకు తక్కువ వడ్డీకే రుణాలు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామన్నారు.వర్కింగ్ క్యాపిటల్ రుణాలు తక్కువ వడ్డీకి ఇప్పించేందుకు వీలుగా రూ.200కోట్లు కార్పస్ నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు,ఆరు నుండి ఎనిమిది శాతం వరకు వడ్డీ రుణాలను అందిస్తామన్నారు.ఈ ఏడాది ఫిబ్రవరి29 నాటికి ప్రామాణిక ఖాతాలు నిర్వహిస్తున్న ఎంఎస్ఎంఇలకు ఎటువంటి పూచీకత్తు లేకుండా అదనపు నిర్వాహణ మూలధనం పరిమితిని 20శాతానికి పెంచినట్లు వివరించారు.రుణ వత్తిడిలో వున్న ఎంఎస్ఎంఈలకు వాటి ఈక్విటీలో 15శాతంకు సమానంగా గరిష్టంగా రూ.75లక్షల వరకు బ్యాంకుల రుణాలను మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.ఎంఎస్ఎంఈలకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిలతో సహా మొత్తం రూ.904.80కోట్లు మేరకు పారిశ్రామిక ప్రోత్సహకాలను మంజూరు చేసామన్నారు.ఇందులో తొలి విడుతగా రూ.450కోట్లు విడుదల చేసామన్నారు.ఈ డబ్బు చిన్న,చితక పరిశ్రమలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఇంకా ఏమీ చేస్తే ఈ పరిశ్రమలు నిలబడతాయనే విషయంలో ఆలోచించి ఒక ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.కరోనా సమయంలో ఈ పరిశ్రమలు మూతపడిన విషయాన్ని పరిగణనలోకి తీసుకుని మూడు నెలలకు సంబంధించి ఫిక్స్‌డ్ ఛార్జీలు ఏప్రిల్ నుంచి జూన్ వరకు మొత్తం దాదాపు రూ.188కోట్లు మాఫీ చేసామన్నారు.ఈ మొత్తం ప్రభుత్వమే భరిస్తుందన్నారు.రా ష్ట్రంలో 97,428 పరిశ్రమలు రాష్ట్రంలో ఉండగా వాటి మీద 10లక్షల మందికి మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వ విభాగాలు కొనుగోలు చేసే వస్తుసేవల్లో కనీసం 25శాతం సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమల నుంచి కొనుగోలు చేసే విధంగా ఆదేశాలు జారీ చేసామన్నారు.అందులోను నాలుగు శాతం ఎస్సీ,ఎస్టీ మహిళా యాజమాన్యాలు నిర్వహిస్తున్న సంస్థల నుంచి కొనుగోలు చేస్తామన్నారు.ఇలా చేసిన కొనుగోళ్లకు చెల్లింపులు జరుగుతాయని స్పష్టం చేసారు.ఎంఎస్ఎంఈలకు టెండరు సెట్ల ఫీజు, కనీస టర్నోవరు నిబంధనలనుండి మినహాయింపును ఇస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం స్థూల,చిన్న.మధ్య తరహా పారి శ్రామిక రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.వలసలను తగ్గించి ఉపాధి అవకాశాలను కల్పించడం,ఎంఎస్ఎంఈల పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలన్నారు.ఈ క్రమంలో ప్రతి జిల్లాలో మూడో జాయింట్ కలెక్టరుకు ఎంఎస్ఎంఈల బాధ్యతను అప్పగిస్తోందని తెలిపారు.జిల్లా ల్లో పరిశ్రమల అవసరాలు గుర్తించాలన్నారు ప్రభుత్వ విభాగాలు కొనుగోలు చేసే వస్తుసేవల్లో కనీసం 25శాతం సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమల నుంచి ఉండే విధంగా ఆదేశాలు జారీ చేసామన్నారు.అందులోను నాలుగు శాతం ఎస్సీ,ఎస్టీ మహిళా యాజమాన్యాలు నిర్వహిస్తున్న సంస్థల నుంచి కొనుగోలు చేస్తామన్నారు.ఇలా చేసిన కొనుగోళ్లకు చెల్లింపులు ఎప్పటికప్పుడు జరుగుతాయని స్పష్టం చేసారు.ఎంఎస్ఎంఈలకు టెండరు సెట్ల ఫీజు, కనీస టర్నోవరు నిబంధనలనుండి మినహాయింపును ఇస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం స్థూక్ష్మ,చిన్న.మధ్య తరహా పారి శ్రామిక రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన ప్రభుత్వం ఎంత గుణాత్మకంగా వ్యవహరిస్తోందో,అదే దిశలో కార్మికుల సంక్షేమం,భద్రత కోసం చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక భద్రత కోసం ప్రత్యేక విధానాన్ని అమలులోకి తీసుకుని రావాలని.ఏడాదికి రెండు సార్లు కాంప్లియన్స్ నివేదికలు,నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు అమలు చేయాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ప్యాక్టరీలపై బలమైన పర్యవేక్షణ యంత్రాంగం,థర్డ్ పార్టీ తనిఖీలు జరగాలన్నారు.వస్త్ర తయారీరంగంలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలిపేలా మౌళిక సదుపాయాలు అందజేయడంతోపాటు టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటుకు ముందుకు వచ్చేవారికి 50% రాయితీ అందించనున్నారు. దిగుమతి, ఎగుమతులతో సహా పోర్టులకు సమీపంలో కారిడార్ల ద్వారా రవాణా సంబంధిత అంశాలను అనుసంధానం చేసి సహకరించనున్నారు. సహజ వనరులను వినియోగించుకుంటూ ఎటువంటి సవాళ్ళనైనా స్వీకరించడానికి ప్రభుత్వం సన్నద్ధమై ఉంది. నైపుణ్య చేనేత కళాకారుల విలువ పెంచుతామని, మార్కెటింగ్, బ్రాండింగ్‌కు అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రభుత్వం ముందుంటుందని, చేనేత రంగతానికి ప్రభుత్వం అన్ని విధాల బాసటగా ఉంటుందని తెలిపారు.

## వారం - వర్జ్యం

**7-8-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
షష్ఠి ఉ.10-53; రేవతి ఉ.07-53
వర్జ్యం తె.03-13 ల 04-45
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. వాహన యోగం. ప్రయాణం చేస్తారు.

**వృషభం:** మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** ఆకస్మిక ధన ప్రాప్తి. బంధు, మిత్రులతో వివాదాలు.

**కర్కాటకం:** వ్యాపారులకు యథాతథం. ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**సింహం:** అన్ని వ్యవహారాల్లో విజయం. ఆర్థికంగా బాగుంటుంది.

**కన్య:** వ్యాపారులకు లాభం. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కళాకారులకు ప్రోత్సాహం.

**తుల:** క్రయ-విక్రయాలు సామాన్యం. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** ప్రశాంతత కరువవుతుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబ సభ్యులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మకరం:** వాహన యోగం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు ఉన్నత పదవి లభిస్తుంది.

**మీనం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:06/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 784476
2nd Prize Rs.7000/- 68054
3rd Prize Rs.3500/-
03528 06951 13573 31473 32114
35915 48101 49249 84309 90088
4th Prize Rs.200/-
0119 2266 2504 2647 3360 4358 5113
5893 7316 7595
5th Prize Rs.100/-
0525 1197 1664 2253 3714 4119 4993
6885 7246 9915
6th Prize Rs.50/-
0186 1451 2895 4523 6686 7935 9372
0260 1571 2897 4852 6854 7997 9384
0439 1700 2913 4858 7080 8008 9406
0483 1735 3204 5037 7145 8079 9518
0719 1765 3224 5456 7149 8579 9677
0858 1789 3374 5653 7173 8634 9682
0959 1957 3516 5709 7319 8731 9708
0985 2040 3686 5888 7380 8803 9719
1070 2052 3738 6018 7404 8875 9946
1131 2077 4086 6065 7445 8892 9954
1134 2199 4162 6272 7532 8943
1311 2263 4167 6310 7596 9143
1346 2449 4189 6358 7681 9149
1365 2564 4330 6507 7837 9261
1405 2892 4506 6656 7858 9288

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 742472
2nd Prize Rs.7000/- 77845
3rd Prize Rs.3500/-
00785 11527 13525 17326 26848
35039 50729 56402 61499 69371
4th Prize Rs.200/-
0534 0555 0639 1423 2183 2638 3170
5540 7058 7588
5th Prize Rs.100/-
1599 1606 1666 1982 4082 4596 6106
7273 8107 9399
6th Prize Rs.50/-
0069 1694 2739 3854 5507 7041 8712
0203 1697 2742 3874 5660 7092 9080
0585 1702 2831 4044 5720 7136 9234
0597 1848 2963 4202 5772 7291 9350
0885 1909 3158 4291 5820 7361 9590
0900 1970 3187 4304 5872 7668 9691
0913 2125 3246 4341 5992 7709 9747
1036 2155 3255 4475 6022 7859 9787
1145 2208 3313 4738 6094 8004 9977
1169 2276 3366 4887 6113 8020 9997
1245 2284 3457 5057 6165 8044
1252 2308 3571 5168 6289 8272
1277 2383 3574 5255 6899 8362
1447 2540 3710 5314 6955 8363
1497 2731 3810 5398 6996 8682

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:06/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 536123
2nd Prize Rs.7000/- 29131
3rd Prize Rs.3500/-
31068 36865 56862 57950 59013
61111 66963 72236 81998 88150
4th Prize Rs.200/-
0488 0691 2336 2449 4651 5949 7534
8686 9025 9677
5th Prize Rs.100/-
0126 0545 0983 2081 3390 4345 6669
7264 9578 9873
6th Prize Rs.50/-
0130 1573 3023 4324 5924 7464 9035
0252 1794 3114 4503 5975 7491 9092
0360 1917 3285 4695 6092 7521 9227
0364 2049 3349 4737 6125 7571 9255
0584 2238 3367 4928 6181 7643 9398
0585 2293 3459 5029 6391 7655 9469
0586 2388 3558 5268 6422 7907 9529
0607 2435 3564 5273 6510 7935 9574
0629 2495 3574 5338 6774 7997 9637
0665 2683 3670 5525 6808 8070 9733
1020 2691 3738 5630 7014 8291
1057 2807 3791 5669 7046 8610
1207 2831 3869 5724 7406 8669
1301 2914 3905 5878 7427 8825
1354 2990 4000 5905 7438 8992

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 642291
2nd Prize Rs.7000/- 29812
3rd Prize Rs.3500/-
02737 06281 12624 12777 32311
36617 50143 71466 93379 94191
4th Prize Rs.200/-
0376 2042 3221 4025 4577 6292 7325
7899 9717 9776
5th Prize Rs.100/-
0617 1473 1526 1992 3732 5638 6603
8466 9669 9781
6th Prize Rs.50/-
0194 1300 2668 5016 6924 8297 9404
0196 1310 2680 5035 6999 8309 9445
0231 1360 2683 5057 7004 8327 9542
0245 1741 2807 5375 7051 8370 9613
0330 1770 3268 5511 7172 8418 9696
0412 1820 3302 5545 7193 8742 9708
0481 1895 3474 5647 7318 8816 9712
0510 2009 3542 5967 7326 8834 9837
0638 2378 3612 6141 7402 9083 9862
0662 2389 3635 6512 7429 9087 9958
0774 2402 3905 6615 7600 9101
0819 2435 4116 6708 7850 9182
1056 2568 4331 6726 7882 9209
1144 2573 4493 6864 8246 9239
1297 2608 4631 6899 8264 9261

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:06/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 777667
2nd Prize Rs.7000/- 74027
3rd Prize Rs.3500/-
15394 29888 29987 30980 33347
36502 38542 57640 60718 65717
4th Prize Rs.200/-
1173 2026 3131 5366 6086 7087 7599
8733 8907 8916
5th Prize Rs.100/-
0939 2292 2509 4988 5789 5806 6298
6609 7501 8030
6th Prize Rs.50/-
0121 1707 2755 3767 4850 6698 8801
0238 1744 2781 3818 4919 6723 8934
0281 1763 2812 3833 5170 6805 9225
0354 1946 2836 3928 5190 6884 9227
0475 1964 2837 3935 5313 7160 9240
0567 2161 2850 3943 5321 7325 9327
0623 2268 2980 3971 5337 7601 9351
0660 2283 3100 4051 5595 7797 9446
0676 2286 3185 4097 5682 7830 9658
0716 2354 3190 4268 5712 7845 9736
0973 2376 3214 4288 5780 7914
1106 2431 3369 4366 5914 7932
1197 2441 3394 4389 6374 8146
1318 2610 3548 4502 6398 8275
1441 2682 3716 4598 6501 8568

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 479865
2nd Prize Rs.7000/- 14853
3rd Prize Rs.3500/-
20704 21719 35063 35793 44623
45009 59318 66848 73467 75368
4th Prize Rs.200/-
2221 2750 2942 4446 5285 6060 6855
8379 8497 9618
5th Prize Rs.100/-
0743 1849 3119 3926 4802 5663 6873
7453 8599 9319
6th Prize Rs.50/-
0157 1834 3800 5572 6339 7989 9231
0422 2074 3836 5628 6660 8072 9245
0455 2626 4018 5701 6825 8129 9343
0492 2728 4090 5730 6842 8206 9508
0712 2745 4133 5733 7104 8496 9567
0759 2993 4464 5780 7262 8586 9627
0769 3169 4638 5794 7266 8626 9649
0959 3220 4730 5813 7385 8730 9715
1035 3237 4752 5903 7582 8741 9765
1064 3327 4768 5920 7637 8949 9900
1425 3406 4989 5991 7699 8959
1475 3471 5050 6054 7788 9016
1717 3544 5079 6105 7800 9141
1792 3638 5173 6132 7847 9177
1810 3722 5395 6250 7870 9219

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:06/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 168741
2nd Prize Rs.7000/- 78729
3rd Prize Rs.3500/-
02831 13443 18762 22224 27503
33748 62013 62880 78454 92179
4th Prize Rs.200/-
0279 0960 4460 5422 5488 7514 9064
9312 9658 9775
5th Prize Rs.100/-
0027 0344 1407 1486 5466 5703 6537
6883 7185 7187
6th Prize Rs.50/-
0173 1950 2870 4419 6020 6978 8503
0199 1999 2923 4423 6050 7229 8557
0220 2022 2994 4822 6077 7230 8575
0665 2057 3065 4849 6090 7295 8666
0748 2165 3112 4854 6150 7345 8699
0787 2178 3120 4873 6221 7355 8797
0852 2266 3377 4983 6282 7410 9060
1005 2315 3604 5060 6316 7979 9131
1014 2454 3746 5376 6365 8042 9611
1198 2489 3957 5449 6464 8063 9759
1249 2534 4062 5590 6466 8113
1361 2554 4072 5736 6733 8157
1377 2650 4168 5790 6770 8440
1481 2669 4373 5896 6806 8455
1553 2862 4408 5938 6907 8471

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 454379
2nd Prize Rs.7000/- 11239
3rd Prize Rs.3500/-
10238 20202 43017 45421 48335
55678 78071 80275 82359 87148
4th Prize Rs.200/-
0954 1826 1914 2856 6659 8065 8766
8873 9497 9813
5th Prize Rs.100/-
1719 2539 3173 5716 7273 7578 7913
7960 8432 9641
6th Prize Rs.50/-
0143 1708 3383 5087 6243 7380 9057
0177 1815 3418 5088 6251 7505 9340
0295 1835 3497 5141 6300 7565 9374
0491 2075 3640 5502 6551 7701 9720
0521 2166 3678 5541 6577 7806 9731
0696 2202 4041 5605 6770 7826 9742
0708 2491 4330 5641 6958 7867 9751
1068 2602 4486 5670 7125 8047 9752
1184 2668 4544 5677 7175 8144 9887
1235 2983 4714 5723 7191 8445 9910
1316 2999 4811 5817 7192 8587
1404 3182 4840 6038 7245 8695
1514 3257 4978 6060 7294 8727
1521 3312 5018 6210 7298 8853
1622 3348 5033 6224 7326 8854

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:06/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 737508
2nd Prize Rs.7000/- 83426
3rd Prize Rs.3500/-
14978 15352 17355 17987 22570
39120 48726 63168 67702 92066
4th Prize Rs.200/-
2513 3324 4453 4570 4725 4912 6510
8382 9074 9539
5th Prize Rs.100/-
0388 0736 1484 1836 4301 4779 6003
6294 8717 8808
6th Prize Rs.50/-
0165 1317 2974 4504 6241 7150 8711
0169 1339 2980 4895 6274 7271 8747
0190 1430 3233 4902 6290 7283 8749
0366 1469 3357 5042 6390 7400 8853
0527 1768 3373 5065 6428 7525 9023
0530 1922 3434 5157 6440 7563 9062
0602 1970 3442 5307 6468 7622 9149
0649 2072 3543 5478 6480 7686 9283
0651 2087 3643 5527 6566 8191 9289
0734 2210 3829 5783 6678 8333 9342
0765 2431 3980 5792 6700 8401
0770 2579 4102 6000 6788 8493
0853 2678 4174 6029 6917 8581
0862 2788 4188 6042 6945 8690
1004 2946 4214 6141 7025 8696

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 243323
2nd Prize Rs.7000/- 67949
3rd Prize Rs.3500/-
03464 28477 34332 38802 49995
51781 60965 63505 75749 86177
4th Prize Rs.200/-
2162 2396 3701 3756 4266 4505 8197
8825 8856 8996
5th Prize Rs.100/-
3072 3234 3736 4711 5333 6155 6590
8140 8369 8639
6th Prize Rs.50/-
0039 1291 2838 4606 5865 7753 9161
0065 1367 3224 4754 5868 7821 9191
0070 1445 3413 4847 5919 7834 9287
0265 1449 3463 4907 6002 7978 9362
0305 1512 3627 4939 6122 8110 9400
0398 1808 3647 5099 6139 8179 9455
0421 1813 3692 5246 6258 8235 9590
0490 2186 3837 5255 6314 8568 9610
0686 2394 3869 5309 6344 8730 9671
0837 2422 3999 5377 6914 8790 9973
0877 2526 4045 5450 6972 8844
1014 2709 4122 5468 6973 8897
1035 2738 4314 5584 7014 8957
1090 2770 4395 5622 7071 9054
1221 2787 4477 5696 7367 9130

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:06/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 436182
2nd Prize Rs.7000/- 71820
3rd Prize Rs.3500/-
14369 25558 36746 47379 58643
69174 69703 71444 82509 93246
4th Prize Rs.200/-
2371 2813 2838 2971 4297 5004 6055
6888 7703 9222
5th Prize Rs.100/-
3242 3463 5041 5445 6978 8536 9303
9305 9400 9809
6th Prize Rs.50/-
0009 0969 2298 4217 5950 8265 9288
0117 1062 2395 4218 5957 8329 9313
0177 1076 2398 4313 6358 8393 9335
0179 1140 2412 4342 6479 8444 9439
0248 1169 2559 4642 6892 8512 9480
0253 1218 3036 4644 6952 8589 9601
0304 1389 3131 4863 7089 8592 9684
0347 1549 3143 5067 7240 8598 9702
0596 1685 3192 5282 7290 9024 9830
0609 1689 3294 5627 7371 9027 9956
0746 2115 3346 5637 7415 9038
0786 2118 3397 5658 7760 9065
0810 2119 3494 5665 7894 9092
0908 2229 3685 5766 7900 9218
0966 2261 3859 5830 8197 9247

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 681707
2nd Prize Rs.7000/- 24928
3rd Prize Rs.3500/-
13360 24151 35908 46450 57303
57828 68257 79305 79957 92276
4th Prize Rs.200/-
1367 1611 1709 2210 3702 5795 6775
7920 8555 9714
5th Prize Rs.100/-
0657 0742 1778 2540 2828 3470 5341
8321 9404 9907
6th Prize Rs.50/-
0128 1271 3194 5023 6525 7875 9070
0241 1580 3229 5137 6581 7877 9145
0251 1702 3614 5174 6591 7948 9173
0276 1725 3674 5180 6623 8201 9370
0298 1770 3759 5288 6716 8262 9399
0428 1911 4133 5405 6798 8289 9718
0448 1953 4270 5577 7305 8348 9779
0531 1960 4275 5853 7329 8385 9830
0549 2080 4497 5877 7386 8476 9859
0658 2284 4732 6004 7450 8591 9984
0881 2486 4747 6302 7511 8695
0915 2504 4854 6328 7561 8711
1091 2644 4864 6356 7601 8716
1143 2843 4993 6481 7627 8851
1240 2905 5005 6507 7643 9038

# నాలుగేళ్ల పాలనతో సుబ్బారెడ్డి సంతృప్తి!



బోర్డు సమావేశం (ఫైల్)

## దేవుని సేవకుడిగా భక్తులకు మెరుగైన సేవలు

## నేడు టిటిడి ధర్మకర్తలమండలి చివరి సమావేశం

**తిరుమల,ఆగస్టు 6ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్య భక్తులకు సంతృప్తికర సేవలందించడమే తమ ధర్మకర్తలమండలి ప్రాధాన్యత అని తొలిసారి ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన వైవి సుబ్బారెడ్డి ఆ దిశగా నాలుగేళ్ల పాలన సంతృప్తికరంగా పూర్తి చేశారు. పలు దఫాలుగా జరిగిన బోర్డు సమావేశంలో ఎన్నో కీలక అంశాలు తీర్మానించి ఆమోదం తెలిపారు. ప్రధానంగా విఐపి బ్రేక్ దర్శనాల్లో అమలుచేసిన ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 సాధా రణ బ్రేక్ దర్శనాలను ఒక్క తీర్మానంతో రద్దుచేశారు. ఆ స్థానంలో ప్రోటోకాల్ బ్రేక్ దర్శనం తరువాత మిగిలిన బ్రేక్ దర్శనాలను అందరికీ ఒకే విధానం అమలుచేసి భక్తుల మన్ననలు అందుకు న్నారు. ఎన్నో ఏళ్లుగా దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని ఉద్యోగుల ఇళ్ల స్థలాల కేటాయింపు, భక్తులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పన, సామాన్యభక్తులకు సంతృప్తికర, వీలైనంత వరకు త్వరగా సర్వదర్శనం చేయించడం వంటివి అమలుచేశారు. ఇంకా సామాన్యభక్తులు ఇష్టదైవాన్ని మరింత దగ్గరగావీక్షించే అవకాశం ఉన్న ఆర్జితసేవల ధరలను పెంచాలనే యోచన చేసినా చివరకు భారం మోపకుండా విరమించుకున్నారు. ఏడుకొండలవాడి దర్శనాల్లో ఒక్కో దర్శనానికి ఒక్కో తరహాలో ఉన్న లడ్డూప్రసాదాల వితరణ తేడాలను రద్దుచేసి దర్శనానికి వచ్చిన ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ అందించే విధానం అమలుచేశారు. అయితే ఆర్జితసేవలకు హాజరైన గృహస్థ భక్తులకు అప్పటి వరకు అందించే ప్రసాదాలు పెద్దలడ్డూ, పెద్దవడ,వడ, జిలేబీ వంటి వాటిని సామాన్య భక్తులకు మరింత ప్రియంగా మార్చేశారు. ఇక ముఖ్యంగా తిరుపతి,తిరుమల వాసులకు తాగునీటి ఎద్దడి నివారణకు శాశ్వతంగా బాలాజీరిజర్వాయర్ నిర్మాణం పనులు గత ప్రభుత్వం చేపట్టినా ఆ తరువాత తిరుమల తిరుపతి దేవస్థానం దీనిపై దృష్టి పెట్టలేదు. గత నాలుగేళ్లుగా సమృద్ధిగా వర్షాలు కురుస్తుండటంతో తిరుమలలో ఐదు ప్రధాన జలాశయాలు నీటితో కలకళలాడుతు న్నాయి. భక్తులకు నీటి కొరత లేకుండా ఉంది. ఈ నేపథ్యంలో బాలాజీరిజర్వాయర్ పనులుకు బ్రేక్ పడింది. ఇక మరో ముఖ్యమైన కడపజిల్లా వాసుల చిరకాలం వాంఛగా ఉన్న అన్నమయ్యకాలిబాట (రాజంపేట నుంచి తిరుమలకు పార్వేటమండపం వరకు అటవీమార్గం )అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసినా ఆచరణకు నోచుకోలేదు.

శ్రీవాణి ట్రస్ట్‌ను ఏర్పాటుచేసి తెలుగురాష్ట్రాల్లోనేగాక ఇతరరాష్ట్రాల్లోనూ నూతన ఆలయాల నిర్మాణం, పాడుబడ్డ ఆలయాల జీర్ణోద్ధారణ పనులు , ఆల యాల ధూపదీపనైవేద్యాలకు నిధులు వ్యయం చేయడం వంటి అభినందించదగిన కార్యక్రమాలు నిర్వహించారు. కల్యాణమస్తు కార్యక్రమం చేపట్టేం దుకు పలు దఫాలుగా ప్రతిపాదనలు సిద్ధం చేసి అమలుచేసే దిశగా కార్యాచరణ రూపొందించినా ఆచరణలో అడుగడుగునా అడ్డంకులు ఎదుర య్యాయి. తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో ఉదయం, సాయంత్రం ఆధ్యాత్మిక గీతాలు, గోవింద నామస్మ రణ వినిపించేలా వినూత్న కార్యక్రమం చేపట్టే దిశగా ఆలోచన చేసినా అమలుకు నోచుకోలేదు. తిరుపతిలో పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం దిశగా అడుగులువేశారు. సాక్షాత్తు దేవదేవుడు వెంకన్నకు, ఇతర ఉప ఆలయాల్లోని దేవుళ్లకు వినియోగించిన పుష్పాలతో ఎస్వీగోశాలలో అగరబత్తీలు తయారీ ప్లాంట్‌ను నెలకొల్పి భక్తులకు పరిమళ అగరబత్తీలు అందుబాటులోకి తీసుకు రావడం ఛైర్మన్‌గా సుబ్బారెడ్డి నేతృత్వంలోని పాలక మండలి ఖ్యాతి చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఇంకా పలు అభివృద్ధిపనులు నత్తనడకన సాగుతుండటం నేటితో ముగియనున్న పాలకమండలికి ఒకింత అసంతృప్తి మిగిలింది. సోమవారం తిరుమలలో జరగనున్నచివరి పాలకమండలి సమావేశం ముందు గానే ఆదివారం టిటిడి బోర్డు సభ్యులు, కుటుంబ సభ్యులతోకలసి తిరుమలకు చేరుకోవడం, స్వామి వారి దర్శనాలకు భారీగా ఉన్నారు.

## డీజిల్ ఇంజన్ల నిర్వహణలో భద్రతా ప్రమాణాలను పాటించండి

### సీమలో విస్తృతంగా కొనసాగుతున్న డిఆర్ఎం తనిఖీల పర్వం



రైల్వే డీజిల్ షెడ్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న డిఆర్ఎం మనీష్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 6 ప్రభాతవార్త :** రైల్వే డీజిల్ ఇంజన్ల నిర్వహణలో నిత్యం అప్రమత్తంగా ఉంటూ భద్రతా ప్రమాణాలను పాటిస్తూ విధులు నిర్వహించాలని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ మనీష్ అగర్వాల్ అన్నారు. గుంతకల్లు డిఆర్ఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఆయన డివిజనల్ పరిధిలో విస్తృతంగా తనిఖీలను కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం స్థానిక రైల్వే డీజిల్ షెడ్డులో తనిఖీలు చేశారు. అనంతరం మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ షెడ్ ఫ్లోర్‌లోని కీలకమైన అన్ని విభాగాలను పరిశీలించిన తర్వాత ఆయన పలు సలహాలు, సూచనలు చేశారు. డివిజన్‌లో క్రమేణా విద్యుత్ రైలింజన్ల సంఖ్య 80కి చేరగా డీజిల్ ఇంజన్‌లో సంఖ్య 60కి కుదించారని, అలాగే అధి కారుల హోదాల్లోసైతం హెచ్చు తగ్గులను చేసినట్లు రైల్వే అధికారులు డిఆర్ఎం మనీష్ అగర్వాల్‌కు వివరించారు. షెడ్‌లోకల్పించాల్సిన మౌలిక సదుపా యాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు.

## ప్రాణాలు తీసిన వివాహేతర సంబంధం?

### సెల్ఫీ తీసుకుందామంటూ గోదారిలోకి తోసేసిన ప్రియుడు

### తృటిలో తప్పించుకున్న చిన్నారి ప్రియాంక

**రావులపాలెం,ఆగస్టు 6, ప్రభాతవార్త:** ఒక మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న వ్యక్తి ఆ మహిళతో పాటు ఆమె ఇద్దరి పిల్లల్ని గోదావరి నదిలోకి తోసేసిన ఘటన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఈ ఘటనలో మహిళతో పాటు ఏడాది చిన్నారి నదిలో గల్లంతుకాగా, బాలిక తృటిలో బయట పడింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. గుడివాడకు చెందిన ఉలవ సురేష్ గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన పుప్పాల సుహాసిని (36)తో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. కాగా శనివారం రాత్రి సుహాసినితో పాటు ఆమె కుమార్తెలు లక్ష్మీ కీర్తన (13), జెర్సీ(1),లకు రాజమహేంద్రవరంలో బట్టలు కొంటానని మాయమాటలు చెప్పి కారులో తీసుకొచ్చాడు. రావులపాలెం గౌతమి గోదావరి బ్రిడ్జిపైకి వచ్చాకా సెల్ఫీ తీసుకుందాం అని నమ్మించి వారి ముగ్గురిని నదిలోకి తోసేసాడు. అయితే అదృష్టవశాత్తు లక్ష్మీ కీర్తన బ్రిడ్జికి ఉన్న ప్లాస్టిక్ పైనును పట్టుకుని ప్రాణాలు కాపాడుకుంది. సుహాసిని, జెర్సీ నదిలో పడి గల్లంతయ్యారు. సురేష్ కారులో పరారయ్యాడని తెలుస్తోంది. కీర్తన 100 నెంబర్‌కి ఫోన్ ద్వారా ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆమెను రక్షించారు. పైపును పట్టుకుని వేలాడుతున్న ఆమెకు ధైర్యం చెబుతూ పోలీసులు, హైవే మొబైల్ సిబ్బంది రిస్కూ చేసి ఆమెను కాపాడారు. గల్లంతైన వారి కోసం రావులపాలెం సిఐ ఎన్ రజనీ కుమార్ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు. రెండు బృందాలుగా ఏర్పడి ఒక బృందం గోదావరిలో బోట్ల సహాయంతో బాలిక తల్లి, పాప కోసం గాలిస్తుండగా, రెండో బృందం రావులపాలెం ఎస్సై వెంకట రమణ ఆధ్వర్యంలో నిందితుడు సురేష్ కోసం గాలిస్తున్నారు.

## నేడు వరద ముంపు ప్రాంతాల్లో సిఎం పర్యటన



హెలిప్యాడ్ వద్ద పరిస్థితి సమీక్షిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

### ఏర్పాట్లను పూర్తి చేసిన అధికారులు

### ముంపు గ్రామాలను 41.15 కాంటూరులో చేర్చాలని డిమాండ్

**చింతూరు/ కూనవరం ఆగస్టు 6 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి నేడు ముంపు ప్రాంతాల్లో పర్యటించి వరద భాధితు లను పరామర్శించనున్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం,ఏలూరు జిల్లా కుక్కనూరులో సోమవారం పర్యటన ఉండగా మంగళవారం కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలంలో పర్యటన ఖరారైంది.దాంతో అధికార యంత్రాంగం ముఖ్యమంత్రి పర్యటనకు సంభంధించి ఏర్పాట్లను పూర్తి చేసి ట్రైల్ రన్ సైతం నిర్వహించారు.గోదావరి వరదల కారణంగా ముంపునకు గురైన అల్లూరి జిల్లా కూనవరం మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ వద్ద కూనవరం-వి.ఆర్.పురం మండలాల వరద భాధితులతో మాట్లాడుతారు.ఉయదం 9.30గం॥ తాడేపల్లి నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి కూనవరం మండలం కోతులగుట్ట వద్ద ఉన్న హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు.అక్కడి నుండి రోడ్డు మార్గంలో సుమారు 4కిలోమీటర్లు ప్రయాణించి కూనవరం చేరుకుంటారు. బస్టాండ్ వద్ద అధికారులు వరద భాధితులతో సిఎం మాట్లాడేలా ఏర్పాట్లు చేసిన చోట కూనవరం-వి.ఆర్.పురం మండలాలకు చెందిన వరద భాధితులతో మాట్లాడుతారు.అయితె గత ఏడాది వరదల తరువాత చింతూరు మండలం కుయూగూరు చట్టిల్లో పర్యటించిన ముఖ్యమంత్రికి ముంపునకు గురైన గ్రామాల న్నింటిని 41.15కాంటూరులోచేర్చి పోలవరం ప్యాకేజి ఇవ్వాలని కోరారా.రీ సర్వే చేయించాలని ప్రజలు అభ్యర్ధించారు.కాంటూరు పరిధి అనేది కేంద్ర ప్రభుత్వ పరిధిలోఉంది అని అప్పుడు మాటదాటవేశారు.గతఏడాది వరదలకు కూనవరం, వి.ఆర్.పురం,చింతూరు,ఎటపాక మండలాల్లో తీవ్ర నష్టం జరిగింది. ఈ ఏడాది కూడా భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 56 అడుగులు మాత్రమే రావటం కొంత ఉపశమనమే.అయితె ముంపు ప్రాంత వరద భాధితుల పరామర్శకు వస్తున్న ముఖ్యమంత్రి ముంపునకు గురవుతున్న ప్రతి గ్రామాన్ని 41.15 కాంటూరులో చేర్చి నష్టం పరిహారం చెల్లించాలనేది ఇక్కడి ప్రజల డిమాండ్.దీనిపై సిఎం స్పష్టతఇస్తారా లేక గత ఏడాదిలానే చేస్తారా అనేది ప్రశ్న.

## పుంగనూరు అల్లర్లలో బాధ్యులుగా 120 మంది



విలేకరులతో మాట్లాడుతున్న డిఎస్పీ సుధాకర్‌రెడ్డి, ఎఎస్పీశ్రీలక్ష్మీ,సిఐ అశోక్ తదితరులు

### ఐదు కేసులు నమోదు

### నిందితులకోసం ఆరు టీంలు ఏర్పాటు

**పుంగనూరు,చిత్తూరుజిల్లా,ఆగస్టు 6,ప్రభాతవార్త:** పుంగనూరులో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రోడ్‌షో సందర్భంగా బందోబస్తుకు వచ్చిన పోలీసులపై రాళ్లతోచేసిన దాడులలో యాభైమంది పోలీసులు గాయ పడగా, వారిలో 13మంది పోలీసుల తీవ్రగాయాల పాలైన సంఘటనలో బాధ్యు లను జిల్లాపోలీసులు గుర్తించారు. దాడులు జరిగిన సందర్భంగా తీసిన వివిధ వీడియోలను పరిశీలించిన నిపుణులు, పోలీసులు 120 మందిని గుర్తించినట్లు వెల్లడౌతోంది. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రోడ్‌షోలో పుంగనూరు పట్టణంలో కాకుండా బైపాస్‌రోడ్డులో వెళ్లేందుకు మాత్రమే అనుమతి లభించింది. ఈక్రమంలో ఆయన రావడంతో పాటూ పట్టణ పొలిమేరల్లోని భీమగానిపల్లి వద్ద తన వాహనంపైనుంచే ప్రజలనుద్దేశించి ప్రసగించారు. దీంతోపాటూ ఆయన ఉద్రేకంగా మాట్లాడడంతో అక్కడి తెలుగుదేశం కార్యకర్తలు వెంటనే స్పందిం చారు. ఇంతలో హఠాత్తుగా పోలీసులపై పెద్దపెద్ద రాళ్లతో దాడులకు పాల్పడ్డారు. రెండు వాహనాలకు నిప్పంటించారు. ఈసంఘటనలన్నింటిని వీడియోలలో గమనించి,దాడులకు ప్రేరేపించిన వారిని,పాల్పడినవారిని స్పష్టంగా పోలీసులు గుర్తించినట్లు వెల్లడౌతోంది. ఇందులో పుంగనూరు,చౌడేపల్లి,సోమల,ప్రాంతాల నుంచి వచ్చిన దేశం కార్యకర్తలే కాకుండా పులివెందుల, కడప, రాయచోటి, బెంగళూరు ప్రాంతాలకు చెందిన వారు కూడా ఉన్నట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. అయితే, పట్టణంలో ప్రవేశం వద్దని చంద్రబాబే బైపాస్‌లో వెళ్లడానికి అనుమతి తీసుకుని ఉండగా, పట్టణంలోనికి ఎందుకు అనుమతించబోరనని గొడవచేసిన తెలుగుదేశం నాయకుల వల్లనే ఇంత అల్లర్లు జరిగాయని తెలుస్తోంది. జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి అధ్వర్యంలో పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి,చిత్తూరు ఎస్ఐబి ఏఎస్పీ శ్రీలక్ష్మిల నేతృత్వంలో ఏర్పడిన ఆరు విభాగాలు మొత్తం 61 మంది నిందితులను అదుపులోనికి తీసుకున్నారు. వారిలో ప్రధాన నిందితుడు, చల్లాబాబు వ్యక్తిగత కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి అనే వ్యక్తిని విచారించగా,4వ తేది చంద్రబాబు పర్యటనలో అల్లర్లకు 2వతేదీ రొంపిచర్లలోని పార్టీకన్వీనర్ చల్లా బాబు ఇంటిలోనే ప్లాన్‌చేసినట్లు వెల్లడించారని పోలీసులు తెలిపారు. ఇందులో భాగంగా చంద్రబాబునాయుడును పట్టణంలోనికి అనుమతించకపోతే రాళ్ళు, బాటిళ్ల దాడులు చేస్తే, పోలీసులు కాల్పులు చేస్తారని,కాల్పులలో ఒకరిద్దరు కార్యకర్తలు చనిపోతే సంఘటన తీవ్రతరమై పుంగనూరు పార్టీ ఇన్‌చార్జి చల్లాబాబు పేరు రాష్ట్రవ్యాప్తంగా మారుమ్రోగిపోతుందని,దీని వల్ల ఆయనకు, పార్టీకు ఇమేజ్‌వస్తుందని ప్లాన్ జరిగినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

అయితే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్రికత్తను కలిగించడంతో పాటూ పోలీసులపై టిడిపి నాయకులు,కార్యకర్తలు చేసినదాడి రాజకీయ వాతా వరణాన్ని మరింత వేడెక్కించింది. విధులు నిర్వర్తించడానికి వచ్చిన వారిపై వ్యూహంప్రకారం తెలుగుదేశం వారు చేసిన దాడులు పథకం బట్టబయలు కావడంతో ఏ1గా పోలీసు రికార్డులలోకి ఎక్కిన ఇన్‌చార్జి చల్లాబాబు,ఆయన కుటుంబీకుల ఆచూకి కోసం వెదుకులాట ప్రారంభమైంది.

## సిఎం జగన్ జేబులు నింపడానికే.. జిల్లేడు బండ ప్రాజెక్టు



జిల్లేడు బండ ప్రాజెక్టు పనులు పరిశీలించిన టిడిపి జిల్లా నేతల బృందం

### ప్రాజెక్టు వ్యయాన్ని రెండింతలు ఎలా పెంచారు?

### ఉమ్మడి జిల్లా టిడిపి నేతల బృందం ఆగ్రహం

**అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త బ్యూరో :** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం జిల్లేడు బండ ప్రాజెక్టు రైతుల కోసం నిర్మించడం లేదని, అది సిఎం జగన్, ఎమ్మెల్యే కేతిరెడ్డి జేబులు నింపుకునేందుకే నిర్మిస్తున్నారని ఉమ్మడి జిల్లా టిడిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు ప్రాజెక్టులపై చేపట్టిన యుద్ధభేరి పేరుతో ప్రాజెక్టులు సందర్శన చేపట్టిన కార్యక్రమానికి కొనసాగింపుగా జిల్లా టిడిపి నేతలు ప్రాజెక్టుల సందర్శన చేపట్టారు. టిడిపి అధినేతచంద్రబాబు కదిరి పర్యటనకు వచ్చిన నేపథ్యంలో జిల్లేడు బండ ముంపు గ్రామ రైతులు వినతిపత్రం అందించారు. దీనిపై స్పందించిన చంద్రబాబు నాయుడు ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో పర్యటించాలని టిడిపి నేతల్ని ఆదేశించారు. ఇందులో భాగంగా ఆదివారం ఉమ్మడి జిల్లాకు చెందిన టిడిపి నేతలు ముదిగుబ్బ మండలంలోని గుడ్డంపల్లి తండా సమీపంలో ఉన్న జిల్లేడు బండ రిజర్వాయర్ పనులను పరిశీలించారు. స్థానికంగా ఉన్న రైతులు, ముంపు బాధితులు, నిర్వాసితులతో టిడిపి నేతలు మాట్లాడారు. వారి ఇబ్బందులు, అభ్యంతరాలను టిడిపి నేతలు తెలుసుకున్నారు.

ధర్మవరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలోజరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి ఉమ్మడిజిల్లాల అధ్యక్షులు కాల్వ శ్రీనివాసులు, పార్థ సారథి, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, కందికుంట వెంకట ప్రసాద్, తిప్పేస్వామి, బండారు శ్రావణిశ్రీ, ఉమా మహేశ్వరనాయుడు, ఎంఎస్‌రాజు, నరసనాయుడు, అంబికా లక్ష్మినారా యణ, రాష్ట్ర సాధికార కమిటీల అధ్యక్షులు, ఇతర టిడిపి ముఖ్య నాయకులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నేతలు మాట్లా డుతూ.. ప్రాజెక్టుల పేరుతో వైఎస్సార్సీ నేతలు ఎలా దోచుకుంటున్నారో చెప్పేం దుకు ఈ ప్రాజెక్టు ఉదాహరణకు నిలుస్తుందన్నారు. 300 కోట్ల రూపాయలతో నిర్మాణం పూర్తయ్యే ఈ ప్రాజెక్టు వ్యయాన్ని రెండింతలు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడైన తెలంగాణకు చెందిన కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఈ ప్రాజెక్టు అప్పజెప్పారన్నారు. అసలు ఈ ప్రాజెక్టు నిర్వాసితులతో కేతిరెడ్డి కానీ, అధికారులు కానీ ఎప్పుడైనా మాట్లాడారా అని నిలదీశారు. రైతుల నోట్లో మట్టికొట్టి వారికి అన్యాయం చేసి ప్రాజెక్టులు నిర్మిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ఎమ్మెల్యే కేతిరెడ్డి వచ్చి రైతులకు ఎలాంటి మామీ ఇవ్వకుండా కాకమ్మ కబుర్లు చెప్పి వెళ్లారన్నారు.



## సూర్యప్రభ వాహనంపై షణ్ముఖుని దర్శనం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధ ఆలయంగా ఉన్న కుమారస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు ఆదివారం సూర్యప్రభ వాహనంపై దర్శనం ఇచ్చారు. ఆలయంలోని అలంకార మండపంలో వళ్ళి దేవసేన సమేత సుబ్రమణ్యంస్వామిని చక్కగా అలంకరించారు కన్నులు మిరుమిట్లు కల్పించునట్లు ముస్తాబు చేశారు. ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయం ఎదురుగా పూజలు నిర్వహించారు.మూల విరాట్టుకు అభిషేకాలు నిర్వహించారు.ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఇఓ ఇఓ వికెసాగర్‌బాబు, హాజరు కాగా డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, టెంపుల్ ఇన్సె పెక్టర్ హరియాదవ్ హాజరు కాగా గ్రామోత్సవాల్ని ప్రారంభించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయంలోని అలంకార మండపంలో సర్వాంగ సుందరంగా అలంకరించి వాహనంపై ఊరేగింపు నిర్వహించారు.వాహనాల మండపం వద్ద స్వామి అమ్మవార్లను చంద్రప్రభ వాహనంలో ప్రతిష్టించారు. నాలుగుమాడావీధుల్లో మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించారు.

**కన్నులు మిరుమిట్లు గొల్పు అలంకారాలతో ..**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహి స్తున్న విజ్ఞానగిరిపై ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల ప్రధాన ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఆలయ అలంకార మండపంలో వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు అలంకార గురుకుల్ రాజేష్,సూరి గురుకుల్స్ చక్కగా కొత్త కొత్త రకాల పూలతో ముస్తాబు చేసారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరు కాగా సర్కార్ హారతి ఇచ్చి ఉత్సవాలను ప్రారంబించారు. మంగళ వాయిద్యాలు, వేద మంత్రాలఘోషతో ఉత్సవాన్ని మొదట ఆలయం లోని నాలుగు దిక్కులా నిర్వహించారు .ఉత్సవం తేరువీధి, నెహ్రూవీధుల మీదుగా బాబూ అగ్రహారం కోనేరు చుట్టు ప్రదక్షిణలు నిర్వ హించారు.

**భారీ ఏర్పాట్లు:**

ఆడికృత్తిక మహోత్సవాల సందర్భంగా కుమారస్వామి కొండపై విస్తృత ఏర్పాట్లు చేసామని ఈ ఏడాదిభక్తులు అత్యదిక సంఖ్యలో హాజరౌతారనే అంచనాలతో ఏర్పాట్లు చేపట్టామని ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. ఆయన తన సహచరులతో కలసి కొండపై జరుగు తున్న ఏర్పాట్లను పరిశీలించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన జనం హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఛైర్మెన్‌తో పాటు ఆలయ అధికారులు, అర్చకులు దక్షిణా మూర్తి, వేదపండితులు మారుతీశర్మ, వంగల ఆంజనేయ శర్మ అవధాని తదితరులు పాల్గొన్నారు. పలువురు భక్తులు స్వామివారికి హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమాల్లో ఆలయాధి కారులు పాల్గొన్నారు.

## గద్దర్ మృతికి తీవ్ర సంతాపం తెలిపిన సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా గాయకుడు గద్దర్ మృతికి సిఎం వైఎస్ జగన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు.ఆయన మరణించారన్న వార్త ఎంతగానో కలిచివేసిందన్నారు.తెలుగునాట ఉద్యమ పాటలేకాకుండా, ప్రజా సమస్యలపై ఆయన స్పందించిన తీరు మరవలేనిదన్నారు. ఉన్నత విద్యావేత్త అయినప్పటికి ప్రజల సమస్య లతో పాటలకు ఊపిరి పోసిన గద్దర్‌ను మరువలే మన్నారు. బీదలపాట్లును తన పాటల్లో విన్పించి, వాటి సమస్యలకోసం ఆయనపరితపించిన విధానం మరువలేనిదన్నారు.ఆయన సిద్దాంతాలు ఏమైనప్ప టికి తుదివరకు ప్రజల కోసమే జీవించారన్నారు.

**సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన సంతాపం**

ప్రజాగాయకుడు గద్దర్ మృతిపట్ల ఎపి సినిమాటో గ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్‌వేణుగోపాలకృష్ణ తీవ్ర సంతాపం తెలిపారు.ఆయన అణగారిన వర్గాల సమస్యలపై తనగానంద్వారా ఉద్యమించా రన్నారు. ఆయన పాట అత్యంత శక్తివంతంగా అనేక సమస్యలకు వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలను ఉద్యమింపచేసిందన్నారు.

## ప్రజాయుద్ధ నౌక గద్దర్: చంద్రబాబు ట్వీట్

**అమరావతి, ఆగస్టు 6, ప్రభాతవార్త ప్రతినిధి:** 'ప్రజాగాయకుడు' గద్దర్ మృతి పట్ల టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సంతాపం తెలి పారు. 'గద్దర్ మృతిపట్ల నా సంతాపం తెలియజేస్తు న్నాను.. తన పాటలతోప్రజా చైతన్యానికి ఎనలేని కృషి చేసిన 'ప్రజా యుద్ధనౌక' గద్దర్', తన గళంతో ప్రజలను కదిలించిన గద్దర్ మృతితో ప్రజా ఉద్యమాల్లో. పౌరహక్కుల పోరాటాల్లో.. ఒక శకం ముగిసినట్లు అయ్యింది... గద్దర్ కుటుంబ సభ్యు లకు నా సానుభూతి తెలుపుతున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను' అని పేర్కొంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## ప్రశ్నించే స్వరం మూగబోయింది: అచ్చెన్నాయుడు

**అమరావతి, ఆగస్టు 6, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాగాయకుడు, ఉద్యమకారుడు గద్దర్ మృతి విచారకరం, ఎన్నో ప్రజా ఉద్యమాలకు పురుడు పోసిన వ్యక్తి గద్ధర్ అని ఆంధ్రప్రదేశ్ టిడిపి అధ్య క్షుడు కె.అచ్చెన్నాయుడు సంతాపం తెలి పారు.. తన పాటలతో ప్రసంగాలతో నూతన చైత న్యాన్ని నింపేవారని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమంకోసం రాజీలేనిపోరాటం చేశార న్నారు..ఆయన కుటుంబ సభ్యులకు, అభిమాను లకు సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

## గద్దర్.. ఓ విప్లవ శక్తి: నందమూరి బాలకృష్ణ

**అమరావతి, ఆగస్టు 6, ప్రభాతవార్త ప్రతినిధి:** తన ఆటపాటలతో ప్రజా ఉద్యమాలు నడిపించిన విప్లవకారుడు, ప్రజా ఉద్యమ నాయకుడు గద్దర్ మృతిపట్ల ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. గద్దర్ ఓ విప్లవశక్తి అన్నారు. ప్రజా ఉద్యమ పాటలంటే తెలుగు రాష్ట్రాల్లోనూ, దేశవ్యాప్తంగా మన గద్దర్ గుర్తుకొస్తారన్నారు.. ప్రజా ఉద్యమాల్లో గద్దర్ లేని లోటును ఎవ్వరూ తీర్చలేరని పేర్కొన్నారు.

గద్దర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని బాలకృష్ణ పేర్కొన్నారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించం

### డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి



**విజయవాడ,ఆగస్టు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు ఎవ్వరు పాల్పడినా ఉపేక్షించమని డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి కసిరెడ్డి స్పష్టం చేసారు.రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం. దాడులకు పురికొల్పడటం వంటి చర్య లకు పాల్పడి తమకు సంబంధంలేనట్లు కట్టు కథలతో తప్పించుకోలేరన్నారు. రాష్ట్రంలో పుంగ నూరు ఘటనకు సంబందించి పోలీసుల దగ్గర కచ్చితమైన ఆధారాలున్నాయన్నారు.ఈ ఘటనకు బాధ్యులైన వారెవ్వరు తప్పించుకోలేరని తెల్చి చెపారు. మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో డిజిపి రాజేంద్రనాథ్ రాష్ట్రంలో అల్లర్లు, అవాంచనీయ ఘటనకు సంబంధించి దోషులే అభియోగాలు చేయడం, పోలీసులపై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. ఈవిషయంలో దోషులను వదిలేది లేదన్నారు. పుంగనూరు చంద్రబాబు పర్యటన సైందర్భంగా టిడిపి కార్యకర్తలు చేసిన దాడిలో పోలీసులు తీవ్రంగా గాయపడ్డారన్నారు.అక్కడ వాహనాలను సైతం టిడిపి కార్యకర్తలు ఉద్దేశ పూర్వకంగా తగుల బెట్టారని చెప్పారు. రాళ్లు రువ్విన, నిప్పుపెట్టిన వారందరిని గుర్తించా మన్నారు. ఘటన స్థలిలో సిసి కెమెరా ఫుటేజీలను విశ్లేషిస్తున్నామన్నారు. ఇప్పటికే పలువురిని గుర్తించామన్నారు.మరి కొందరు అనుమానితుల కదలికలపై నిఘా పెట్టామన్నారు.చంద్రబాబు రూట్ ప్లాన్ మార్పు వ్యవహారం కుడా విచారణలో తేలుతుందన్నారు.

వార్త

ఒక్క శత్రువు కూడా లేనివాడికి, ఒక్క మిత్రుడు కూడా ఉండడు.

-ఆల్‌ఫ్రెడ్ టెనిసన్

# ఇమ్రాన్ మెడకు చుట్టుకున్న తోషాఖానా

ఉగ్రవాదం, ఉగ్రసంస్థలకు సాయం, ఉగ్రస్థావరాలకు అనుమతులు వంటి వాటితో ప్రపంచదేశాల్లో అప్రతిష్టపాలయిన దాయాది పాకిస్థాన్ ఇపుడు అంతర్గత అవినీతి, అస్థిరతతో కొట్టుకుంటున్నదని స్పష్టంగా తెలుస్తోంది. రాజకీయ పార్టీలనేతలపై ఒకరికొకరు కేసులు బనాయించుకోవడం ద్వారా మళ్లీ ఎన్నికల్లో పోటీకి అర్హత లేకుండా చేయాలనే లక్ష్యంతోనే ఇపుడు పాకిస్థాన్‌లో ప్రభుత్వం నడుస్తోందని జరుగుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పరిస్థితి ఇపుడు అదేరీతిలో ఉంది. పదవీచ్యుతుడు అయిన తర్వాత దాదాపు 140కిపైగా కేసులు ఆయనపై నమోదుకావడం ఒక్కొక్క కేసు విచారణలో ఆయనకు శిక్షలు ఖరారు కావడం, ఆపై ఆయన అప్పీలుకు పోవడం వాటిని కొన్నింటిని విచారణ పెండింగ్‌లో ఉంచడం వంటివి తరచూ జరుగుతోంది. 70 ఏళ్లక్రికెటర్ రాజకీయ వేత్త రాజకీయ జీవితంలోకివచ్చి ప్రధాని పదవిని చేపట్టిన ఇమ్రాన్‌పై కేసులు తామరతుంపరలుగా నమోదయ్యాయి. వీటిలో కొన్ని అభియోగాలు రుజువయ్యాయి కూడా. ఇపుడు తోషాఖానా కేసులో ఆయనకు మూడేళ్ల జైలుశిక్ష పడింది. ప్రముఖుల విదేశీ పర్యటనల్లో వచ్చిన బహుమతులను తీసుకుని ప్రభుత్వ కోశాగారంలో భద్రపరచాల్సి ఉంటుంది. అంతవరకూ బాగానే ఉంది. అలా భద్రపరిచిన వాటిలో తనకు ఇష్టమైన వాటిని తక్కువ ధరకు కొనుగోలుచేసి విదేశీ మార్కెట్లలో వాటిని అత్యధిక ధరలకు విక్రయించారని ఇమ్రాన్‌ఖాన్‌పై ప్రస్తుతసంకీర్ణ ప్రభుత్వం అభియోగాలు నమోదు చేసింది. అవినీతి కేసులు విచారించే పాకిస్థాన్ అవినీతినిరోధక విభాగం ఈ కేసులు నమోదు చేసింది. ఇపుడు దిగువకోర్టులో విధించిన శిక్షపై ఆయన అప్పీలుకు అవకాశం ఇచ్చినా వెంటనే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించడంతో పాకిస్థాన్ రక్షణ విభాగం ఆయన్ను అరెస్టుచేసింది. ఇస్లామాబాద్ జిల్లాలోనిసెషన్స్ న్యాయమూర్తి ఆయనపై లక్ష రూపాయలు జరిమానా కూడా విధించారు. జరిమానా విధించని పక్షంలో ఆయన్ను మరో ఆరునెలలు జైలులోనే ఉండాలని కూడా ఆదేశాలు జారీచేసారు. కేసు తీర్పు వెలువరించే సమయంలో ఇమ్రాన్ కోర్టులో లేకపోయినా ఆయన పరోక్షంగా తీర్పు వెలువడింది. శిక్ష తీర్పు వెలువడినా తాము ఉన్నత న్యాయస్థానంలో అప్పీలు చేస్తామని ఇమ్రాన్ చెప్పకనే చెప్పారు. కేవలం ఈ ఒక్క కేసు మాత్రమే కాదు ఇపుడు పాకిస్థాన్ ప్రభుత్వం ఇమ్రాన్‌పై నమోదయిన కేసులన్నింటినీ తిరగదోడుతోంది. ఒకప్పుడు మాజీ ప్రధాని ప్రభుత్వం కూడా ఇదే పని చేసింది. హవాలా పత్రాల్లో నవాజ్‌షరీఫ్ పాత్ర ఉందన్న అభియోగాలపై మాజీ ప్రధానిగా ఉన్న నవాజ్‌ను అప్పట్లో అరెస్టు చేయాలని కూడా చూసిన సంగతి తెలిసిందే.

పాక్‌లో పాలక ప్రభుత్వాలకు ఇదేమీ కొత్త కాదు. నాటి మేజర్ జనరల్ భుట్టోనుంచి, బేనజీర్‌భుట్టో, తర్వాత వచ్చిన ఫర్వేజ్ ముషార్రఫ్,నవాజ్‌షరీఫ్, ఇమ్రాన్‌ఖాన్ ప్రభుత్వా ల్లో సైతం ఇదే వ్యవస్థ నడిచింది. పాక్‌పాలక యంత్రాం గంలో సైనిక తోడ్పాటు కూడా ఎక్కు వగానే ఉంటుంది. మిలిటరీ మద్దతుతో నడిచే ప్రభుత్వాలు కొంతకాలం కొన సాగాయి. తర్వాత మిలిటరీ అధిపతులే ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకుని పాలించారు. ఇపుడు తాజాగా పాకి స్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌పై తోషాఖానా కేసుబలమైన ఆరోపణలతో రుజువయిందనే భావించాలి. ఇదే కేసు కాకుండా ఉగ్రవాదం, హింస, దైవ దూషణ, అవినీతి, హత్య ఇలా పలురకాల అభియోగాలపై సుమారు 140కిపైగా కేసులు ఇమ్రాన్‌ఖాన్‌పై విచారణకు రానున్నాయి. ఇపుడు ఈ తోషాఖానా కేసు పాక్ రాజకీయాల్లో కీలకంగా మా రింది. ఆదేశ ఎన్నికల సంఘం ఇమ్రాన్‌పై అనర్హత వేటు వేసింది. సరైన నివేదికలు అందించలేదన్న అభియోగాలు ఆయన్ను వెంటాడాయి. పిటిఐ పార్టీ అధినేతగా ఉన్న ఇమ్రాన్ ఖాన్‌పై ఇస్లామాబాద్ హైకోర్టు కూడా తీర్పును రిజర్వు చేసింది. ప్రత్యర్థుల కంటే ఈ కేసులో ఎన్నికల కమిషన్ కీలకంగా వ్యవహరించింది. ఇసిపిగా పిలుచుకునే ఎన్నికల సంఘం పాక్ మాజీ ప్రధానిపై క్రిమినల్ ఫిర్యాదులు చేసింది. విదేశీ పర్యటనల్లో తనకు వచ్చిన బహు మతులను కావాలనే ఆయన దాచిపెట్టారని అందుకు ఆధారాలు బలంగా చూపుతున్నట్లు వాదించింది. ప్రధానిగా ఉన్న హయాంలో ఆయన పలుదేశాల్లో పర్యటించారు. ఆ సమయాల్లో విదేశీ అధినేతలు ఇచ్చిన విలువైన బహుమతులను ఆయన ఖజానాకు ఇచ్చినట్లే ఇచ్చి మళ్లీ తన పరంచేసుకున్నారని అభియోగాలు నమోదయ్యాయి. అవిశ్వాస తీర్మానంతో పదవీచ్యుతుడయిన మాజీ ప్రధాని తన ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు అమెరికా కుట్ర చేసిందని కూడా ఆరోపించారు. తన స్వతంత్ర విదేశాంగ విధానాల వల్లనే అమెరికా తన ప్రభుత్వాన్ని కూల్చివేసే కుట్రలు చేసిందని అప్పట్లో ఆరోపించారు. ప్రత్యేకించి రష్యా,చైనా, అఫ్ఘానిస్థాన్‌లపట్ల అనుసరించిన విధానాలు అమెరికాకకు నచ్చకపోవడంవల్లనే తనను పదవీచ్యుతుడిని చేసారని ఆరోపించిన ఇమ్రాన్ ఇపుడు జైలుజీవితానికి వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒపక్క సార్వత్రిక ఎన్నికలకు వెళ్లే యోచనలో ఉన్న పాకిస్థాన్ నేషనల్ అసెంబ్లీ రద్దుకు సమీపంలో ఉంది. ఈదశలో ప్రధాన ప్రత్యర్థిగా నిలిచిన పిటిఐ అధినేతను జైలుకు పంపించడం ద్వారా ప్రస్తుత సంకీర్ణ కూటమి రాజకీయంగాకూడా పైచేయి సాధించినట్లయింది. దిగువ కోర్టు తీర్పు మాత్రమే కావడం వల్ల అప్పీలులో ఇమ్రాన్‌కు ఊరట లభించిన పక్షంలో ఎన్నికల్లో బలమైన ప్రత్యర్థిగా నిలుస్తారనడంలో ఎలాంటి సందేహంలేదు.

> గొప్ప మేధ నలుగురూ నడచిన దారిలో నడవదు. అది ఇంతవరకూ ఆవిష్కరించని మార్గాలను అన్వేషిస్తుంది.
>
> అబ్రహాంలింకన్



> శాస్త్రంలో అపార పరిజ్ఞానంగల మేధావి కఠిన పదాలను అతి తక్కువగా ప్రయోగిస్తాడు. అల్పజ్ఞాని మాత్రం అలాంటి పదాలపై ఎక్కువ మక్కువ చూపుతాడు.
>
> హెర్మన్ మెల్‌విల్



## ప్రజావాక్కు



### మతోన్మాద చర్యలు

హర్యానాలోని నూహ్‌జిల్లాలో గత అర్ధరాత్రి చెలరేగిన మతోన్మాద చర్యలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. ఈ కలహాలలో అయిదుగురు అమాయకులు మరణించడంబాధాకరం. విచిత్రం ఏమిటంటే ఈ శోభాయాత్ర ప్రతి యేటా జరిగేదే కానీ ఎప్పుడూ అసలు మతకలహాలకు దారి తీయలేదు. ఈ యేడాది కొందరు విద్వేషకారులు అక్కడ పనిగట్టుకుని మతబీజాలు నాటే పని ప్రయత్న పూర్వకంగా జరిగింది అన్న సమాచారం పట్ల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అప్రమత్తంకావాలి. మన సెక్యూలర్ దేశంలో అన్ని కులాలు, మతాల వారు సామరస్య ధోరణిలో హాయిగా కలిసి మెలిసి జీవిస్తున్న తరుణంలో కొందరు చేపడుతున్న ఇటువంటి సమాజ వ్యతిరేక కార్యకలాపాలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేయాలి. ఇంతకుముందు అదే రాష్ట్రంలో జైపూర్ నుంచి ముంబై వెళ్తున్న రైలులో ఒకే రైల్వే భద్రతా జవాను నడుస్తున్న రైలులోనే తనపై అధికారిని కాల్చి చంపిన సంఘటన కూడా ప్రజలను భయభ్రాంతులను చేస్తోంది. అట్లే పనిగట్టుకొని సామాజిక మాధ్యమాల ద్వారా కొందరు విద్వేషకారులు ప్రజల్లో ఉద్వేగాలు రెచ్చగొట్టే విధంగా ప్రయత్నిస్తున్నారు. అటువంటి వారిని అణిచివేసేందుకు కేంద్రప్రభుత్వం ఒక పటిష్టమైన చట్టాన్ని తీసుకురావాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఎన్నికల ట్రైలర్‌గా నోటిఫికేషన్లు

ప్రభుత్వ జాబ్ నోటిఫికేషన్లు ఎన్నికల ట్రైలర్‌గా మారిపోయాయి. అవి లేక యువత మరీ ముఖ్యంగా గ్రామీణ యువత భవిష్యత్తు అంధకారంలో పడుతుంది. ధనిక పేదరిక మధ్య అంతరాలను చెరిపేయాలి. అంటే పెట్టుబడులు రాబట్టి ఉద్యోగాలు సృష్టించి అవి యువతకు చేరువయ్యేలా చేయాలి. యువత కూడా సాంప్రదాయ కోర్సులను కాకుండా విభిన్నంగా అభిరుచికి అనుగుణంగా ఉండే కోర్సులను ఎంపిక చేసుకోవాలి.

-జి.వి.సాయికుమార్, పెనుగొలను

### రాజకీయాలకు దూరంగా ఉండాలి

దేశం బాగుపడాలంటే ఏ రాజకీయవాది విద్యార్థుల జోలికి పోకూడదు. విద్యార్థులు కూడా తమ చదువు పూర్తి అయ్యే వరకు చదువు తప్ప మరొక సంగతిని పట్టించుకోకూడదు. విజ్ఞాన సంపదలో నిమగ్నులై, భావిపౌరులుగా సుశిక్షణ పొందేంతవరకు రాజకీయాల్లోపాల్గొనడం, రాజకీయనాయకుల ఆదేశాల ప్రకారం ప్రదర్శనలో పాల్గొనడం విద్యార్థులకు మంచిదికాదు. విద్యార్థులు రాజకీయాలకు దూరంగాఉంటూ, చదువు కుసుమాత్రం అంతరాయం లేకుండాపూర్తి చేసుకోగలుగుతారు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ప్రజలు బుద్ధి చెబుతారు

మణిపూర్ మాడిమసయిపోయినా అక్కడి ప్రజలు అవమానాలు ఎదుర్కొంటూ వందల మంది మరణిస్తున్నా, ఆరాష్ట్రం ఎంతటి దారుణ పరిస్థితుల్లో ఉన్నానాకనవసరం, ఐ డోంట్‌కేర్ అంటున్నారుమోడి. ఈవిషయంపై లోక్‌సభలో ఎతంటి గొడవ జరుగుతున్నా కూడా ఆయన పట్టించుకోవడం లేదు. మణిపూర్‌లో జరుగుతున్న హింసాత్మక ఘటనలపై నోరు విప్పి మాట్లాడటం లేదు. అసలాయన సభకెళ్లటం లేదు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేసుకుంటున్నారు. మణిపూర్ ప్రజలను వారి ఖర్మానికి వారిని వదిలి ఎన్నికల్లో గెలుపుకోసం తాపత్రయపడుతున్నారు. నరేంద్రమోడీ బాధ్యతారాహిత్య ప్రవర్తనను దేశ ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారు.

-మిథునం, హైదరాబాద్

### నిబంధనలను పాటించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వారి పర్యవేక్షణలో షెడ్యూల్ కులాల పేద విద్యార్థులకు కుటుంబానికి ఒక్కరికే అవకాశాలుకల్పించాలి. ఒకే కుటుంబానికి ఇద్దరు పిల్లలు లబ్ధిపొందడం వలన ధనవంతులు ధనవంతులుగా పేదలు పేదలుగా ఉంటున్నారు. కనుక ప్రతి జిల్లా కలెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ, సెలెక్ట్ అయిన ప్రైవేట్ విద్యాసంస్థలు ఇద్దరుసీట్లు పొందిన తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ఒక కుటుంబానికి ఒకే సీటు ఉండే విధంగా నిబంధనలను పాటించాలి. షెడ్యూల్ క్యాస్ట్ వికలాంగుల పిల్లలకు ఇద్దరికీ ఇచ్చి వారి పిల్లలకు అదనంగా కొన్నిసీట్లు కేటాయించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### విద్యుత్ ఛార్జీలు పెంచవద్దు

ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఈనాలుగేళ్లలో ఎనిమిది సార్లు కరెంట్ ఛార్జీలు పెంచి కార్మికులు, సామాన్య ప్రజల నడ్డి విరగ్గొడుతున్నారు. చిన్న పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు కరెంటు సరఫరా లేని మూలంగా పనులు లేక రోడ్డున పడుతున్నారు. బోర్లు పనిచేయక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయి కర్షకులపరిస్థితి అగమ్యగోచరంగాతయారైంది. ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఛార్జీలు పెంచబోమని, ఇరవై నాలుగు గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని, అల్పాదాయవర్గాలకు రెండువందల యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి ఏరుదాటక బోడిమల్లయ్యగా మారడంతోపాటు వేల కోట్ల భారం ప్రజలపై వేయడం దారుణం. పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి.

-ఎం.ధర్మరాజు, ధవళేశ్వరం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చే'నేతన్న'కు ఏదీ చేయూత?

**మొట్టమొదటి సారిగా 2017నుంచి ఐదు శాతం జిఎస్టీని చేనేతపై కేంద్రం విధించింది. నాటి నుంచి జిఎస్టీ తొలగించాలని చేనేతకార్మికులు సంఘాలు డిమాండ్లు చేస్తున్నా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి ప్రధాన మంత్రికి ఉత్తరాలు పంపించారు. చేనేతపై జిఎస్టీ పన్ను తొలగించాలని దాదాపు100 మంది పార్లమెంట్ సభ్యులు మహా వస్త్రలేఖపై సంతకాలు కూడా చేశారు. ఈ ఉద్యమానికి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాలు, 15 రాజకీయపార్టీలు మద్దతు ప్రకటించినా ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం చలించడం లేదు.**



డా॥ చిక్కా దేవదాసు

ప్రపంచ వస్త్ర నాగరికతలో భారతీయకట్టు బొట్టుకు ప్రత్యేక స్థానంఉంది. చేతి మగ్గంతో పర్యావరణ సానుకూలంగా తయారుచేసే చేనేత వస్త్రానికి ప్రపంచం అబ్బురపడింది. ప్రపంచంలో వ్యవసాయం తరువాత రెండో అతిపెద్ద ఉపాధిరంగం చేనేత. దానికి అనుబంధ రంగాలున్నాయి. నూతన ఆర్థిక సంస్కరణల అమలుతో భారతదేశం ప్రపంచంలో పెద్దఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఎదిగినా దేశంలో సంపద పెరుగుతున్నాకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాలు అనేక రెట్లు పెరుగుతున్నాగ్రామీణ, వ్యవసాయ, చేనేత రంగాలు మాత్రం శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. శతాబ్దాలుగా దేశసంస్కృతి, సంప్రదాయాలు కళానైపుణ్యానికి నిదర్శనంగా ఉంటున్న చేనేత క్రమంగా ప్రాభవం కోల్పోతుంది. పాలకులు, ప్రభుత్వాల అనాసక్తి చేనేతరంగానికి శాపంగా పరిణమించింది. తెలంగాణ చేనేత వస్త్రాలకు దేశవ్యాప్తంగా ప్రత్యేక స్థానం ఉన్నది. అగ్గిపెట్టెలో ఆరుగజాల చీరను ప్రపంచానికి అందించిన ఘనత తెలంగాణకు దక్కింది. కుట్టులేని అంగీలు, కటింగులేని గాంధీటోపీలు స్వాతంత్ర్య పోరాటానికి అందించిన గొప్పతనం తెలంగాణాది. తెలంగాణ రాష్ట్రంలో చేనేతన్నల జీవితాలు అత్యంత దయనీయంగా మారిపోయాయి. ఆత్మగౌరవం దెబ్బతింది. ఆర్థిక భారం మీదపడింది. ఆకలి మరణాలు పెరిగి చేనేత చేయూతపై మాటలు కోటలు దాటినా ఆచరణాత్మకంగా అమలుకాకపోవడం నేటికి చేనేత బతుకులు మారకపోవడం పాలకుల వైఫల్యం. రాష్ట్ర సాధన కోసం నేతన్నలు తమ ఉనికిని చాటేలా ఉద్యమానికి ఊతమందించారు. తెలంగాణ రాష్ట్రంఏర్పడిన తర్వాత చేనేత రంగానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ వాటిని అమలుపరచడంలో ప్రభుత్వం విఫలమైంది. కాకతీయయోగా టెక్స్‌టైల్స్ పార్క్ అంతర్జాతీయ స్థాయిలో నిర్మిస్తామని, శంకుస్థాపనచేసి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎటువంటి అభివృద్ధి లేకుండా శిలాఫలకాలకే పరిమితమై ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చేనేతవర్గం క్రియాశీలక పాత్ర వహించింది. చేనేతలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేరిస్తే చేనేత పూర్వవైభవం సంతరించుకొని చేనేత కార్మికుల జీవితాలలో వెలుగులు నిండుతాయి. ఆత్మహత్యలు లేని తెలంగాణ నిర్మిస్తామని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు 380మందిపై చిలుకు నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నా స్పందించకపోవడం విచారకరం. తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలోగాని, మండలంలోగాని ఎక్కడగాని ఒక్క టెస్కో షోరూంలను ఏర్పాటు చేయలేదు. తెలంగాణ రాష్ట్రంలో అనేక పథకాలు ప్రవేశపెట్టినా అందులో చేనేత పథకం చేనేత మిత్రలాంటి పథకాలు నిధుల కొరతతో చేనేత రంగం మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. చేనేత కార్మికులు నేసే వస్త్రాల విక్రయాలకు అనుగుణమైన మార్కెట్ ప్రభుత్వాలు ఏర్పాటు చేయలేకపోవడం, చేనేత కార్మికులకు ప్రభుత్వాలు సరైన సహకారం, పెట్టుబడి వ్యయం అందించకపోవడం వలన చేనేత రంగం నష్టాలబాటలో పయనిస్తూ ఇతర రంగాలలోకి వలస పోతున్నారు. రాష్ట్రంలో నెక్లెస్‌రోడ్‌లో నీరా కేఫ్‌లకు ఇస్తున్న ప్రాధాన్యత చేనేత ఉత్పత్తుల విక్రయాలకు షోరూం ఏర్పాటు చేయకపోవడం దారుణం. నేతన్న నేస్తం పథకం సొంత మగ్గం ఉన్నవారికి మాత్రమే ఇచ్చి, సహకార సంఘాలలో నేసేవారికి మాస్టర్ వీవర్స్ దగ్గర నేసేవారికి నేతన్నహస్తం పథకం ఇవ్వలేదు. గత ఐదేళ్లుగా చేనేత సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదు. అదే విధంగా ప్రతి ఆరు నెలలకు ఒక సారి గడువు పొడిగిస్తూ పాలక వర్గాలను పర్సనల్ ఇంఛార్జులుగా కొనసాగిస్తూ ఎన్నికలు నిర్వహించకపోవడం వలన వాటి పరిధిలో చేనేత కార్మికులకు చేయూత కరవై అనేక సంఘాలు నష్టాలలో



కూరుకుపోయి కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఈ సంఘాలను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే కొత్త చేనేత, మరమగ్గాలకు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసినప్పటికీ విధివిధానాల్లో కార్పొరేషన్‌లకు స్పష్టత లేకపోవడం చేనేత కార్మికులను మరోసారి మోసం చేయడమే అవుతుంది. ఇతర రాష్ట్రాల్లో జిఎస్టీ 40 లక్షల టర్నోవర్ మించి ఉండే తెలంగాణ రాష్ట్రం 20 లక్షలు దాటితేనే జిఎస్టీ అమలుపరచడం దారుణం. చేనేత కార్మికుడు చనిపోయిన తరువాత ఇచ్చే 'చేనేత బీమా' పథకాన్ని స్వాగతిస్తున్నాం, సంతోషించదగ్గ విషయమే కాని చేనేత కార్మికుడు బతికుండగానే 'చేనేత బంధు' ప్రకటించి తక్షణమే 10లక్షల రూపాయలు అమలు చేస్తే ఆర్థికంగా నిలదొక్కుకొని ఆత్మగౌరవంతో బతకగలరు. ప్రస్తుతం చేనేత వృత్తి గత మూడు సంవత్సరాలుగా కరోనా కారణంగాతీవ్ర ఆర్థిక ఇబ్బంది,అనారోగ్య కారణాల వలన చేనేత కార్మికులు ఆకలి చావులకు, ఆత్మహత్యలకు పాల్పడ్డారు. చేనేతపై కేంద్రం జీరో జిఎస్టీ ప్రకటించేంత వరకు రాష్ట్రప్రభుత్వం చేనేతపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే జిఎస్టీ సొమ్ములో రాష్ట్రంవాటాని పూర్తిగా విరమించుకొని కేంద్రంతో జిఎస్టీపై పోరాడాలి. చేనేతలకు సంక్షేమనిధి ఏర్పాటు చేయాలి. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మిషన్ ఏర్పాటు చేయాలి. ప్రతి చేనేత కార్మికుడికి ప్రభుత్వం పనికల్పించాలి. నెలకు 15వేల రూపాయల జీవన భృతి చెల్లించి ఉపాధి భరోసా ఇచ్చేందుకుగాను బతుకమ్మ చీరలు వంటి పథకాలు చేనేత వృత్తి ఉన్న ప్రతిచోటుకు విస్తరించాలి. లిక్కరుకు పాలసీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం చేనేతకు ప్రత్యేక పాలసీ ఏర్పాటుచేయాలి. చేనేతకు 1000 కోట్లు కేటాయించాలి. రైతుల మాదిరిగానే నేతన్నలకు కూడా సంవత్సరానికి 36వేల పెట్టుబడి సహాయం అందించాలి. రాష్ట్రంలో చేనేత మ్యూజియం ఏర్పాటుచేయాలి. రాష్ట్రప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్‌లో చేనేత, జౌళి రంగానికి రూ.481.36 కోట్లు కేటాయించింది. దీనిలో నేతన్న బీమాకు 50 కోట్లు, 25.20 కోట్లు కార్యాలయ నిర్వహణకు, జీతభత్యాలకు 100 కోట్లు మించలేదు. గత సంవత్సరం బడ్జెట్‌తో పోల్చి చూస్తే ఎటువంటి మార్పులేదు. కొత్తపథకాల ప్రస్తావనలేదు. చేనేత పరిశ్రమను ప్రోత్సహించిసమగ్ర అభివృద్ధిపర్చాల్సిన రీతిలో అధికార పార్టీగాని, వివిధ రాజకీయ నాయకులకు గాని చిత్తశుద్ధిలేదు. ఫలితంగా చేనేత కార్మికులు బతుకుతెరువు కోసం వలసలుపోవడం తగిన కూలీ గిట్టక నేతన్నలు అప్పులపాలై ఆకలిచావులు, ఆత్మహత్యలు చేసుకోవడం పరిపాటి అయింది. కేంద్రప్రభుత్వం చేనేతలకు సంబంధించిన అన్ని రకాలుగా 46 శాతం టాక్స్ విధించడం, ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డు రద్దు చేయడం, కేంద్ర పత్తిబోర్డును రద్దుచేయడం, సిల్క్ సబ్సిడీ పూర్తిగా ఎత్తివేయడం,సిల్క్ ధరలు విపరీతంగా పెంచడం, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు కావలసిన వస్త్రాలను చేనేతపై తయారు అయిన వస్త్రాలను కొనుగోలు చేయకపోవడం,1985 చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయకపోవడం, మహాత్మాగాంధీ బున్‌కర్ బీమా యోజన పథకాన్ని రద్దుచేయడం, ఐసిఐసిఐ లాంబార్డ్‌హెల్త్ స్కీమ్‌ను రద్దు చేయడం, త్రిఫ్ట్ ఫండ్‌పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడంతో చేనేతలు మరింత పాతాళానికి నెట్టివేయబడుతున్నారు. 30 లక్షల చేనేత మగ్గాలపై దాదాపు కోటి మంది చేనేత కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. వీరిఅభివృద్ధి సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం ఈసంవత్సరం కేవలం 200కోట్లు బడ్జెట్‌మాత్రమే కేటాయించింది. చేనేతలకు సంబంధించిన పట్టు,నూలు, రంగులు అన్ని రకాలపై జిఎస్టీని పూర్తిగా ఎత్తివేయాలి. చేనేత వస్త్రాలు, ఉత్పత్తులు, ముడి సరుకులపై పూర్తిగా జీరో జిఎస్టీ ప్రకటించాలి. జిఎస్టీ నుంచి చేనేత రంగానికి సంబంధించిన వస్త్రాలు, ఉత్పత్తులు, ముడి సరుకులపై మినహాయించి చేనేత కార్మికులను ఆదుకోవాలని పదేపదే ఆందోళనలు చేస్తున్నా, పలు రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి విజ్ఞప్తులు చేస్తున్నా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెడచెవిన పెడుతూ వస్తుంది. చేనేతలను ఇంత నిర్లక్ష్యం చేసిన కేంద్రసర్కార్ చేనేత రంగంపై మరోసారి దొంగ దెబ్బకొట్టింది. ఇప్పుడు గుజరాత్ వ్యాపారులు అడిగిందే తడవుగా సూరత్ జరీ, ఇమిటేషన్ జరీలపై జిఎస్టీని తగ్గించింది. ఈ మేరకుతాజా జిఎస్టీ కౌన్సెల్ సమావేశంలో నిర్ణయం చేయడం ఇతర రాష్ట్రాలు తెలుగు రాష్ట్రాల్లోని చేనేతకార్మికులను మోసం చేయడం సరికాదు. చేనేత మగ్గంపై తయారు చేసే వస్త్రాలపై విధిస్తున్న పన్నులు ఒకే స్లాబ్ కింద ఉండకూడదని దేశవ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికులు పోరాటాలుచేస్తున్నా, పవర్‌లూమ్స్‌తో హ్యాండ్లూం పోటీపడలేదని తెలిసి కూడా కేంద్రం ఆ రెండింటిని ఒకే ఘాట్‌న కట్టడంతో తీవ్రనష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ విధంగా చేనేతలను ఆదుకొని కేంద్ర ప్రభుత్వం జాతీయ చేనేత దినోత్సవాన్నిప్రకటించి అధికారికంగా నిర్వహించడం విడ్డూరంగా ఉంది. మొట్టమొదటి సారిగా 2017నుంచి ఐదు శాతం జిఎస్టీని చేనేతపై కేంద్రం విధించింది. నాటి నుంచి జిఎస్టీ తొలగించాలని చేనేతకార్మికులు సంఘాలు డిమాండ్లు చేస్తున్నా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి ప్రధాన మంత్రికి ఉత్తరాలు పంపించారు. చేనేతపై జిఎస్టీ పన్ను తొలగించాలని దాదాపు100 మంది పార్లమెంట్ సభ్యులు మహా వస్త్ర లేఖపై సంతకాలు కూడా చేశారు. ఈ ఉద్యమానికి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాలు, 15 రాజకీయపార్టీలు మద్దతు ప్రకటించినా ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం చలించడం లేదు. ●

(రచయిత: జాతీయఅధ్యక్షులు చేనేత వర్గాల చైతన్యవేదిక)

# హింసోన్మాదాన్ని అరికట్టలేమా?

ఐ.పి.రావు

దాదాపు 1920 వరకూ దేశ స్వాతంత్ర్యం కోసం అందరూ ఒకతాటిపై నడిచిన భారతీయులు. తరువాత తలెత్తిన రాజకీయ నాయకులమధ్య ఆలోచనా ధోరణులు, ప్రత్యేక మత ఆధారిత నియోజకవర్గాలు, పార్టీలు అగ్నికి ఆజ్యం పోసినట్లు బ్రిటిష్ వారి 'విభజించు- పాలించు' విధానాలు కూడా దేశ విభజనకు దారి తీసింది. అప్పటి నుంచి నేటివరకూ అనేక రూపాల్లో అనేక రకాలైన హింసాత్మక సంఘటనలు దేశంలో చోటు చేసుకుంటూనే ఉన్నాయి. అనేక మంది ప్రాణాలు కోల్పోవడం అదేసందర్భంలో అనేక కోట్లరూపాయల ఆస్తి బుగ్గిపాలు అవడం జరుగుతుంది. దీనికి పరాకాష్ఠగా దేశ విభజన సందర్భంగా దేశంలో చెలరేగిన హింసాత్మక సంఘటనలు దేశ చరిత్రలో నల్లటి మచ్చలుగా నేటికీ ముమ్మందు కదలాడుతున్నాయి. దేశ స్వాతంత్ర్యం అనంతరం దేశంలో జరుగుతున్న అత్యధిక హింసాత్మక ఘటనలు మతపరమైనవే. 1960లో గుజరాత్ అల్లర్లు, 1984 లో సిక్కు అల్లర్లు, 2002లో దేశాన్ని కుదిపేసిన 'గోద్రా' అల్లర్లు ఇక ఇటీవల యావత్ దేశాన్ని ఆమాటకొస్తే ప్రపంచ దేశాలు చర్చిస్తున్న అవమానకరమైన 'మణిపూర్ హింసాత్మక సంఘటనలు' మతపరమైనవే. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా సెక్యులర్ దేశంగా పరిగణిస్తున్న మనదేశంలో ఇటీవలకాలంలో మతపరమైన హింసాత్మక సంఘటనలు తరచూ దేశవ్యాప్తంగా సంభవిస్తున్న వేళ దేశం అంతటా ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా దేశంలో శాంతి భద్రతలు కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వం హింసలు చెలరేగుతున్న రాష్ట్రాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రజల మధ్యశాంతి భద్రతను కాపాడవలసింది పోయి ఉదాసీనతతో వ్యవహరించి, హింసలను ప్రోత్సహించేటట్లు చేయడం అత్యంత బాధాకరమైన విషయం. ప్రస్తుతం ఇటువంటి పరిస్థితి మణిపూర్ ఘటనల్లో స్పష్టంగా కనిపిస్తుంది. అందుచేతనే సుప్రీంకోర్టుకూడా తీవ్రంగా పరిగణిస్తున్నది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 2014నుంచి నేటివరకూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం డబుల్‌ఇంజన్ సర్కారు ఉన్న వివిధ రాష్ట్రాల్లో ఈ కమ్యూనల్ అల్లర్లు ఎక్కువగా చోటు చేసుకోవడం జరిగింది. 2016నుండి 2020 మధ్యకాలంలో దేశంలో నమోదు అయిన మతపరమైన అల్లర్లు 3400అని సమాచారం. యన్.సి.ఆర్.బి నివేదికల ప్రకారం గత ఐదుసంవత్సరాలుగా దేశవ్యాప్తంగా నమోదైన కమ్యూనల్ అల్లర్లు 2017లో 723, 2018లో 512, 2019లో 438, 2020లో 857, 2021లో 378 ఈ విధంగా అధికారికంగా గణాంకాలు యూనియన్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ హోం కేంద్రమంత్రి నిత్యానంద రాయ్‌కూడా వెల్లడించారు. ఇక అనధికార హింసలు దాడులు,దోపిడీలు,గిరిజనులు, బడుగు, బలహీన వర్గాల ప్రజలపై అధికారపక్షం అండదండలతో కొందరు రెచ్చిపోయి, హింసాత్మక సంఘటనలు పెచ్చుమీరుతున్నాయని అనేకమంది మేధావులు, విశ్లేషణకర్తల అభిప్రాయం. ముఖ్యంగా దేశంలో ఇటీవల కాలంలో మతపరమైన కుల, ప్రాంతీయ భాషా లింగ వివక్షతల ఆధారంగా అనేక చోట్లఅలజడులు జరుగుతున్నాయి. ఇకనైనా దేశ ప్రజల్లో ప్రస్తుతం ఉన్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యపద్ధతిలో రాజ్యాంగంప్రకారం పరిపాలన అందరికీ పారదర్శకంగా అందివ్వాలి. ప్రతిపక్షపార్టీల నాయకుల సూచనలు సలహాలు తీసుకోవాలి. పీస్ కమిటీలు,శాంతిచర్చల ద్వారా సమస్యలు పరిష్కారంకోసం కృషిచేయాలి. రక్షణవ్యవస్థ న్యాయవ్యవస్థ రాజ్యాంగం ప్రకారం సమన్యాయం అందించాలి. ●

# ప్రపంచ వాణిజ్యంపై చైనా ప్రభావం

బి. లలితానంద ప్రసాద్

ప్రపంచీకరణతో వాణిజ్యపరంగా ప్రపంచ దేశాలన్నీ పరస్పరం అనుసంధానం అయినాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ వాణిజ్యానికి సంబంధించిన ఒడిదుడుకులు అన్ని ఏదోరీతిలో అన్ని దేశాలపైనా వీటి ప్రభావం చూపిస్తాయి. చూపిస్తున్నాయి. అందునా ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న దేశాలలోని పెనుమార్పులు వాటితో అనుసంధానం ఉన్న దేశాలతోపాటు అధికంగాను ఇతర దేశాలపైన ఏదోరీతిలో ప్రభావం తప్పక చూపుతాయి. అందుకు తాజాగా లభిస్తున్న గణాంక వివరాలు తిరుగులేని తార్కాణాలు. నానాటికీ పశ్చిమ దేశాల్లో పెరుగుతున్న వడ్డీరేట్ల కారణంగా ఆ ప్రభావం ప్రపంచ వాణిజ్యంపైన తద్వారా ఆర్థికంగానూ ప్రతికూలంగా పడింది. ఈ కారణంగా చైనా చేసే ఎగుమతులు పడిపోవడంతో చైనాతోసహా ఇతర ఆసియా దేశాల్లో అన్ని ముఖ్య ఆర్థికవ్యవస్థలపైన ప్రభావం చూపింది. విశ్వవాణిజ్యంలో ఈ మందగమనం కొన్ని నెలలుగా ఉండగా ఇకముందు కూడా కొనసాగుతుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లోని సెంట్రల్ బ్యాంకులు ద్రవ్యోల్బణం కట్టడి ప్రయత్నంలో భాగంగా వడ్డీరేట్లు పెంచడం అక్కడి ఆర్థిక మాంద్యం పెరగడానికి దోహదపడటం గమనార్హం. చైనాలో కొవిడ్-19కి ముందుతో పోల్చినప్పుడు వారి వార్షిక ఎగుమతులు ఈ జూన్ నెలలోగా ఎన్నడూ ఇంతగా పడిపోలేదు. ఈ ఎగుమతుల తరుగుదల చైనా ఒక్కదానికే పరిమితం కాదు. గత సంవత్సరం ఇదే కాలంతో పోల్చినప్పుడు ఈ తరుగుదల తైవాన్‌లో 23 శాతం వియత్నాంలో 11 శాతం, దక్షిణ కొరియాలో ఆరు శాతం అధికారిక గణాంక వివరాల ప్రకారం తగ్గాయి. ప్రపంచ వాణిజ్యంలో ఈ మార్పుకు ఆయా సంపన్న దేశాల్లో వినియోగదారుల కొనుగోలు ప్రాధాన్యతలలో మార్పు ముఖ్య కారణం. గతంలో అధికంగా వ్యయం చేసే ఎలక్ట్రానిక్ వస్తువులు, గృహాల నవీకరణ, వినియోగ వస్తువులు వగైరాలు లాంటివి కరోనా కాలంలో అధిక ప్రాధాన్యం వహించేవి. అప్పటి సామాజిక, ఆర్థిక, దైనందిన జీవన మార్పుల కారణాలు వాటికి ప్రేరకాలయినాయి. వీటిస్థానంలో ఇప్పుడు ఆహారం, పర్యటన, ఇతర సేవలకు సంబంధించిన వాటిపై ఖర్చు చేస్తున్నారు. ఈ మార్పులే కాక అమెరికాలో, యూరోప్‌లో పెరిగిన వడ్డీరేట్లతో రుణభారం పెరుగుతుంది. పెరిగింది. అవి విభిన్న రూపాల్లో, స్థాయిల్లో వినిమయ, వ్యాపారాలకు విస్తరిస్తుంది. పలువురు ఆర్థికవేత్తలు ఈ సందర్భంగా అమెరికా ఆర్థిక మాంద్యానికి గురవుతుంది అంటున్నారు. దీర్ఘకాలపు ప్రపంచ వాణిజ్య అంచనాలన్నీ ఆర్థికంగా సంపన్న దేశాల అన్నింటిపైన ఈ మార్పులు గణనీయంగా ప్రభావితం చూపుతాయి అంటున్నారు. అవి వాటిని తమ ప్రస్తుత సరఫరా గొలుసులను పునర్ వివేచనతో తయారీ రంగంలోనూ, పెట్టుబడులను తమ స్వదేశాలకు తరలించే దిశగా సంకల్పించిన




సూచనలు కనిపిస్తున్నాయి. కొందరు ఆర్థికవేత్తలు అయితే రాబోవు సంవత్సరాల్లో ప్రపంచ వాణిజ్యం మరింత మందగమనంలో ఉంటుందంటున్నారు. అది ప్రపంచ ఆర్థిక అభివృద్ధి కన్నా తక్కువ స్థాయిలో ఉండొచ్చు అంటున్నారు. ఇది సంవత్సరాల తరబడిగా ఏర్పడి ఉన్న ప్రపంచ ఆర్థిక అనుసంధానానికి భిన్నంగా కూడా పరిణమించవచ్చు అని భావిస్తున్నారు. ఇప్పటి వాణిజ్య డేటా ప్రకారం ఇది ప్రపంచీకరణ సూచికగా సింగపూర్‌లోని చైనా రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ హెడ్‌గా ఉన్న జీన్‌మా అభివర్ణిస్తున్నారు. వాస్తవానికి దీని బీజాలు బ్రెక్సిట్‌తోనే పడినట్లు మనం గుర్తుచేసుకోవచ్చు. ఈ జూన్ నెలలో చైనా ఎగుమతుల విలువలో 12.4 శాతం పడిపోయాయి. గత సంవత్సరంతో పోల్చినప్పుడు ఇప్పుడివి 285 బిలియన్ డాలర్లకు దిగినాయి. అక్కడి జనరల్ అడ్మినిస్ట్రేటర్ ఆఫ్ కస్టమ్స్ ప్రకారం మే నెలలో 7.5 శాతం తగ్గాయి. ఇవి వాల్‌స్ట్రీట్ జనరల్ ఆర్థికవేత్తలు అంచనా 9.2 శాతం కన్నా తరుగుదలలో ఎక్కువ. ప్రపంచ వాణిజ్యంలో మందగమనాన్ని చైనాలోని ఆర్థిక స్థితిగతులు విదేశీ వాణిజ్యాన్ని మరింతగా దిగజారుస్తాయి. అది ప్రపంచంలో అతిపెద్ద రెండో ఆర్థిక వ్యవస్థ కావటం వలన అక్కడ బలహీన లేబర్ మార్కెట్ కారణంగా వినియోగం ద్వారా రావాల్సినటువంటి వృద్ధిమసకబారుతుంది. అదే అక్కడి రియల్ ఎస్టేట్ రంగాన్ని కృంగదీస్తుంది. అక్కడి మూడు సంవత్సరాల కొవిడ్-19 దుష్ప్రభావాల అనంతరం కోలుకోవలసిన రీతిలో కోలుకోలేక ఆశావహులను నిరాశపరిచింది. అక్కడి అంతర్గత విధానాలు, పరిస్థితుల తోపాటు ప్రపంచవ్యాపిత నిరంతర పరిణామాలు కూడా అందుకు వివిధ రూపాల్లో దోహదపడ్డాయి. గత సంవత్సరంతో పోలిస్తే అమెరికాకి చైనా ఎగుమతులు ఈ జూన్‌లో 24 శాతం తగ్గాయి. అలాగే యూరోపియన్ యూనియన్ 13 శాతం పడిపోయాయి. అలాగే ఇండోనేషియా, మలేషియాతో కలిపిన ఏషియన్ 10 దేశాలకు అమ్మకాలు 17 శాతం దిగజారాయి. ఇక మనదేశంతో చైనా వాణిజ్యం కూడా వీటికిఅతీతంగా ఏమీ లేదు. తొలి అర్ధభాగంలో చైనా నుండి దిగుమతులు గతంతో పోల్చినప్పుడు 0.9 శాతంతగ్గి 56.53 బిలియన్ డాలర్లు. ఇదే సమయంలో వారికి మన ఎగుమతులు 0.6 శాతం తగ్గి 9.49 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. చైనాతో మన ఈ విదేశీ వాణిజ్యలోటు మరే ఇతర దేశం కన్నా కూడా ఎక్కువ. మన ఎగుమతులకు అక్కడ గిరాకీ కొరత వలన ఈ తేడా ఏర్పడింది. వాణిజ్య మీడియా పతాక శీర్షికలోని చైనా గణంకాలు అన్నీ రాబోవు కాలంలో మారనున్న ప్రపంచ వాణిజ్య ధోరణులకు సూచికలుగా మిగలనున్నాయి. చైనా ఎగుమతుల్లో గణనీయభాగం మధ్యప్రాచ్యం, లాటిన్ అమెరికా కేంద్రంగా జరగనున్నాయి. ఇందుకు తగిన ఆర్థిక అనుసంధానం చైనా తన పెట్టుబడులతో కొంతకాలంగా ఏర్పరచుకుంటూనే ఉంది. వర్ధమాన దేశాలకు చౌక విద్యుత్ వాహనాలు, స్మార్ట్‌ఫోన్ల ఎగుమతి దారునిగా ఖరీదైన పశ్చిమదేశాల వాటికన్నా చైనా పైచేయి సాధించింది. ఈమార్పులు సహజంగానే చైనా,అమెరికా నాయకత్వంలోనిపశ్చిమ దేశాలనడుమ సంబంధాలలోమార్పులు అవాంఛనీయ అధమస్థాయికి చేరాయి. 2018లో ట్రంప్‌హయాంలో చైనానుండి అమెరికాచేసుకునే దిగుమతులపై సగటు టారిఫ్ 20శాతం ఉంది. చైనా నుండి అమెరికా దిగుమతులు తగ్గినప్పటికీ ఇప్పటికీ ప్రపంచ వాణిజ్యంలో తన ఆధికత్యను కొనసాగిస్తూనే ఉంది. ●

## మోడీచే 'అమృత్ భారత్ స్టేషన్' పథకం ప్రారంభం

# 24,470కోట్లతో 508 స్టేషన్ల ఆధునీకరణ



**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** దేశంలోని 508 రైల్వేస్టేషన్లను 24,470 కోట్ల వ్యయంతో చేపట్టిన ఆధునీకరణ పనులకు ప్రధాని మోడీ ఆదివారం వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేసారు. మొత్తం 27 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లోని స్టేషన్లలో ఈ పనులు జరుగుతాయి. ఉత్తరప్రదేశ్‌లో 55, రాజస్థాన్‌లో 55 రైల్వేస్టేషన్లు, బీహార్‌లో 44, మహారాష్ట్రలో 44, పశ్చిమ బెంగాల్‌లో 37, మధ్యప్రదేశ్‌లో 32, అస్సాంలో 25, ఒడిశాలో 22, పంజాబ్‌లో 21 స్టేషన్లు ఆధునీకరిస్తారు. గుజరాత్, తెలంగాణల్లో 21చొప్పున స్టేషన్లు ఈప్రాజెక్టులో ఉన్నాయి. జార్ఖండ్‌లో 20, ఆంధ్రప్రదేశ్, తమిళనాడుల్లో 18 స్టేషన్ల చొప్పున ఆధునీకరిస్తారు. హర్యానాలో 15, కర్ణాటకలో 13స్టేషన్లను ఈ ప్రాజెక్టులో ఆధునీకరణకు వస్తున్నాయి. ఈ అమృత్‌స్టేషన్లను 24వేల కోట్లతో ఆధునీకరిస్తామని, ఉత్తరప్రదేశ్‌లోని 55 స్టేషన్లకు నాలుగువేల కోట్లు వ్యయం అవుతుందని అన్నారు. మధ్యప్రదేశ్‌లో వెయ్యికోట్లు,మహారాష్ట్రలోని 44 స్టేషన్లకు 1500 కోట్లు ఖర్చు అవుతాయన్నారు. ఇక తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లోకూడా ఎంపికచేస్తే స్టేషన్లను ఆధునీకరించడం జరుగుతుందన్నారు. అత్యాధునిక ప్రయాణీకుల వసతి సౌకర్యాలు, ఆధునిక సిగ్నల్‌వ్యవస్థతో కూడిన ట్రాఫిక్ చెలామణి, అంతర్‌మోడల్ ఇంటిగ్రేషన్, సైన్‌బోర్డులు, ప్రయాణీకులకు మార్గదర్శి సూచీలు వంటివి ఉంటాయి. స్థానిక సంస్కృతికి అనుగుణంగా భవనాలు ఉంటాయి. 508 స్టేషన్లను ఒకేసారి ఆధునీకరించడంద్వారా మొత్తం 1300 స్టేషన్లను అమృత్‌భారత్‌స్టేషన్ స్కీం కింద ఆధునీకరించాలన్న ప్రాజెక్టు లక్ష్యం సాకారం అవుతున్నదని అన్నారు. వికసిత్‌భారత్ లక్ష్యసాధనలోభాగంగానే ఈప్రాజెక్టును అమలుచేస్తున్నట్లు తెలిపారు. పర్యాటకరంగపరంగాను, యాత్రీకుల రాకపోకలకు అనువుగా వీటిని తీర్చిదిద్దుతారు. ఈ రైల్వేస్టేషన్లను సిటీ సెంటర్లుగా మారుస్తారు. బిజినెస్ కార్యకలాపాలు కూడా నిరంతరాయంగా నిర్వహించుకోవచ్చు. 40నుంచి 60 ఏళ్లపాటు వీటిని స్థిరంగా ఉండేటట్లు అభివృద్ధిచేస్తారు. స్టేషన్లలో రాకపోకలు కూడా అప్‌గ్రేడ్ అవుతాయి. వికలాంగులకు కూడా సౌకర్యాలుంటాయి. సైన్‌బోర్డులు, వైబ్రేషన్ కంట్రోల్, సిసిటివి కేమేరాలను కూడా ఏర్పాటుచేస్తారు. లాంజ్‌లు,ఎటిఎంలు, రెస్టారెంట్లు, వెయిటింగ్ హాళ్లు, ఛార్జింగ్ పాయింట్లు, వైద్య వసతులు, హెల్ప్ బూత్‌లు వంటివికూడా ఏర్పాటుచేస్తారు. ప్రతిరైల్వేస్టేషన్ ఆధునిక స్ఫూర్తితోపాటు ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేటట్లు రూపొందుతాయని అన్నారు. అలాగే భారత్ గౌరవ్ యాత్రా రైళ్లను మరింత పటిష్టంచేస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్కృతి పట్ల ఉదాహరణలు తెలిపిన మోడీ జైపూర్ రైల్వేస్టేషన్‌లో హవా మహాల్, అజ్మీర్ కోటలు ఉంటాయని,జమ్ముతావి రైల్వేస్టేషన్‌లో రఘునాథ్ మందిర్ ఉంటుందని, నాగాలాండ్‌లోని ధిమాపూర్ స్టేషన్‌లో 16 విభిన్న గిరిజన జాతుల సంస్కృతుల చిహ్నాలుంటాయన్నారు.

# పట్టాలు తప్పిన హజారా ఎక్స్‌ప్రెస్

### 33 మందిమృతి, 80 మందికిపైగా గాయాలు



**కరాచి, ఆగస్టు 6:** పాకిస్థాన్‌లోని కరాచిలో జరిగిన రైల్వే ప్రమాదంలో 33మంది చనిపోగా మరికొన్ని డజన్లమంది తీవ్ర గాయాలపాలయ్యారు. సుమారుగా 80మందికి తీవ్ర గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. దక్షిణ పాకిస్థాన్‌లోని ఒక ఎక్స్‌ప్రెస్‌రైలు పట్టాలు తప్పడంవల్ల ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పాకిస్థాన్‌లోని 7500 కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌లపై తరచూ ఇలా ప్రమాదాలు,పట్టాలు తప్పడం మామూలయిపోయిందన్న వాదనలున్నాయి. ఏడాదికి 80మిలియన్లమంది ప్రయాణీకులు రాకపోకలు సాగించే రైల్వే లైన్లలో ఇప్పటికీ ఆధునీకరణ లేకపోవడంవల్లనే ప్రమాదాలకు లోనవుతున్నట్లు తెలుస్తోంది. రైల్వే మంత్రి ఖ్వాజా సాద్ రఫీక్ మాట్లాడుతూ ఇది చాలా పెద్ద ప్రమాదం అని అన్నారు. ఒకటి యాంత్రిక లోపం అయినా అవ్వచ్చని, లేదా విద్రోహచర్యల కారణం అయినా అయి ఉండాలని, మేం విచారణజరిపిస్తున్నట్లు మంత్రి వివరించారు. పట్టాలు తప్పిన హజారా ఎక్స్‌ప్రెస్ దక్షిణ సింధ్‌ప్రావిన్స్‌లోని నవాబ్‌షా నగరానికి సమీపంలోని సహార రైల్వేస్టేషన్ పరిధిలోనే జరిగిందని ఆయన అన్నారు. ఎనిమిది కోచ్‌లు పట్టాలు తప్పాయని రైల్వే అధికారి మొహిసన్ స్యాల్ చెప్పారు. 19 మంది చనిపోగా మరో 50 మంది వరకూ తీవ్ర గాయాలపాలయినట్లు సింధు ప్రావిన్స్ ప్రభుత్వ ప్రతినిధి షార్జీల్ మెమన్ తెలిపారు. అంబులెన్సులు, ప్రైవేటుకార్లలో తీవ్ర గాయాలపాలయిన వారిని ఆసుపత్రులకు తరలించారు. నవాబ్‌షా ట్రామాకేర్ సెంటర్‌కు వీరందరినీ తరలించారు. రైల్వే అధికారులు ప్రమాదస్థలానికి రిలీఫ్ రైలును పంపించామని, ప్రయాణీకులను తరలించనున్నట్లు తెలిపారు. హజారా ఎక్స్‌ప్రెస్ కరాచినుంచి ఖైబర్‌ఫక్తూన్‌క్వా ప్రాంతానికి 33 గంటలపాటుప్రయాణిస్తుంది. హావేలియన్‌స్టేషన్ వరకూ ఈరైలు ప్రయాణిస్తుంది. మొత్తం దక్షిణం నుంచి ఉత్తరంవైపునకు 1600 కిలోమీటర్లు ఈ ఎక్స్‌ప్రెస్ ప్రయాణిస్తుంది. ఇతే దరహా ప్రమాదాలు గతంలోకూడాచోటుచేసుకున్నాయి. 2021జూన్‌లో రెండురైళ్లు సింధ్‌లోని దహర్కివద్ద ఢీకొని 65 మంది మృతిచెందగా 150 మందిరవకూ గాయపడ్డారు. మరోప్రమాదం తేజ్‌గామ్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంలో 75 మంది చనిపోగా 2005లో జరిగిన ఘోట్కివద్ద ప్రమాదంలో ఒకరైలు మరో రైలును ఢీ కొనడంతో 100 మంది చనిపోయారు.





# బ్రిజ్ భూషణ్ విధేయులు, అనితా షెరాన్ మధ్యనే పోటీ

### రసవత్తరంగా మారుతున్న రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** రెజ్లింగ్‌సమాఖ్యకు జరుగుతున్న ఎన్నికల్లో బ్రిజ్‌భూషణ్ మద్దతుదారులకు, 2010 కామెన్వెల్త్ ఛాంపియన్ అనితా షియోరాన్‌లమధ్యనే పోటీ నెలకొన్నదని తెలుస్తోంది. బ్రిజ్‌భూషణ్ కుటుంబీకులు ఎవ్వరూ ఈ సమాఖ్య ఎన్నికల్లో పోటీచేయకూడదన్న ఆంక్షల నేపథ్యంలో మాజీ చీఫ్ తన మద్దతుదారులను అధిక సంఖ్యలో అన్ని పదవులకు పోటీకి దించారు. యుపి సంఘం ఉపాధ్యక్షుడు సంజయ్‌కుమార్‌సింగ్ బ్రిజ్‌భూషణ్ మద్దతుదారుడే. ఈనెల 12వ తేదీ జరిగే ఎన్నికల్లో అనితా ఒక్కరే పోటీలోకి దిగారు. తన నామినేషన్లను ఒడిశా యూనిట్‌ప్రతినిధిగా దాఖలుచేసారు. వాస్తవానికి ఆమె హర్యానాకు చెందినవారు. అంతేకాకుండా ఆరాఆష్ట్ర పోలీస్‌శాఖలోపనిచేస్తున్నారు. మరో ఇద్దరు కూడా ఈ పదవికి పోటీలో ఉన్నారు. జమ్ముకాశ్మీర్‌నుంచి దుష్యంత్‌శర్మ, ఢిల్లీ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు జైప్రకాష్‌లు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. సోమవారం రిటర్నింగ్ అధికారి జమ్ముకాశ్మీర్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి మహేష్ మిట్టల్‌కుమార్ మత్తం జాబితాను ప్రకటిస్తారు. అధ్యక్షుడు, సీనియర్ వైస్‌ప్రెసిడెంట్, ఉపాధ్యక్షుడు, సెక్రటరీజనరల్, కోశాధికారి, సంయుక్తకార్యదర్శి, కార్యవర్గ సభ్యుల పదవులకు ఎన్నికలు జరుగుతాయి. మూడు పదవులకు నామినేషన్ వేసిన జైప్రకాష్ సెక్రటరీజనరల్ రేసునుంచి తప్పుకున్నారు. చండీఘర్‌కు చెందిన దర్శన్‌లాల్,రౌఇల్వే క్రీడల బోర్డు సెక్రటరీ ప్రేమ్‌చంద్ లోచబ్‌లమధ్యనే పోటాపోటీ జరుగుతుంది. ఇక కోశాధికారి పోస్టుకు కూడా ఇద్దరే ఉన్నారు. ఉత్తరాఖండ్‌నుంచి సత్యపాల్‌సింగ్ దేశ్‌వాల్, దుష్యంత్‌శర్మలమధ్యనే ఉంటుంది. బ్రిజ్‌భూషణ్ శిబిరం నుంచి మొత్తం 16 మంది అభ్యర్థులు 15 పోస్టులకు పోటీచేస్తున్నారని, వారే గెలుస్తారని ధీమాగా ఉన్నారు. మొత్తం 15 పోస్టులకు 18 మ ంది రంగంలో ఉన్నామని కేవలం ఇద్దరుమాత్రమే విత్‌డ్రా అయ్యారన్నారు. హర్యానానుంచి రాకేష్‌కుమార్, జైప్రకాష్ అధ్యక్షపదవి, సెక్రటరీజనరల్‌పదవులనుంచి విత్‌డ్రా అయ్యారు. వైస్‌ప్రెసిడెంట్‌పోస్టుకు పోటీలో ఉన్నారని బ్రిజ్‌భూషణ్ వర్గం చెపుతోంది. నామినేషన్లకు ముందునుంచే రెండు గ్రూపుల్లోను రాజీ ఫార్ములా చర్చలు జరు గుతున్నాయి. సెక్రటరీజనరల్, సీనియర్‌వైస్‌ ప్రెసిడెంట్ పోస్టులను వదులుకునేందుకు బ్రిజ్‌భూషణ్ శిబిరం అంగీకరించలేదు.

# మూడోరోజు కొనసాగిన జ్ఞానవాపి సర్వే



**వారణాసి,ఆగస్టు 6:** కాశీనగరంలోని విశ్వనాథ మందిరం సమీపంలోనే ఉన్న జ్ఞానవాపి మసీదు సర్వే మూడోరోజు కూడా కొనసాగింది. సర్వే పనులపై హిందూత్వవాదులు సంతృప్తి వ్యక్తంచేయగా మసీదుపై వస్తున్న పుకార్లపై కమిటీ బాయ్‌కాట్ చేస్తామని హెచ్చరించింది. పురావస్తు శాఖ నిర్వహిస్తున్న శాస్త్రీయ సర్వేలో 17వ శతాబ్దంలోని ఈ మసీదు ఒక హిందూ దేవాలయం కూల్చివేసి ఆపైనిర్మాణంచేసారా అన్న అంశం నిర్ధారణ కావాల్సి ఉంది. ఆదివారం కూడా ఈ మసీదులో ఎఎస్‌ఐ సర్వే నిర్వహించింది. ముస్లింవైపు పెద్దలు ఇలా దేవాలయం కూల్చి మసీదు నిర్మించారన్న పుకార్లను వ్యాపింపచేస్తే తాము సర్వేపనులను బాయ్‌కాట్ చేస్తామని, హెచ్చరించారు. హిందూ మతపరమైన గుర్తులు, చిహ్నాలు, కొన్ని వస్తువులు అక్కడ ఉన్నాయన్న వాదనలను వారు ఖండించారు. ప్రభుత్వ కౌన్సెల్ రాజేశ్‌మిశ్రా మాట్లాడుతూ ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభం అయిన సర్వేసాయంత్రం ఐదు గంటల వరకూ కొనసాగింది. హిందూత్వవాదుల వైపు వాదిస్తున్న న్యాయవాది సుధీర్ త్రిపాఠి మాట్లాడుతూ డిజిపిఎస్ వ్యవస్థ ఇతర సాంకేతిక మెళకువలతోను, యంత్రాలను కూడా ఈ సర్వే పనుల్లో వినియోగించినట్లు తెలిపారు. సర్వేపనులపై హిందువుల తరపున సంతృప్తి వ్యక్తంచేయగా ముస్లిం వర్గాలు మాత్రం పుకార్లను తీవ్రంగావ్యతిరేకించాయి. అంజుమన్ ఇంతెజామియాకమిటీ జాయింట్ కార్యదర్శి సయ్యద్ మహ్మద్ యాసిన్ మాట్లా డుతూ రెండోరోజు సర్వేల్లో తమ తరపున న్యాయవాదులు పాల్గొన్నట్లు తెలిపారు. శుక్రవారం మాత్రం వీరితరపున ఎవ్వరూ రాలేదు. మీడియాలో పుకార్లను వ్యాపింపచేస్తున్నారని, మసీదు పునాదులవద్ద విగ్రహాలు, త్రిశూ లం,కలశ్ వంటివి లభించాయని వార్తలు ప్రసారం చేయడంపై తీవ్ర అభ్యం తరం వ్యక్తంచేసారు. ఇలాంటి పుకార్లు, ఎఎస్‌ఐ సర్వేలవల్ల చరిత్రలోని గత గాయాలు మళ్లీ పునరావృతం అయినట్లవుతుందని జాయింట్ సెక్రటరీ తెలిపారు.

## ఆయుధ ఫ్యాక్టరీలు తనిఖీచేసిన కిమ్‌జాంగ్‌ఉన్




**ప్యాంగాంగ్, ఆగస్టు 6:** దేశం ఆహార సంక్షోభం ఎదుర్కొంటున్నా ఉత్తర కొరియా నియంత అధ్యక్షుడు కిమ్‌జాంగ్‌ఉన్ మాత్రం క్షిపణిపరీక్షలు, సైనిక సమీక్షలతో రద్దీగా గడుపుతున్నారు. తాజాగా దేశంలో ఉన్న ఆయుధ ఫ్యాక్టరీలు, క్షిపణి ఇంజన్ల తయారీ కేంద్రాల్లో పర్యటించారు. దేశ రక్షణ సామర్థ్యాలను బలోపే తంచేసేందుకు ఆయుధ శక్తిని మరింతపెంచాలని సిబ్బందికి సూచించారు. అగ్రరరాజ్యం అమెరికాతోపాటు దక్షిణ కొరియాతో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సమయంలో ఆయుధ ఫ్యాక్టరీల్లో కిమ్‌పర్యటించడంప్రాధాన్యం సంతరిం చుకుంది. వ్యూహాత్మక క్రూయిజ్ క్షిపణి ఇంజన్ల తయారీ కేంద్రంతోపాటు ఇతర ఆయుధ ఫ్యాక్టరీలు మానవరహిత గగనతల వాహనాలు భారీ రాకెట్ లాం చర్లకు అవసరమైన పనిముట్ల తయారీ కేంద్రాలను వరుసగామూడు రోజులపాటు ఉత్తరకొరియా నియంత కిమ్‌జాంగ్‌ఉన్ సందర్శించినట్లు అక్కడి అధికారిక మీడియా కెసిఎన్‌ఎ వెల్లడించింది. అంతేకాకుండా పలు ఆయుధాలను కిమ్ స్వయంగా పరిశీలించారు. తమ శైలికి అనుగుణంగా వ్యూహాత్మక ఆయు ధాలను అభివృద్ధి చేయాలని, ఇందుకోసం అత్యాధునిక సాంకేతికతకలిగిన ఇంజిన్లను రూపొందించాలని కిమ్ నిపుణులకు సూచించారు. భారీ దాడులకు ఉపయోగించే రాకెట్లను అత్యాధునిక క్రూయిజ్ క్షిపణిలతోపాటు ఇటీవల కొత్తగా అందుబాటులోకి తెచ్చిన ఖాండాంతర బాలిస్టిక్ క్షిపణిని ఆయన పరిశీలించారు. వివిధ ఆయుధ ఫ్యాక్టరీల్లో రైఫిళ్ల పనితీరును స్వయంగా పరిశీలించిన ఫోటోలను అక్కడి మీడియా విడుదల చేసింది.

# జైపూర్ మేయర్‌ను సస్పెండ్ చేసిన ప్రభుత్వం





**జైపూర్, ఆగస్టు 6:** రాజస్థాన్‌ప్రభుత్వం జైపూర్ హెరిటేజ్ మున్సిపల్ కార్పొరేషన్‌మేయర్ మునేష్ గుర్జార్‌ను సస్పెండ్‌చేసింది. ఆమె భర్త లంచం తీసుకుంటుండగా అవినీతినిరోధకశాఖ అధికారులకు పట్టుబడటంతో ప్రస్తు తం మేయర్‌ను సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. ఇదంతా రాజకీయ కుట్రచేసారని, కావాలనే తనను తన కుటుంబాన్ని ఇరికించారని మేయర్ గుర్జార్ ఆరోపించారు. రాష్ట్ర స్థానికప్రభుత్వాల మంత్రిత్వశాఖ ఈమేరకు దాడులు జరిగిన కొన్ని గంటలకే ఉత్తర్వులు జారీచేసింది. జైపూర్ హెరిటేజ్ మున్సిపల్ కార్పొరేషన్‌కు కాంగ్రెస్ బోర్డు ఉంది. మేయర్ భర్త సుశీల్ గుర్జార్ మరో ఇద్దరు మధ్యవర్తులు నారాయణ్‌సింగ్, అనిల్‌దూబేలను అవినీతినిరోధకశాఖ రెండులక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. ఒక స్థలం లీజుకు సంబంధించి ఈదాడులు నిర్వహించింది. గుర్జార్ నివాసంలో సోదాలు జరిపి 40 లక్షల నగదు, ఈ లీజుకు సంబంధించిన ఫైలును స్వాధీనంచేసుకున్నారు. అంతేకాకుండా నారాయణ్‌సింగ్ ఇంటినుంచి ఎనిమిది లక్షల నగదును కూడా స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం తన సస్పెన్షన్ ఉత్తర్వుల్లో మేయర్‌ను విచా రణపూర్తి అయ్యేంతవరకూ పదవినుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. అయితే ప్రాథమికంగా ఈకేసులో ఆధారాలు ఉన్నదీ లేనిదీ నిర్ధారణ కావాలని సూచించారు. మేయర్ గుర్జార్ మాట్లాడుతూ ఇదంతా రాజకీయ కుట్ర అని తనపైనా తన కుటుంబంపైనా కావాలనే కుట్రపన్ని ఇరికించారని, నిజాలు బయటికి వస్తాయని, న్యాయవ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందన్నారు. ప్రజలకు మేలయిన పాలన అందిస్తారని కాంగ్రెస్ నుంచి మేయర్‌ను ఎంపిక చేసామని, అవినీతి, ఆశ్రిత పక్షపాతం కోసం కాదని రాజస్థాన్ గెహ్లోత్ మంత్రివర్గ సభ్యులు కొందరు వ్యాఖ్యలు చేసారు. లంచం తీసుకుంటున్నట్లు దాడులు జరిగిన 24 గంటల్లోనే మేయర్‌ను సస్పెండ్ చేసారని, దీన్నిబట్టే రాజస్థాన్‌లోని తమ ప్రభుత్వం అవినీతిపై ఉక్కుపాదం మోపినట్లు స్పష్టం అవుతున్నదని ఎమ్మెల్యే రఫీఖ్ ఖాన్ అన్నారు. అలాగే సోదాలు,దాడుల్లో ఎసిబి రికార్డింగ్‌ను కూడా బహిర్గతంచేస్తే ప్రజలకు కూడా అవినీతి వ్యవహారాలు తెలుస్తాయని నేతలు వ్యాఖ్యానించారు.




## అనకోస్టియాలో కాల్పులు : ముగ్గురు మృతి, నలుగురికి గాయాలు

**వాషింగ్టన్, ఆగస్టు 6:** అమెరికాలో మరోసారి కాల్పుల ఘటన కలకలం రేపింది. ఆగ్నేయ వాషింగ్టన్‌లోని అనకోస్టియా ప్రాంతంలో గుడ్‌హోప్‌రోడ్‌లో గుర్తుతెలియని వ్యక్తి కాల్పులు జరిపినట్లు స్థానిక పోలీస్ అధికారి పమేలా స్మిత్ తెలిపారు. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా నలుగురు గాయపడ్డారు. చనిపోయినవారిలో ఒక మహిళ సహా ఇద్దరు వ్యక్తులున్నారు. శనివారం రాత్రికాల్పుల సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఈ ప్రాంతంలో పర్యాటకుల సందడి అధికంగా ఉంటుందని వారిని భయాందోళనలకు గురిచేయాలనే ఉద్దేశ్యంతోనే నిందితుడు ఈచర్యకు పాల్పడి ఉంటాడని స్మిత్ అన్నారు. వాషింగ్టన్‌లో ఈ ఏడాదిలో ఇప్పటివరకూ 150 మందికిపైగా కాల్పులఘటనల్లో మృతిచెందారు. రెండు దశాబ్దాల తర్వాత తక్కువ సమయంలో పెద్ద సంఖ్యలో సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం ఇదే తొలిసారనివాషింగ్టన్‌పోస్ట్ వార్తాకథనం ప్రచురించింది. ఆగస్టునెలలోనే మొదటి ఐదురోజుల్లో చోటుచేసుకున్న కాల్పుల ఘటనల్లో 12మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు తేలింది.



# ఉక్రెయిన్ సంక్షోభం ముగిస్తే భారత్‌కు అంతకంటే సంతోషం మరొకటిలేదు

### జెడ్డాలో జరిగిన సదస్సులో ఎన్ఎస్ఎ అజిత్‌దోవల్

**జెడ్డా, ఆగస్టు 6:** అంతర్జాతీయంగా అమలవుతున్న నియమనిబంధనలను పరిగణనలోనికి తీసుకుని చర్చలు, దౌత్యమార్గాల్లోనే సమస్యలు పరిష్కరించుకోవాలనేది భారత్ విధానమని జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్ అన్నారు. శాంతిని నెలకొల్పేందుకు ఇదే సరైన మార్గంగా భారత్ నమ్ముతున్నదన్నారు. ఉక్రెయిన్ అంశంపై సుమారు 42దేశాల ప్రతినిధులతో సౌదీ ప్రభు త్వం నిర్వహించిన సదస్సులో ఎన్ఎస్ఎ దోవల్ పాల్గొని ప్రసంగించారు. సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్‌చొరవతో ఉక్రెయిన్‌పై ఈ సదస్సు జరిగింది. రష్యా ఉక్రెయిన్ మధ్య సంక్షో భంప్రారంభం అయినప్పటినుంచి ముగింపు పలికేందుకు ఇరుదేశాలతో అత్యున్నతస్థాయిలో చర్చలు జరుపుతున్నదన్నారు. భారత్ ఈసమ స్యకు శాశ్వత పరిష్కారంకోసం క్రమం తప్ప కుండా చర్చలు జరుపుతున్నట్లు దోవల్ చెప్పారు. రష్యా, ఉక్రెయిన్ రెండుదేశాలుకూడా సమస్యకు ముగింపు పలికితే భారత్‌కు అంతకుమించిన సం తోషం మరోటి లేదన్నారు.చర్చలు దౌత్య మార్గాల్లోనే సమస్యలుపరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. శాంతి స్థాపనకు ఇదే సరైన మార్గం అన్నారు. ఉక్రెయిన్‌పై రష్యా సైనికచర్య ప్రారంభించినప్పటి నుంచి సంక్షోభానికి ముగింపు పలికేందుకు భారత్ తనవంతుగా ఇరుదేశాల అధ్యక్షులతో సంప్రదింపులు జరుపుతోందన్నారు. ఈ ఏడాది మొదట్లో జపాన్‌లో జరిగిన జి7 దేశాల సదస్సులో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో ప్రధానిమోడీ సమావేశం అయ్యారు. సంక్షోభానికి ముగింపుపలికేందుకు భారత్ తనవంతు కృషిచేస్తుందని ఆయనకు మోడీ తెలిపారు. అంతకుముందు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో పలుమార్లు ప్రధానిమోడీ ఫోన్ సంభాషణలు జరిపారు. ఏదేశ పరిస్థితుల్లో అయినా ఆదేశ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతను భారత్‌గౌరవి స్తుందని, పరస్పర దౌత్యసంబంధాలతోనే సుస్థిర శాంతి స్థాపన సులువవుతుందని అన్నారు. 42 దేశాలప్రతినిధుల్లో అమెరికానుంచి ఎన్ఎస్ జాక్ సల్లివాన్, చైనా ప్రత్యేక రాయబారి యూరేసియన్ వ్యవహారాలదౌత్యవేత్త లీహుయికూడా హాజరయ్యారు.

# ఉత్తర కాశ్మీర్‌లో నియంత్రణ రేఖ వద్ద చొరబాటుయత్నం.. ఉగ్రవాది హతం

### ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం

**శ్రీనగర్/జమ్ము, ఆగస్టు 6:** ఉత్తర కాశ్మీర్‌లోని కుప్వారాలోని నియంత్రణ రేఖకు సమీపంలో ఆదివారం చొరబాటుదారుడిని భద్రతా దళాలు మట్టుబెట్టాయి. మరోవైపు.. శనివారం నుంచి భద్రతాదళాలు, ఉగ్రవాదులకు మధ్య కొనసాగుతున్న ఎదురుకాల్పుల్లో మృతిచెందిన ఓ ఉగ్రవాది మృతదేహాన్ని రాజౌరిలో స్వాధీనం చేసుకున్నారు. అమ్రోహి ప్రాంతంలోని నియంత్రణ రేఖ వద్ద చొరబాటుకు ఓ ఉ గ్రవాది యత్నాన్ని సైన్యం, కుప్వారా పోలీసులు ఉమ్మడిగా జరిపిన ఆపరేషన్‌లో వమ్ము చేశారని పోలీసు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. ఆ ప్రాంతం నుంచి ఆయుధాలు, మందుగుండుసామాగ్రి, నిషేధిత పదార్థాలు స్వాధీనం చేసుకున్నారని, గాలింపుచర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. శనివారం సిఆర్‌పిఎఫ్, పోలీసులు జరిపిన ఉమ ్మడి ఆపరేషన్‌లో రాజౌరి జిల్లాలోని పీర్‌పంజాల్ లోయలో ఓ ఉగ్రవాది మృతదేహాన్ని స్వాధీనం చేసుకోగా, గుంధా గ్రామంలో మరో ఉగ్రవాది తలదాచుకున్నట్లు భావిస్తున్నారు. ఉగ్రవాది మృతదేహాన్ని ఇంకా గుర్తించలేదని, కానీ ఎదురుకాల్పులు జరిగిన ప్రదేశంలో స్వాధీనం చేసుకున్న ఔషధాలు, బూట్లపై పాక్ దేవ గుర్తులు ఉన్నాయని, వీటి ఆధారంగా మృతుడు పాకిస్థాన్‌కు చెందిన వాడుగా తెలుస్తున్నది. అంతేకాకుండా.. అక్కడ లభ్యమైన రెయిన్‌కోట్లు, తినుభండారాలు గమనిస్తే అడవుల్లోని పరిస్థితులను తట్టుకొనేందుకు ఉద్దేశించినవిగా తెలుస్తున్నదని జమ్ము అదనపుడిజిపి ముకేశ్‌సింగ్ అన్నారు. ఈ ప్రాంతంలో ఇంకా గాలింపు చర్యలు






కొనసాగుతున్నాయని, మరో ఉగ్రవాది కూడా ఇక్కడ తలదాచుకొని ఉండవచ్చని, అతడికి చెందిన ఆయుధాలు, మందుగుండుసామగ్రి ఉన్న ఓ బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డిజిపి సింగ్ తెలిపారు. ఇప్పటివరకు ఎకె-47, రెండు పిస్టళ్లు, మందుగుండుసామగ్రి, తూటాలు, నగదు తదితరాలను స్వాధీనం చేసుకున్నారు. త్వరలో తాము గ్రామంలో తలదాచుకున్న రెండో ఉగ్రవాదిని కూడా పట్టుకుంటామని ఆయన అన్నారు. శనివారం రాజౌరి జిల్లాలోని గుంధా-ఖవాస్ గ్రామంలో ఉగ్రవాదుల కదలికలపై పోలీసులు అందిన సమాచారం మేరకు గాలింపు చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే వైమానికదళ హెలికాప్టర్‌లో ప్రత్యేక దళాలు, మానవరహిత వైమానిక వాహనాలు, పోలీసు జాగిలాలను రంగంలోకి దించారని జమ్ముకు చెందిన సైనిక అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ కల్నల్ సునీల్ బర్త్‌వాల్ తెలిపారు. కాల్పులు చోటుచేసుకున్న ప్రాంతం వద్ద వెళ్లరాదని స్థానికులకు పోలీసులు సూచించారు. గత మూడు రోజుల వ్యవధిలోనే జమ్మూకాశ్మీర్‌లో మూడు ప్రధాన ఉగ్రవాద వ్యతిరేక కార్య కలాపాలు చోటుచేసుకున్నాయని, ఈ సందర్భంగా జరిగిన సైన్యం, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు సైని కులు ప్రాణాలు కోల్పోగా ఇద్దరు ఉగ్రవాదులు మృతి చెందారు.

## ఇద్దరు మైనర్ల పట్ల యుపిలో ధాష్టీకం



**లక్నో,ఆగస్టు 6:** దొంగతనం చేసారన్న అనుమానంపై ఇద్దరు మైనర్లపట్ల అత్యంత దారుణంగా స్థానికులు వ్యవహరించిన సంఘ టన వైరల్ కావడంతో పోలీసులు రంగప్రవేశం చేసారు. వారితో మూత్రం తాగించడం తోపాటు ప్రైవేటు భాగాల్లో పచ్చి మిర్చిని రుద్ది మరీ చిత్రహింసలకు గురిచేసారు. అంతేకాకుండా వారికి ఏవో ఇంజెక్షన్లను కూడా ఇచ్చారు. రాష్ట్రంలోని సిద్ధార్థనగర్ జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన విడియోలు ఇపుడు వైరల్ వుతున్నాయి. బాధితులవయసు 10, 15 ఏళ్లు మాత్రమేనని తెలుస్తోంది. కొంతమంది వ్యక్తులు వారిని బెదిరిస్తూ తిడుతున్న సంఘటనలు విడియోలో రికార్డు అయ్యాయి. మూత్రం తాగకపోతే కొడ తామని బెదిరించారు. పౌల్ట్రీలో కోళ్లు, డబ్బు దొంగతనం చేసారని ఆరోపిస్తూ ఇద్ద రినీ పట్టుకుని నిందితులు కట్టేశారు. వారిచేతులు విరిచి ప్యాంటు కిందికి లాగి నేలపై పడుకోబెట్టారు. ఒక వ్యక్తి వారి ప్రైవేటుభాగంలోకి పచ్చిమిర్చిని చొప్పిం చాడు. బాధతో విలవిలాడుతున్నవారికి పసుపురంగులో ఉన్న ఒక ద్రావణాన్ని ఇంజెక్ట్ చేసారు. పత్రాబజార్ పోలీస్‌స్టేషన్‌పరిధిలోని కొంకటిచౌరాహా సమీపంలోని అర్షన్ చికెన్‌షాప్ సమీపంలో ఈనెల 4న ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తోంది. దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించామని, ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా అదనపు ఎస్‌పి సిద్ధార్థ వెల్లడించారు. నిందితులు యుజేర్,అ బ్దుల్, రఫుల్లా, షేర్ ఆలీ, మహ్మద్ అకీబ్, దీపక్‌లను అరెస్టుచేసామని వివరించారు. మిగిలిన వారికోసం గాలిస్తున్నట్లు తెలిపారు. వీరిలో ఒకరు పౌల్ట్రీని నిర్వహిస్తున్నట్లు పోలీ సులు వివరించారు. నిందితులపై పోక్సో చట్టంతోసహా వివిధ సెక్షన్లకింద కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వివరించారు.


# లెఫ్టినెంట్ గవర్నర్‌కు నేరుగా ఫైళ్లు పంపించిన సిఎస్: సిఎం ద్వారా రావాలని తిప్పి పంపించిన ఢిల్లీ ఎల్జీ సక్సేనా

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రజాప్రభుత్వాన్ని విస్మరించి ప్రభుత్వప్రధాన కార్యదర్శి నేరుగా ఫైళ్లను లెఫ్టినెంట్‌గవర్నర్‌కు పంపించడంపై ఆప్, లెఫ్టినెంట్ గవర్నర్లమధ్య మళ్లీ యుద్ధం మొదలయింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరేష్‌కుమార్ ఈమేరకు ఫైళ్లను నేరుగా ఎల్జీ వికె సక్సేనాకు పంపించడంపై ఆప్ ప్రతినిధులు ధ్వజమెత్తారు. ఈవిధానం సరైనది కాదని గవర్నర్ కార్యాలయం రాజ్ నివాస్ ప్రకటన విడుదల చేసింది. అంతేకాకుండా గవర్నర్ ప్రధాన కార్యదర్శిని తీవ్రంగా మందలించినట్లు తెలుస్తోంది. లోక్‌సభలో ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లు ఆమోదం పొందిన గంటల్లోనే ఆప్‌ప్రభుత్వం ఈవాదనను తెరపైకి తెచ్చింది. ప్రభుత్వప్రధాన కార్యదర్శి రాజ్యాంగ విధులను అతిక్రమించి వ్యవహరించారని, మేయర్ షెలీన లోబరాయ్ విజ్ఞప్తిమేరకు 2023 ఆసియా పసిఫిక్ నగరాల సదస్సుకు హాజర్యందుకు అనుమతులు కోరుతూ చేసిన విజ్ఞప్తి ఫైలును ముఖ్యమంత్రి ద్వారా కాకుండా నేరుగా పంపించారు. ఆస్ట్రేలియాలో మేయర్స్ ఫక్షరమ్ సదస్సులోను, 2023 ఆసియా పషిపికన్‌నగరాల సదస్సులోను పాల్గొనేందుకు షెల్లీఒబరాయ్ అనుమతులు కోరారు. అయితే ఈ ఫైలు పంపించిన విధానంపై లెఫ్టినెంట్ గవర్నర్ తీవ్రంగా సిఎస్‌ను మందలించినట్లు సమాచారం. సరైన విధానంలోనే ఫైలును తీసుకురావాలని ఆయన ఆదేశించారని, సంబంధితమంత్రిత్వశాఖ, ముఖ్యమంత్రి కార్యాలయంనుంచి మాత్రమే ఫైళ్లు రావాలని ఆదేశించారు.తదనంతరంరాజ్‌నివాస్‌నుంచి విడుదలయిన ప్రకటనలో సీఎస్‌ను మందలించినట్లు, నిబంధనలు అతిక్రమించినట్లు ఆప్‌నేతలు చేస్తున్న వాదనలు సరైనవి కావని వ్యక్తం చేసింది. ఆప్ ప్రభుత్వ వివరాల ప్రకారం మేయర్ల సదస్సు ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో అక్టోబరు 11నుంచి 13వరకూ జరుగుతోంది. ఇందుకోసం హాజరయ్యేందుకు ఎంసిడి కమిషనర్ జూన్ 15వ తేదీనే ఈ ఫైలును పట్టణాభివృద్ధి కార్యదర్శి సంజయ్‌గోయల్‌కు పంపిస్తే వాటిని ప్రధాన కార్యదర్శికి పంపించారు. అయితేప్రధాన కార్యదర్శి మాత్రం నిబంధనలు బైపాస్ చేసి ఫైలును నేరుగా ఎల్జీ కార్యాలయానికి పంపించారు. ముందు ఈఫైలును అర్బన్ మంత్రి సౌరభ్ భరద్వాజ్‌శాఖకు పంపించాలి. అన్నిఫైళ్లను ముందు ఎన్నికైన ప్రభుత్వానికి పంపించి ఆపైనే గవర్నర్‌కు వెళ్లాల్సి ఉంది. అయితే సిఎస్ నేరుగా గవర్నర్‌కు పంపించడంపై ఆప్‌ప్రభుత్వం మండిపడింది. ఈఫైలును వెనక్కిపంపించిన సక్సేనా సిఎంపరిశీలన తర్వాతనే తనవద్దకు రావాలని ఆదేశించింది. గతంలో అనేక కీలక అంశాల్లో ఎల్జీ సక్సేనా ముఖ్యమంత్రిని లూప్‌లైన్‌లోనే ఉంచారు. దీనితో ప్రభుత్వం మండిపడింది. తాజా పరిణామాలపై రాజ్‌నివాస్ ప్రత్యేక ప్రకటనచేస్తూ గవర్నర్ మందలించారని, ఖండించారని ఎక్కడా చెప్పలేదని, ఎక్కడా మౌఖికంగా కానీ,లిఖి తపూర్వకంగా కానీ జరగలేదని రాజ్‌నివాస్ ప్రకటించింది.



# సాహిత్యం.. ఉద్యమం గద్దర్ ఊపిరి

డాక్టర్ విజయకుమార్ ఘంటా/విజయవాడ



అభ్యుదయ, విప్లవ, ప్రజాతంత్ర సాహిత్యాన్ని మానవీయ కోణం ఆవిష్కరించిన ప్రజాకవి, గాయకుడు గద్దర్ అనలేదే విశిష్టకారు. సామాజికంశాలపై అత్యంత లోతైన అధ్యయనం, జనపదం మీద అంతులేని అవగాహనతో గాయకునిగా ప్రజాకవిగా ఎదిగిన వాడు గద్దర్.తెలంగాణ సాయుధపోరాటానికి ఆయన పాట ఊపిరి. తెలుగునాట రాజకీయచైతన్య గీతాలన్ని గద్దర్ పాటలను అనుసరించి రాసినవే! పాటతో ఆకలిలేని వ్యవస్థ కోసం పోరాడిన మహాయోధుడు. విప్లవ ప్రజాస్వామిక ఉద్యమాల్లో ఒక పక్క సాంస్కృతిక ఉద్యమాలను నిర్వహిస్తునే సాయుధ పోరాటానికి మద్దతుగా నిలిచినవాడాయన.గద్దర్ 1969లో తెలంగాణా విముక్తి కోసం జరిగిన పోరులో ఓ యువక ఉత్తుంగగా ఎగిసిపడినా, 2000లు నాటికి బలీయంగా మారిన తెలంగాణా ఉద్యమం లక్ష్యాన్ని సాధించడానికి వీలుగా వెన్నుముకగా నిలిచిన సాంస్కృతిక ఉద్యమానికి గద్దర్ సారథి.ఒక దశలో సామూహికంగా,మరో దశలో తెలంగాణ విముక్త పోరాటంలో ఆయన నిర్వహించిన పాత్ర మరువలేనిది.జనపద గీతాలను విప్లవ గీతాలుగా మలిచే క్రమంలో తెలంగాణా మాండలికంలోని లేని కొత్త పదాలను ఉత్తేజితం చేసే ఆయన చేసిన ప్రయోగాలు మరువలేనివి. తెలుగు తల్లికి దోసిలలో ఎన్ని సొగసైన పదాలను గద్దర్ నిలిపాడు. గద్దర్ నడిచే యుద్ధ యోధునిగా..సమస్యలను ఎక్స్ రే కళ్లతో శోధించి పట్టే సాహిత్య విశ్లేషకునిగా ఆవిర్భవించిన వారు....ఎప్పుడెప్పుడే అక్షరాన్ని మండించే సినిమాలకు లాంటి కథలను అంతర్జాతీయవాదులు గురించి అవగాహన ఉన్నవాడు,.గద్దర్ సాయుధ పోరాటాన్ని నమ్మిరాజకీయం చేస్తున్న దశలోనే తన పాటతో భద్రాది రామన్నను తన పాటతో ప్రశ్నించాడు. అన్నమయ్య మాదిరిగా ఆ సందర్భంలో భక్తి సాహిత్యంతో సంస్కరణ తీసుకుని వస్తున్నారా? అన్నించే విధంగా ఆయన సాహిత్యం సాగేది.గోదావరి నది తీరప్రాంతాల్లోని ఆదివాసి జన సమస్యలపై ఆయన పాటల పోరు హోరుగా సాగింది.అణగారిన ప్రజల రాజ్యాధికారం సాయుధపోరాటం ద్వారానే అని నమ్మిన గద్దర్ కాలానుగుణంగా ప్రజాజీవితంలో చోటు చేసుకుంటున్న సమస్యల గమనించి,వాటిని పరిష్కరించడానికి బాబా సాహెబ్ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, ప్రజాస్వామ్య పంథా కార్యాచరణలోకి దిగారు.పీపుల్స్ వార్,మావోయిస్టు పార్టీ,తెలంగాణ విముక్త పోరాటంలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారు.ఆయన ప్రసంగాలు,పాటలతో కోట్లాది మందిని ఉత్తేజపరిచారు. అప్పట్లో తుపాకీ చేతపట్టి ఉద్యమాలు చేసిన గద్దర్ ప్రజాస్వామంలో రాజ్యాధికారాన్ని పొందడానికి ఓటు సరికాదని దాదాపు 50ఏళ్ళు నినదించిన గద్దర్ పంథా మార్చుకున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాన్నే చేపట్టారు.ఈ క్రమంలోనే గత ఎన్నికల్లో తొలిసారి ఓటేసిన గద్దర్ చివరికి గద్దర్ ప్రజాపార్టీని స్థాపించారు.రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు.మోడీ ప్రభుత్వ విధానాలను ఖండించారు. ప్రొఫెసర్ కుమార్తె స్మృతితో కలిసి పనిచేసారు.పాటే సమాజంలో అన్ని వర్గాలను మేలుకొలిపేది పాట,పాటను సామాన్యుల చెంతకు చేర్చి.వారి నాలుకలపై నర్తింపచేసిన ఘనత గద్దర్ది. ..గద్దర్తో విన్నూత శైలి,తెలంగాణ పల్లెతలను దుస్తుల్లో ధరించి,కర్రతో ఎర్రజెండా చేతపట్టి ఆయన తన్మయంలో నర్తిస్తూ పాడుతుంటే, తాను ఎవ్వరిని ఉద్దేశించి పాటపాడారో ఆ పెత్తందారులు జడుసుకొనేదమే కాదు.ఆ పాటల్లో లీనమై నర్తించే వారు. పాట ఆ పాట అని ప్రత్యేకించి వివరించలేని రీతిలో ఆయన పాటలు ఉండేవి.ని అమ్మ తెలంగాణమా ఆకలి కేకలగానమా- అంటూ ఆయన పాట ఆరంభిస్తే తెలంగణ జనం నెత్తుర మరిగేలా నినదించేది.గద్దర్ పాటలు చాలా ఉన్నాయి.అన్నింటిలో మానవీయ విలువలున్నాయి..ఆకలికి ఆయన రామనుజున్ని కీర్తిస్తూ రాసిన పాటలోను సామాజిక ఉంది.ఆయన రచించిన పాట సినిమాల్లో సెట్టుకింద లప్పమ్మమే పాటలో తన తల్లిదండ్రులు బాధలను ఆయన పాడిగా మలిచారు.పాట రాసింది వంగపండు అయినప్పటికి "యంత్రమెట్టా" ఆయన నోట విశేష ప్రచారం పొందింది.మా భూమిలో బండెనక బండి కట్టిపాట అనుమ్మాంగా ప్రాచుర్యం పొందింది. ఒరేయ్ రిక్షా అన్న చెల్లెళ్ళ అనుబంధాన్ని వివరిస్తూ ఆయన "నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మ" అంటే గుండె ద్రవించాయి. గద్దర్ ఇక లేడు,కానీ ఆయన సృష్టించిన చైతన్యగీతం అజరామరం.

# పుంగనూరు అల్లర్ల బాధ్యులుగా 120 మంది

## ఐదు కేసులు నమోదు, నిందితులకోసం ఆరు టీంలు ఏర్పాటు

## పార్టీ ఇన్చార్జి చల్లా కూడా ఏ1?, అదుపులో 61 మంది





పుంగనూరు అల్లర్లకు కారణమైన 61 మందిని అరెస్టుచేసిచూపుతున్న పోలీసులు, మీడియాతో మాట్లాడుతున్న డిఎస్పీసుధాకర్రెడ్డి, ఎఎస్పీశ్రీలక్ష్మీ,సిఐ అశోక్ తదితరులు

**పుంగనూరు,చిత్తూరుజిల్లా,ఆగస్టు 6,ప్రభాతవార్త:** పుంగనూరులో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రోడ్షో సందర్భంగా బందోబస్తుకు వచ్చిన పోలీసులపై రాళ్ళతో చేసిన దాడులలో యాభైమంది పోలీసులు గాయపడగా,వారిలో 13 మంది పోలీసుల తీవ్రగాయాల పాలైన సంఘటనలో బాధ్యులను జిల్లాపోలీసులు గుర్తించారు. దాడులు జరిగిన సందర్భంగా తీసిన వివిధ వీడియోలను పరిశీలించిన నిపుణులు, పోలీసులు 120 మందిని గుర్తించినట్లు వెల్లడౌతోంది. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రోడ్ షోలో పుంగనూరు పట్టణంలో కాకుండా బైపాస్ రోడ్డులో వెళ్ళేందుకు మాత్రమే అనుమతి లభించింది. ఈక్రమంలో ఆయన రావడంతో పాటూ పట్టణ పొలిమేరల్లోని భీమగానిపల్లి వద్ద తన వాహనంపైనుంచే ప్రజలనుద్దేశించి ప్రసగించారు. దీంతోపాటూ ఆయన ఉద్రేకంగా మాట్లాడడంతో అక్కడి తెలుగుదేశం కార్యకర్తలు వెంటనే స్పందించారు.ఇంతలో హఠాత్తుగా పోలీసులపై పెద్దపెద్ద రాళ్ళతో దాడులకు పాల్పడ్డారు. రెండు వాహనాలకు నిప్పంటించారు. ఈసంఘటనలన్నింటిని వీడియోలలో గమనించి,దాడులకు ప్రేరేపించిన వారిని,పాల్పడినవారిని స్పష్టంగా పోలీసులు గురించినట్లు వెల్లడౌతోంది. ఇందులో పుంగనూరు, చౌడేపల్లి,సోమల,ప్రాంతాల నుంచి వచ్చిన దేశం కార్యకర్తలే కాకుండా పులివెందుల, కడప, రాయచోటి, బెంగళూరు ప్రాంతాలకు చెందిన వారు కూడా ఉన్నట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. అయితే, పట్టణంలో ప్రవేశం వద్దని చంద్రబాబే బైపాస్లో వెళ్ళడానికి అనుమతి తీసుకుని ఉండగా, పటణంలోనికి ఎందుకు అనుమతించబోరనని గొడవ చేసిన తెలుగుదేశం నాయకుల వల్లనే ఇంత అల్లర్లు జరిగాయని తెలుస్తోంది. జిల్లా ఎస్పీ రిషాంత్రెడ్డి అధ్వర్యంలో పలమనేరు డిఎస్పీ సుధాకర్రెడ్డి, చిత్తూరు ఎస్ఇబి ఏఎస్పీ శ్రీలక్ష్మీల నేతృత్వంలో ఏర్పడిన ఆరు విభాగాలు మొత్తం 61 మంది నిందితులను అదుపులోనికి తీసుకున్నారు. వారిలో ప్రధాన నిందితుడు, చల్లాబాబు వ్యక్తిగత కార్యదర్శి గోవర్ధన్రెడ్డి అనే వ్యక్తిని విచారించగా, 4వ తేదీ చంద్రబాబు పర్యటనలో అల్లర్లకు 2వతేదీ రొంపిచర్లలోని పార్టీ కన్వీనర్ చల్లాబాబు ఇంటిలోనే పథకం ప్లాన్చేసినట్లు వెల్లడించారని పోలీసులు తెలిపారు. ఇందులో భాగంగా చంద్రబాబు నాయుడును పట్టణంలోనికి అనుమతించకపోతే రాళ్ళు, బాటిళ్ళు దాడులు చేస్తే, పోలీసులు కాల్పులు చేస్తారని,కాల్పులలో ఒకరిద్దరు కార్యకర్తలు చనిపోతే సంఘటన తీవ్రతరమై పుంగనూరు పార్టీ ఇన్చార్జి చల్లాబాబు పేరు రాష్ట్రవ్యాప్తంగా మారుమ్రోగిపోతుందని, దీని వల్ల ఆయనకు, పార్టీకు ఇమేజ్వస్తుందని ప్లాన్ జరిగినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

అయితే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్రిక త్తను కలిగించడంతో పాటూ పోలీసులపై తెలు గుదేశం నాయకులు,కార్యకర్తలు చేసినదాడి రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. విధులు నిర్వర్తించడానికి వచ్చిన వారిపై వ్యూహం ప్రకారం తెలుగుదేశం వారు చేసిన దాడులు పథకం బట్టబయలు కావడంతో ఏ1గా పోలీసు రికార్డులలోకి ఎక్కిన ఇన్చార్జి చల్లాబాబు,ఆయన కుటుంబీకుల ఆచూకి కోసం వెదుకులాట ప్రారంభమైంది.

# ఎస్పీ రిషాంత్రెడ్డి ఉద్యోగానికి రాజీనామా చేయాలి

## బిసివై అధ్యక్షుడు రామచంద్రయాదవ్



: మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిసివై అధ్యక్షుడు రామచంద్రయాదవ్

**పుంగనూరు,ఆగస్టు 6 ప్రభాతవార్త :** జిల్లా పోలీసు ఎస్పీ రిషాంత్రెడ్డి తన ఉద్యోగాన్ని రాజకీయలబ్ధికోసమే అంకితం చేశారని, ఆయన తన ఉద్యోగానికి రాజీనామాచేసి వైకాపాకు సేవలు చేయాలని బిసివై అధ్యక్షుడు రామచంద్రయాదవ్ సూచించారు. ఆదివారం ఉదయం ఆయన పట్టణంలోని తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు రోడ్షో సందర్భంగా జరిగిన దారుణాలకు జిల్లా ఎస్పీరిషాంత్రెడ్డి ప్రధాన కారణమన్నారు. జిల్లాలో నేరాలను అదుపుచేయలేకపోగా ఆయన రాజకీయాలలో తలదూర్చి అధికార పార్టీకు అనుగుణంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో చోరీలు, గంజాయి,ఎర్రచందనం సమస్యలు అధికంగా ఉన్నప్పటికి వాటిని గురించి ఎస్పీ ఏనాడూ చర్యలు తీసుకోలేదన్నారు. తాను విజయవాడ సభముగించుకుని వస్తుంటే,తిరుపతి ఎస్పీ,చిత్తూరు ఎస్పీలు తమకు అడుగడుగునా తీవ్ర అవరోధాలు కల్పించారన్నారు. చంద్రబాబు రోడ్షో వద్ద చెలరేగిన అల్లర్లు కారణంగా పోలీసు సిబ్బంది కూడా గాయాలపాలయ్యారన్నారు. పోలీసు సిబ్బంది, అధికారులను కూడా ఎస్పీ రిషాంత్రెడ్డి, పెద్దిరెడ్డికి రాజకీయలబ్ది చేకూర్చడానికి ఉపయోగించుకున్నారన్నారు. ఎస్పీ నైతిక విలువకు తలొగ్గి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో చనకంటి సాంబమూర్తి, ఆర్. హరినాథరెడ్డి, అనిల్యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పి కాలువలోకి దూసుకుపోయిన కారు

## ముగ్గురు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి, ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డ మరో ముగ్గురు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ఆగష్టు 6, ప్రభాతవార్త:** కోరుకొండ మండలం బూరుగుపూడి అయ్యన్నగళ్ళ సమీపంలో ఉన్న బ్రిడ్జి నుండి కాలువలోకి ఓ కారు దూసుకు వెళ్లింది. ఈ ఘటనలో అందులో ప్రయాణిస్తున్న ఆరుగురు విద్యార్థులు గల్లంతయ్యారని కోరుకొండ సబ్ ఇన్స్పెక్టర్ కట్టా శారదా సతీష్ తెలిపారు. వారిలో ముగ్గురు విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకు వచ్చామని, వారిని అంబులెన్స్ సహాయంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని స్థానిక ఎస్సై కట్టా శారదా సతీష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ఏలూరు శ్రీరామచంద్ర ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులు ఏజన్సీ ప్రాంతమైన మారేడుమిల్లి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఏలూరు వెళ్తుండగా కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామ సమీపంలో ఉన్న అయ్యన్న గళ్ళ బ్రిడ్జి వద్ద అదుపుతప్పి కాలువలోకి కారు దూసుకుపోయిందని, ఈ ఘటన శనివారం రాత్రి 11.30 నిమిషాల ప్రాంతంలో జరిగినట్లు వివరించారు. మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు చేయగా ముగ్గురిలో ఉదయకిరణ్ అనే విద్యార్థి మృతదేహం తొలుత లభ్యమైందన్నారు.మరో ఇద్దరు విద్యార్థుల గుర్తింపు కోసం గాలింపు చర్యలు చేస్తుండగా టి.హేమంత్, హర్షవర్ధన్ల మృతదేహాలు కూడా బయటకు వెలికి తీసినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం పంపించడం జరిగిందన్నారు. నీట మునిగిన ఎపి39హెచ్ఆర్0907 నెంబర్ గల బెలినోకారును క్రైన్ సహాయంతో బయటకు తీసుకువచ్చామన్నారు. ఈ సహాయక చర్యల్లో పాల్గొన్న సిబ్బందికి గజ ఈతగాళ్ళకి ఎస్సై కృతజ్ఞతలు తెలిపారు.

# వాలీబాల్ కేరాఫ్ పుంగనూరు పేరు స్థిరపడాలి

## విశ్రాంత డిఎస్పీ సుకుమార్బాబు



పుంగనూరులో వాలీబాల్ పోటీల ప్రారంభం సందర్భంగా ప్రసంగిస్తున్న సుకుమార్బాబు

**పుంగనూరు,ఆగస్టు 6 ప్రభాతవార్త :** దశాబ్దాలుగా వాలీబాల్ రంగంలో పేరుప్రఖ్యాతి చెందిందని,పుంగనూరు నుంచి జాతీయ స్థాయి పోటీలకు పాల్గొన్న క్రీడాకారులెందరో నేటి తరాలకు ఆదర్శమని విశ్రాంత డిఎస్పీ,మాజీ జాతీయవాలీబాల్ క్రీడాకారుడు కనుమకుంట సుకుమార్బాబు అన్నారు.పట్టణంలో రెండురోజుల పాటూ జరిగే జిల్లాస్థాయి వాలీబాల్పోటీల ప్రారంభంలో ఆయన ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో 1950 ప్రాంతాలలోనే వాలీబాల్ ఆటపట్ల యువకులు ఆకర్షితులయ్యారన్నారు. దేశస్థాయిలో నిష్ణాతులైన ఎందరో కోచ్లు ఇక్కడి యువకులకు స్ఫూర్తిని, తర్ఫీదును ఇచ్చారన్నారు. కోచ్ నటరాజ్వంటి వ్యక్తుల ఆదర్శంతో వాలీబాల్ క్రీడలో జాతీయస్థాయిలో ఎందరో రాణించారన్నారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల ఔత్సాహికులకు ప్రగతిదాత ఫౌండేషన్ తరఫున ఉచితంగా వాలీబాల్ శిబిరాలను ఏర్పాటుచేస్తామన్నారు.మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషా మాట్లాడుతూ ఎంపి మిధున్రెడ్డి యువసేన అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈపోటీలకు జిల్లావ్యాప్తంగా విశేషస్పందన లభించిందన్నారు. పుంగనూరులో వాలీబాల్,కబడ్డీ క్రీడల కోసం క్రీడాకారుల కోరికమేరకు ప్రత్యేక సదుపాయాల కల్పనకు మంత్రి,ఎంపిలను కోరుతామన్నారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి,ఫకృద్దీన్షరీఫ్, ఆర్టీసి మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు జయరామిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు భరత్ భూషణ్లు ప్రసంగించారు.

# గ్రామ సర్పంచ్లకు మద్దతుగా బిజెపి సమర శంఖారావం



బిజెపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఎన్టిఆర్ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్, పార్టీ నాయకులు

**జగ్గయ్యపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామసర్పంచ్లకు మద్దతుగా రాష్ట్ర బిజెపి ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 10వ తేదీన విజయవాడలో నిర్వహించ తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చెయ్యాలని కోరుతూ ఆదివారం ఎన్టిఆర్జిల్లా జగ్గయ్యపేటలో బిజెపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ కన్వీనర్ మన్నె శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా ఎన్టిఆర్ జిల్లా అధ్యక్షులు బబ్బూరి శ్రీరామ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కొడాలి అపర్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు కెవిస్ అరుముగం, బి వెంకట్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోలి రాఘవ, స్థానిక నాయకులు పచ్చిపాల నాగేశ్వరరావు, కాకాని వెంకటేశ్వరరావు, చేపూరి వెంకటాచారి, కల్లూరి శ్రీవాణి, కొడాలి మల్లిఖార్జునరావు, అన్నెపాగ శ్రీకాంత్, ధరణికోట వెంకటరమణ, వి రాజారామకృష్ణవర్మ, సుబ్బరాజు, కొప్పు లక్ష్మి, మేడూరి వెంకటేశ్వరరావు, పెనుగొండ రామకృష్ణ, పొన్నా ప్రభాకర్, మన్నెం మురళి, నెమలి నరేష్, పాపినేని శ్రీనివాసరావు, వీరబాబు, వేదా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాలతో మహాధర్నాను విజయవంతం చేసేందుకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఈనెల 10వ తేదీన విజయవాడకు తరలిరావాలని పిలుపునిచ్చారు.



# టిటిడి ట్రస్టులకు తిరుమల వాసుల విరాళం

**తిరుమల.ఆగస్టు 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు చెందిన సూరా నరహరి, కుసుమ దంపతులు టిటిడి ట్రస్టులకు తమవంతు విరాళాలందించారు. టిటిడి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పలు ట్రస్టులలో ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్కు 1లక్షరూపాయలు,చిన్నపిల్లల హృదయాలయంకు ఒకలక్ష రూపాయలు విరాళాలను ఆదివారం ఉదయం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఇఒ స్థానికులైన దంపతులను అభినందించారు.

# టిటిడి నూతన ఛైర్మన్ భూమనకు అధికారుల బృందం అభినందనలు

**తిరుమల,ఆగస్టు 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ధర్మకర్తలమండలి నూతన ఛైర్మన్గా నియమితులైన తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్రెడ్డిని ఆదివారం ఉదయం టిటిడి అదికారుల బృంద కలిసింది. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, న్యాయాధికారి జస్టిస్ వీరాజు, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు భూమన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. భక్తుల సేవకు అందరం కలసికట్టుగా పనిచేద్దామని, రాజీలేని ధోరణితో సేవలం దిద్దామని భూమన అధికారులకు సూచించారు.



# కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరించడంపట్ల సిఎంకు కృతజ్ఞతలు



**విజయవాడ, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ అవుట్ సోర్సింగ్ సర్వీస్ (ఏపిసిఓఎస్' ) కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి మా ఉద్యోగుల నుంచి అభినందలు, కృతజ్ఞతలు తెలియచేస్తూ, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చేయవలసినదిగా కోరగా, అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం ఆనందదాయకమని అన్నారు. ఆ క్రమంలో అన్ని జిల్లాల రెవెన్యూ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లతో పాటు ఏపి రెవెన్యూ జెఎసి ఛైర్మన్ వివిస్ దివాకర్ ముఖ్య అతిధిగా హాజరైన ఈ కార్యక్రమం అనంతరం ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఛైర్మన్ కాకర్ల వెంకట రామిరెడ్డి మరియు రాష్ట్ర అధ్యక్షులు జ్యోతుల సూరిబాబును సన్మానించారు.

# భూగర్భ విద్యుత్కేబుల్ పనులు పూర్తి: రూ.15కోట్లతో పనులు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి టెంపుల్ టౌన్లో స్వామి అమ్మవార్లు విహరించే నాలుగుమాడావీధుల్లో విద్యుత్ వైర్లు, స్థంభాలు అడ్డం ఉండరాదనే మహోన్నత లక్ష్యంతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రతిపాదించిన భూగర్భ విద్యుత్ కేబుల్ పనులు పూర్తి అయ్యాయి. రూ.15కోట్లతో ఎస్పిడిసిఎల్ పనులు చేపట్టి కేబుల్పనులు పూర్తి చేసారు. ఇక విద్యుత్దీపాల ఏర్పాటు అవస్యంగా మారింది. శ్రీకాళహస్తి శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి 2019లో గెలిచిన తరువాత శివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన రథోత్సవంలో విద్యుత్ లైన్లు అడ్డంకిగామారటంతో ఇక్కడ అండర్ గ్రౌండ్ కేబుల్ను ఏర్పాటు చేయాల్సి ఉందని గ్రహించి ప్రకటించారు.కేబుల్పనుల వరకు రూ.15కోట్లను విద్యుత్శాఖ భరించారు. అయితే బట్టర్ప్లై లైట్లను దేవస్థానం ఏర్పాటు చేయాలని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి నిర్ణయించారు.

**భూగర్భ పనులు పూర్తి:** గత ఏడాది శివరాత్రి సమీక్ష సమయానికే భూగర్భ విద్యుత్ కేబుల్ పనులు చేపట్టి మూడు నెలలు దాటింది. శివరాత్రి లోపల పూర్తి చేయాలని ఎంఎల్ఏ కోరారు.కానీ సాధ్యం కాదని స్పష్టం చేసారు.దాంతో శివరాత్రి పూర్తి అయిన వెంటనే చేపట్ట పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ మేరకు కాంట్రాక్టర్ పనులను చేపట్టి పూర్తిచేసారు.ఇంకా నాలుగు మాడావీదుల్లో విద్యుత్ స్థంభాలను తొలగించాల్సి ఉంది.ఈ పనులు చేయాలంటే వీధి లైట్లు ఏర్పాటు చేయాలి.ఆ పనులను దేవస్థానం చేపట్టాలి. కానీ వారు స్పందించటం లేదు.

**విద్యుత్ స్థంభాల్లేని పట్టణం:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాన్ని విద్యుత్ స్థంభాల్లేని పట్టణంగా తీర్చి దిద్దాలన్నది శాసనసభ్యుడు బియ్యపుమ ధుసూధనరెడ్డి లక్ష్యం.ఈ మేరకు విద్యుత్ శాఖ అధికారుల వెంటబడి రూ.15కోట్లతో అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు చేయించారు.ఈ పనులనూ విజయ్ ఎలక్ట్రికల్స్' సంస్థకు అప్పగించారు.వారు పనులు పూర్తి చేసారు. ప్యాచ్ వర్కులు చేయాల్సి ఉంది, నాలుగుమాడావీధుల్లో 1.5కిలో మీటర్ల కేబుల్ను ఏర్పాటు చేసారు. నాలుగుమాడావీధులతో పాటు పిట్టల వారి సందు, ప్రసన్న వరదరాజస్వామి ఆలయం వీధి,కొండమిట్టలో తొండమ్లేని వినాయక ఆలయం వరకు పనులు చేసారు.ఈ పరిధిలో సింగల్ఫేస్ కనెక్షన్లు సుమారు 1000 ఉన్నాయి. 3ఫేస్ కనెక్షన్లు 150 ఉన్నాయి. ఇందుకు గాను 350 కెవిఏ ట్రాన్స్ఫార్మర్లు 10, 500 కెవిఏ ట్రాన్స్ఫార్మర్లు 3 ఏర్పాటు చేసారు.ఆర్ఎంయు బాక్సులు 8 ఏర్పాటు చేసారు.ఇందుకు పిల్లర్లు 105 ఏర్పాటు చేసారు.ఇలా పనులు చక చకా చేసి అండర్ గ్రౌండ్కేబుల్కు కనెక్షన్లు ఇచ్చారు. టెస్టింగ్చేసారు.

**విద్యుత్ పోల్స్ను తొలగించాల్సి ఉంది:** శ్రీకాళహస్తి నాలుగుమాడావీదుల్లో విద్యుత్ అండర్ గ్రౌండ్ కేబుల్పనులను కాంట్రాక్టర్ దాదాపు పూర్తి చేసారు. టెండర్లో కేబుల్తోపాటు విద్యుత్ స్థంభాలను తొలగించాల్సి ఉంది.అయితే విద్యుత్ స్థంభాలను తొలగించాలంటే మున్సిపాలిటి ముందుకు రావాలి.కాంట్రాక్టర్ ఇప్పటికే ఆలస్యం అయ్యిందని ఇక్కడ కూలీలను భరించాల్సి ఉందన్నారు.దాంతో తొందరపడుతున్నారు.విద్యుత్ స్థంభాలు తొలగించాలంటే వీధి లైట్లు కనెక్షన్లు వీటికే ఉన్నాయి. కాబట్టి తొలగించేస్తే పట్టణం అంధకారంగా మారుతుందని విద్యుత్ అధికారులు ఆలోచిస్తున్నారు.

**ఇంజనీర్కు అభినందనలు:** శ్రీకాళహస్తిలో కేబుల్పనులను చేయటానికి విద్యుత్శాఖ ఉన్నతాధికారులు తిరుపతి నుంచి ఎఇఇ నాగరాజును డెప్యూట్ చేసారు. ఆయన రేయింబవళ్లు కాంట్రాక్టర్ను వెంట ఉండి ఎవ్వరికి ఇబ్బంది లేకుండా పనులు చేయించారు.ఈ సందర్భంగా కొన్ని ప్రభుత్వ సంస్తలు సహాకరించకపోయినా వారిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగించి పనులు పూర్తి చేయించారు.ఇందుకు నాగరాజును పట్టణ వ్యాపారులు అభినందించారు.



శ్రీకాళహస్తిలో ఆర్ఎంయు బాక్సుల దృశ్యం

# సిఎం కార్యాలయంలో డేటాకు భద్రత లేదు

## ప్రజల డేటాను చోరీ చేస్తున్న ప్రభుత్వం

## జనసేన ప్రభంజనాన్ని ఎవరూ అడ్డుకోలేరు

## గుంటూరు శివారు లాలుపురంలో జనసేన కార్యాలయం ప్రారంభంలో జెఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

**అమరావతి. ఆగస్టు 6, ప్రభాతవార్త ప్రతినిధి:** సాక్షాత్తూ సిఎం కార్యాయంలో డిజిటల్ సిగ్నేచర్ ఫోర్జరీ చేస్తే దిక్కే లేదని, సిఎం కార్యాలయంలో ఉన్న డేటాకే రక్షణ లేకుండా లేకపోతే, సామాన్యుడి కుటుంబాల డేటాకు భద్రత ఎక్కడ ఉంటుందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఇన్చార్జి నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు.. ఈ ప్రభుత్వం ప్రజల డేటాను చోరీ చేస్తోందని అన్నారు. ప్రజల వివరాలు తెలుసుకుని హైదరాబాద్లో ఉన్న ఓ సంస్థకు ఇచ్చేస్తున్నారని తెలిపారు.. రాష్ట్రంలో ఏ గ్రామానికి రోడ్డు వేయాలో కూడ ఆ సంస్థే నిర్ణయిస్తోందని అన్నారు. బటన్లతో ఈ ముఖ్యమంత్రి ఎవరి జీవితాలు బాగు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.. ఆదివారం గుంటూరు శివారు లాలుపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'జనసేన' పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వహించిన సభలో నాదెండ్ల మాట్లా డారు.. వలంటీర్ల గురించి మాట్లాడితే ఈ ప్రభుత్వం ఉలిక్కిపడుతోందని అన్నారు. మాట్లాడితే 360 డిగ్రీల డేటా ఫైలింగ్ అని చెబుతున్నారని అన్నారు.. గతంలో ప్రభుత్వాలు ఫించన్లు ఇవ్వలేదా? పథకాలు ప్రజలకు అందలేదా? అని అన్నారు. ఏ నాయకుడి దగ్గరకు వెళ్లి చెప్పుకున్నా లబ్దిదారులకు పథకాలు అందేవని అన్నారు. ఇపుడు ఈ డేటా మొత్తం సేకరించి ఎవరి చేతుల్లో పెడు తున్నారని ప్రశ్నించారు. మాట్లాడితే పేటిఎం బ్యాచ్తో సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని అన్నారు. మీరు ఏం చేసినా జనసేన పార్టీ సామాన్యుడి కోసం స్పందిస్తూనే ఉంటుందన్నారు. జనసేన కచ్చితంగా విలువలతో కూడిన రాజకీయాలు చేస్తుందన్నారు. జనసేన పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం మాట ఇవ్వదు అని అన్నారు. ఇచ్చాక పార్టీ కట్టుబడి నిలబడుతుందన్నారు. ఆదివారం మల్లపల్లి రైతులకు ఇచ్చిన మాట కోసం వారికి న్యాయం చేయాలన్న ఉద్దేశ్యంతో ఆ ప్రాంతానికి వెళ్లి పవన్ కల్యాణ్ భరోసాఇచ్చారన్నారు. ప్రజా సమస్యలపరిష్కారం కోసం జనసేన అద్భుతంగానిలబడుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభంజనం సృష్టిస్తోందని అన్నారు.

**ఏటుకూరు వద్ద నాదెండ్లకు ఘనస్వాగతం**

ప్రత్తిపాడు నియోజకవర్గ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన నాదెండ్ల మనోహర్కు ఏటూకూరు వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.. జనసేన నాయకులు,కార్యకర్తలు బైకులు , కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు..అడుగడుగునా పూల వర్షం కురిపించి, జేజేలు పలికారు.. అంతకు ముందు ఏటుకూరు రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



జనసేన నాయకులు, కార్యకర్తలతో నాదెండ్ల మనోహర్

# రాష్ట్రాన్ని కాపాడుకుందాం..

≫ ప్రజల జీవితాల్లో మార్పులు వస్తాయని, దానికి అనుగుణంగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని చంద్రబాబునాయుడన్నారు. 2014 తరువాత నదీజలాల సక్రమ, సమగ్ర వినియోగంపై ఒక విధానం సిద్ధం చేశామని చంద్రబాబు అన్నారు. ఏ రాష్ట్రానికి లేని విధంగా సాగునీటి వనరుల లభ్యత మన రాష్ట్రానికి ఉందని, వీటిని సక్రమంగా వినియోగించుకుంటే వ్యవసాయ రంగంలో దేశంలోనే మన రాష్ట్రంలో నంబర్ వన్ స్థానంలో ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రధాన ఐదు నదుల అనుసంధానంతో నీటి కరవు అనేది ఉండదన్నారు. తెలుగుగంగ, హంద్రినీవా, గాలేరు నగరి ప్రాజెక్టులు చేపట్టిందే నందమూరి తారక రామారావన్నారు. తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా ఓపెన్ కెనాల్ ద్వారా నీరు ఇవ్వాలని ప్రారంభించి పూర్తిచేసి, దాంతోపాటు సోమశిల కెపాసిటీని పెంచి దానిని ప్రారంభించిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందన్నారు. దీనివల్ల నెల్లూరు జిల్లాకు నేడు లబ్ధి జరుగుతుందన్నారు. పోలవరం పూర్తి చేయడానికి సమయం పడుతోందని, పట్టిసీమ లిఫ్ట్ కట్టామని, దీనివల్ల కృష్ణా డెల్టాకు నీరు అందించగలుగుతున్నామన్నారు. పట్టిసీమతో గోదావరి నీరు కృష్ణాడెల్టాలకు ఇచ్చి, డెల్టాకు రావాల్సిన నీటిని పొదుపు చేసి, శ్రీశైలం నుండి రాయలసీమకు నీరు ఇచ్చామని పేర్కొన్నారు. నదుల అనుసంధానంలో భాగంగా పట్టిసీమతో రెండు ప్రాంతాలకు లబ్ధి జరిగిందని చంద్రబాబు వివరించారు. పట్టిసీమ వల్ల 120 టిఎంసీల నీరు పొదుపు చేసి, 250 టిఎంసీల నీటిని రాయలసీమకు ఇవ్వొచ్చన్నారు. గోదావరి నీటిని పెన్నాకు తీసుకొచ్చేందుకు ప్రతిపాదించిన పనుల్లో మొదటి ఫేజ్ పనులకు శంకుస్థాపన చేశామని అదే వైకుంఠపురం ప్రాజెక్టన్నారు. గోదావరి నీటిని బనకచర్లకు తీసుకువస్తే రాయలసీమకు నీరును అందించవచ్చన్నారు. గోదావరి నీరు వస్తే 5జిల్లాలకు సాగునీరు వస్తుందన్నారు. తక్కువ ఖర్చుతతో ఎక్కువ ఎకరాలకు నీరిచ్చే అవకాశం ఉండే రాష్ట్రం మనదే అవుతుందని చంద్రబాబు తెలిపారు. దేశంలో బివోటి ద్వారా నేషనల్ హైవేకు నాంది పలికింది. మాజీ ప్రధానమంత్రి వాజ్‌పాయితో మాట్లాడి నెల్లూరు టూ చెన్నై రోడ్డును వేసిన ఘనత టీడీపీదేనన్నారు. వైసీపీ పేటీయం గాళ్లకు ఈ వాస్తవాలు తెలియదన్నారు. స్వర్ణచతుర్భుజి ద్వారా హైవేల నిర్మాణం నా ప్రతిపాదనల తరువాతనే పట్టాలెక్కిందన్నారు. రాష్ట్రంలో ఇరిగేషన్ కోసం 2014-19వరకు రూ.68వేలకోట్లు ఖర్చు పెట్టామని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం రూ.22వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. టిడిపి హయాంలో నెల్లూరుతో కలిసి సీమ జిల్లాలకు రూ.13939 కోట్లు ఖర్చుపెడితే వైసీపీ హయాంలో రూ.2637కోట్లు ఖర్చు చేసిందని ఆరోపించారు. ఈ జిల్లాకు వెలుగులు తెచ్చిన ప్రాజెక్టు తెలుగుగంగ అన్నారు. సోమశిల, కండలేరు ప్రాజెక్టుల ద్వారా నెల్లూరుకు 146 టిఎంసీల నీరు అందుబాటులోకి వచ్చిందని ఆయన చెప్పారు. తెలుగుగంగతో కృష్ణా జలాలను పెన్నాలో కలిపి దేశంలో నదుల అనుసంధానానికి అన్న ఎన్టీఆర్ నాంది పలికారన్నారు. రాజశేఖర్‌రెడ్డికి ఇరిగేషన్‌పై అవగాహన ఉందని, కానీ ఈ మూర్ఖుడు జగన్‌కి పులివెందులకు నీళ్ళు ఎక్కడ నుంచి వచ్చాయో కూడా తెలియని పరిస్థితన్నారు. టిడిపి హయాంల సోమశిల ప్రాజెక్టుపై రూ.611కోట్లు, కండలేరుకి రూ.142 కోట్లు ఖర్చు పెట్టామని, కండలేరు అనుమతులు తెచ్చి 1.30లక్షల ఎకారలకు అదనపు ఆయకట్టు తెచ్చి, కండలేరు లిఫ్ట్‌కు రూ.54కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. సోమశిల స్వర్ణముఖి లింక్ కెనాల్‌కు టిడిపి హయాంలో రూ.134కోట్లు ఖర్చుపెడితే, వైసీపీ కేవలం 18 కోట్లు ఖర్చు పెట్టంది. ఇప్పుడు పనులు కూడా సాగడం లేదన్నారు. సోమశిల హైలెవల్ కెనాల్‌కు ఫేజ్ 1 టిడిపి హయాంలో రూ.521కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ కేవలం రూ.82 కోట్లు ఖర్చు పెట్టిందని ఈ ప్రాజెక్టులో మిగిలిన 30శాతం పనులను కూడా పూర్తి చేయకపోవడం దారుణమని చంద్రబాబు మండిపడ్డారు. ఆల్తూరుపాడు ప్రాజెక్టుకు టిడిపిహయాంలో రూ.293కోట్లు ఖర్చు చేస్తే వైసీపీ రివర్స్ టెండరింగ్‌లో దాన్ని అటకెక్కించిన ఘనుడు జగన్ అని విమర్శించాడు. సంగం బ్యారేజీకి టిడిపి హయాంలో రూ.88 కోట్లు ఖర్చు పెట్టామని, వైసీపీ మిగిలిన 17శాతం పనుల పూర్తిచేసి ప్రారంభోత్సవం చేసుకున్నారు. నెల్లూరు ఫ్లడ్ బ్యాంక్సుకు టిడిపి హయాంలో రూ.142కోట్లు మాత్రమే ఖర్చు చేశామని, వైఎస్సార్సీ రూ.10కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. గోదావరి నీటిని 5దశల్లో పెన్నాకు తెచ్చేందుకు ఆనాడు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ఫేజ్ 1లో భాగంగా రూ.6020కోట్లు మంజూరు చేసి పనులు మొదలుపెట్టామని పేర్కొన్నారు. పెన్నా డెల్టా ఆదునీకరణకు టిడిపి హయాంలో రూ.126కోట్లు ఖర్చు పెట్టామని, జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో నెంబర్ 365తో 198 ప్రాజెక్టులను ఫ్రీక్లోజర్ చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులు పూర్తి చేయలేదని, అయితే పెద్దిరెడి కోసం రూ.3500కోట్లతో కొత్త ప్రాజెక్టు మొదలుపెట్టడం దుర్మార్గమన్నారు. దీంతో రూ.600కోట్లు పెద్దిరెడ్డి బిల్లులు తీసుకున్నాడని ఆయన ఆరోపించారు. ఆవులపల్లి ప్రాజెక్టుకు అనుమతి లేకుండా మొదలు పెట్టారని, దీంతో ఎన్జిటి రూ.100కోట్లు జరిమానా విధించిందని తెలిపారు. రాష్ట్రానికి వరమైన పోలవరాన్ని జగన్ నాశనం చేశాడని, దేశంలో ఏ నేషనల్ ప్రాజెక్టు కూడా సకాలంలో పూర్తి కాలేదన్నారు. అందుకు ఆ ప్రాజెక్టును రాష్ట్రం చేపట్టిందన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చేసరికి పోలవరంపై కాంట్రాక్టర్లు కోర్టులో కేసులు వేసి ఉన్నారన్నారు. ఆ వివాదాలు అన్నీ పరిష్కరించామని చంద్రబాబు అన్నారు. టిడిపి హయాంలో పోలవరంపై రూ.11, 537 కోట్లు ఖర్చుపెట్టి, 72శాతం పూర్తి చేశామని, జగన్ వచ్చిన తరువాత పోలవరం కాంట్రాక్టర్‌నే మార్చేశాడన్నారు. తప్పుడు నిర్ణయాలు వద్దు అని పిపిఎం, కేంద్రం చేసిన సూచనలను జగన్ పట్టించుకోకపోవడం అతని చేతకానితనానికి నిదర్శనమని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు పనబాక లక్ష్మి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, దేవినేని ఉమ, కంభం, ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, పాశం సునీల్‌కుమార్, పనబాక కిష్టయ్య, నెలవల సుబ్రమణ్యం, మేకపాటి క్రిష్ణారెడ్డి, మాలేపాటి సుబ్బానాయుడు, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, శ్రీకుర్తి రవీంద్ర, పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి, ఆనం వెంకట రమణారెడ్డి, దొడ్డపనేని రాజా నాయుడు, జన్ని రమణయ్య, చేజర్ల వెంకటేశ్వ ర్లురెడ్డి, జెడ్ శివప్రసాద్, చెంచలబాబుయాదవ్, ఆనం కైవల్యారెడ్డి, ముప్పాళ్ల విజేతరెడ్డి, తాళ్లపాక అనూరాధ, మన్నెం పెంచలనాయుడు, సాబిర్‌ఖాన్, రాపూరు సుందరరామిరెడ్డి, ధర్మవరం సుబ్బారావు, మామిడాల మధు, మస్తానయాదవ్, కప్పిర శ్రీనివాసులు, కె బాలకృష్ణచౌదరి, జలదంకి సుధాకర్, రాధా కృష్ణ మనాయుడు, బొమ్మి సురేంద్ర, విసికే ప్రసాద్, పనబాక భూలక్ష్మి బొల్లినేని వెంకటరామారావు, శ్రీనివాసులు, మాల్యాద్రి చౌదరి రైతుల సంఘాల నాయకులు వివిధ రంగాలకు చెందిన మేధావులు పాల్గొన్నారు.


# వాస్తవాలు వివరించేందుకే ప్రాజెక్టుల సందర్శన



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** సాగునీటి రంగానికి జగన్ ప్రభుత్వం చేసిన అన్యాయం, నిర్లక్ష్యంపై ప్రశ్నించి వాస్తవాలు వివరించేందుకు ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమం చేపట్టామన్నారు. ఏ రాష్ట్రానికి లేని సాగునీటి వనరుల లభ్యత మన రాష్ట్రానికి ఉందని, వీటిని సక్రమంగా వినియోగించుకుంటే మంచి ఫలితాలు వస్తాయన్నారు. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా సాగునీఉ అందివ్వచ్చన్నారు. పట్టిసీమ వల్ల గోదావరి నీరు కృష్ణా డెల్టాకు ఇచ్చి డెల్టాకు రావాల్సిన నీటిని పొదుపు చేసి శ్రీశైలంనుంచి రాయలసీమకు నీరు ఇచ్చామన్నారు. పట్టిసీమ వల్ల 120 టీఎంసీల నీరు వైకుంఠపురం వల్ల 130 టీఎంసీల నీటిని పొదుపు చేసి ఆ 250 టీఎంసీల నీటిని రాయలసీమకు ఇచ్చామన్నారు. గోదావరి నీటిని పెన్నాకు తీసుకువచ్చేందుకు ప్రతిపాదించిన పనుల్లో మొదటి ఫేజ్ పనులకు శంకుస్థాపన చేశామని, అదే వైకుంఠపురం ప్రాజెక్టు అన్నారు. ప్రస్తుతం కృష్ణానదీ ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేదు. అదే గోదావరి నీరు వైకుంఠపురానికి తరువాత నాగార్జున సాగర్ రైట్ కెనాల్‌కు తీసుకువచ్చి ఉంటే నీరు అందుబాటులో ఉండేదన్నారు. గోదావరి నీటిని బనకచర్లకు తీసుకు రాగలిగితే వెలిగొండ ప్రాజెక్టుకు కూడా నీరు వస్తాయన్నారు. రాష్ట్రంలో ఇరిగేషన్ కోసం 2014 నుంచి 19వరకు రూ.68.293 కోట్లు ఖర్చుపెట్టినట్లు చెప్పారు. వైసీపీ కేవలం రూ.22.165 కోట్లు ఖర్చు పెట్టిందని, ఇలా చేస్తే ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తవుతాయని ప్రశ్నించారు. ప్రకాశం జిల్లాలో 16 లక్షల సాగు భూమి ఉంటే 10 ఎకరాలకు సాగునీటి లభ్యత ఉందన్నారు. ఎన్ఎస్పీ జవహర్ లాల్ కెనాల్‌కు ఆనాడు ఆధునీకరణ పనులు చేశామన్నారు. నేను ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశానన్నారు. టీడీపీహయాంలో రూ.1414 కోట్లు ఖర్చు పెడితే వైసీపీ రూ.953 కోట్లు ఖర్చు పెట్టిందని ఆరోపించారు. భూసేకరణకు రూ.1300 కోట్లు ఇస్తామని చెప్పి ఆ మొత్తం కూడా ఈ ప్రభుత్వం విడుల చేయలేదన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంపై ఉన్న అనేక సమస్యలను పరిష్కరించి నాడు పనులు వేగవంతం చేశామన్నారు. గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో టీడీపీ హయాంలో రూ.81 కోట్లు ఖర్చు పెట్టామని, వైసీపీ మొత్తం రూ.22 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల గుండ్లకమ్మ గేట్లు కూడా కొట్టుకుపోయాయని, కనీసం రూ.కోటి రూపాయల ఖర్చు అయ్యే గేటు పనులుకూడా పూర్తి చేయలేదని విమర్శించారు. కాంట్రాక్టర్‌కు డబ్బులు ఇవ్వకపోవడంతో వారు పనులకు నిరాకరించారని, ప్రభుత్వంపై నమ్మకం లేక కాంట్రాక్టర్లు పనులు చేయడం లేదన్నారు. గుండ్లకమ్మ గేటు పెట్టలేని ప్రభుత్వం మూడు రాజధానులు కడుతుందా అని ప్రశ్నించారు. ప్రాజెక్టు నిర్వాహణకు కనీసం నిధులు ఇవ్వలేని ఈ ప్రభుత్వామని ఏమన్నాలని ప్రశ్నించారు. కృష్ణా పశ్చిమ డెల్టా వ్యవస్థలో ఆధునీకరణ కోసం రూ.1239 కోట్లు ఖర్చు పెట్టాం, వైసీపీ కేవలం రూ.200 కోట్లు ఖర్చుపెట్టిందన్నారు. గుంటూరు ఛానెల్ పర్చూరు వరకు పొడిగించాలని డిమాండ్ ఉందని, టీడీపీ హయాంలో దీని కోసం రూ.274 కోట్లు మంజూరు చేశామని, ఆ పనులు అటకెక్కించారని వాపోయారు. కాలువ పనులు పూర్తి చేయకపోవడం వల్ల నిర్మాణ వ్యయం పెరుగుతుందన్నారు. వైసీపీ కొరిశపాడు అని పేరు పెట్టుకున్నందుకు ఈ ప్రభుత్వం కనీసం ఆ ప్రాజెక్టు పనులు కూడా పూర్తి చేయలేదని అన్నారు. రాళ్లపాడు ప్రాజెక్టుకు టీడీపీ హయాంలో రూ.27కోట్లు ఖర్చు పెట్టామని, సోమశీల ప్రాజెక్టుకు టీడీపీ హయాంలో రూ.27 కోట్లు ఖర్చు పెట్టామని, సోమశీల నుంచి 1.5 టీఎంసీల నీరు ఇచ్చామని, ప్రస్తుతం కాలువల పూడికలు కూడా తీయలేదని ఎద్దేవ చేశారు. పాలిటిపాడు రిజర్వాయర్‌లో 2016 హెడ్ వర్క్స్ పూర్తి చేశామని, మోపాడు ప్రాజెక్టులో మరమ్మత్తులకు నిధులు ఇవ్వలేదని అన్నారు. కంభం చెరువు ఆధునీకరణ పనులు ఈ ప్రభుత్వం అటకెక్కించిందని, ఆసియా ఖండంలో రెండో అతి పెద్ద మానవ నిర్మాత ట్యాంక్ ఇదని అన్నారు. సాగునీటి రంగంలో శ్రీ కృష్ణదేవరాయల కృషికి గుర్తుగా గండికోటలో ఆయన విగ్రహం పెడతామన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత 365 జీవో ద్వారా 198 ప్రాజెక్టుకు ప్రీ కోజర్ చేశారని, ఈ పనులకు టెండర్లు కూడా పిలవకూడదని జీవో ఇచ్చారని, ఈ జీవో వల్ల గుంటూరు ఛానెల్ పనులు కూడా నిలిచిపోయాయన్నారు. పోలవరం ఈ రాష్ట్రానికి ఒక వరమని, రెండు వేల టీఎంసీల నీరు సముద్రానికి వృధాగా పోతున్నాయన్నారు. నధుల అనుసంధానం చేస్తే వృధాగా పోతున్న గోదావరి నీటిని వినియోగించుకోవచ్చన్నారు. 2014లో పోలవరం ముంపు మండలాలను ఏపీలో విలీనం చేయకపోతే ప్రమాణ స్వీకారం చేయను అని నేను ప్రధానికి చెప్పానని, దీంతో నాడు 7 మండలాలను ఏపీలో కలిపారని చెప్పారు. పోలవరంలో అనేక లిటిగేషన్‌లు, సమస్యలు ఉంటే అన్నింటిని పరిష్కరించి 72 శాతం పనులు పూర్తి చేశామన్నారు. దయాఫ్రం వాల్ పూర్తి చేశాం, కుడి కాలువ పూర్తి చేశాం, 180 టీఎంసీల నీరు కృష్ణా డెల్టాకు తెచ్చామన్నారు. జగన్ రావడంతోనే రివర్స్ టెండర్లు అని పోలవరాన్ని దెబ్బతీశాడని ఆరోపించారు. కాంట్రాక్టర్‌ను, అధికారులను మార్చుతూ జగన్ నిర్ణయం తీసుకున్నాడని, దీనిపై పీపీఏ, కేంద్రం చేసిన హెచ్చరికలను కూడా జగన్ పట్టించుకోలేదన్నారు. 2020లో వరదలు వచ్చాయని, దీంతో దయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందన్నారు. అసలు వరద ఎప్పుడు వచ్చిందో, ఎప్పుడు దయాఫ్రం వాల్ దెబ్బ తిన్నదో ఈ ప్రభుత్వం చెప్పలేకపోయిందన్నారు. జగన్ వచ్చిన తరువాత కట్టిన గైడ్ బండ్ కూడా కుంగిపోయిందన్నారు. ఇంత పెద్దప్రాజెక్టు విషయంలో అంత నిర్లక్ష్యంగా ఉన్న జగన్‌ను ఏమనాలని ప్రశ్నించారు. తెలుగుదేశం హయాంలో రూ.11,537 కోట్ల పనులు పూర్తిచేశామని, 72 శాతం పనులు పూర్తి చేశామని, కేంద్రం నాడు ప్రశంసించిందన్నారు. నేడు పోలవరాన్ని నిషేధిత ప్రాంతం చేశారని, ఎత్తుకూడా తగ్గించారని, నిర్వాసితులకు కూడా న్యాయం చేయలేదని, దీంతో వాళ్ల తమను తెలంగాణలో కలపాలని అడుగుతున్నారని చెప్పారు. అందుకే రేపు పోలవరం వెళ్తున్నానని, పోలవరానికి జగన్ చేసిన నష్టాన్ని అక్కడికి వెళ్లి వివరిస్తానన్నారు. తెలుగుదేశం హయాంలో తెచ్చిన లిఫ్టులు అన్ని పడకేశాయన్నారు. కరువు ప్రాంతాల్లో తెచ్చిన డ్రిప్ సబ్సిడీలను ఇప్పుడు ఇవ్వడం లేదన్నారు. ఏపీలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత 3.50 ఎకరాల ఆయకట్టు తగ్గిందన్నారు. 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి తగ్గిందన్నారు. నాడు వ్యవసాయంలో 11 శాతం వృద్ధి సాధించామని, నేడు సాగు తగ్గిపోయిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇసుక మాఫియా కోసం గుండ్లకమ్మ ప్రాజెక్టును బలిపెట్టడం చాలా బాధకరమన్నారు. ఇంత చెత్త ప్రభుత్వాన్ని నా జీవితంలో చూడలేదన్నారు. నాడు అలమట్టి ఎత్తుపెంచకూడదు అని ముఖ్యమంత్రులతో కమిటీ వేసి ఎత్తు పెంచకుండా ఆపామని, సాగునీటి విషయంలో అంత గట్టిగా నిలబడ్డామన్నారు. రానున్న రోజుల్లో కృష్ణా నదికి నీటి లభ్యత తగ్గుతుందన్నారు. పైన ఉన్న ప్రాజెక్టుల కారణంగా ఏపీకి వచ్చే నీటి విషయంలో ఇబ్బందులు వస్తాయన్నారు. గోదావరి నీటిని కృష్ణాకు తీసుకురావడం ద్వారా నీటి ఇబ్బందులు లేకుండా చేయవచ్చన్నారు. అందుకే నదుల అనుసంధానంపై దృష్టి పెట్టామన్నారు. 10 ఏళ్లు టీడీపీ వరుసగా అధికారంలోకి ఉండి ఉంటే ఈ ప్రాజెక్టులు అన్నీ పూర్తి అయ్యేవని అన్నారు. హైదరాబాద్‌లో నేను మొదలు పెట్టిన అభివృద్దిని తరువాత ప్రభుత్వాలు కొనసాగించాయని, అందుకే నేడు అక్కడ ఎకరం రూ.100 కోట్లు పలికిందన్నారు. ఏపీలో సహజ వనరులు ఉన్నాయని, సీ కోస్ట్ ఉందని, సక్రమంగా అభివృద్ధి జరిగి ఉంటే ఏపీ ఈపాటికి ఎక్కడో ఉండేదని అన్నారు.

# సింగరేణికి పూర్వవైభవం తేవాలి

- అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు కల్పించండి
- 'దళితబంధు', 'గిరిజనబంధు'ల్లో పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** సింగరేణితో ఆస్ట్రేలియా మొజాంబిక్‌లో మైనింగ్ చేయించే అనుభవం వున్న ముఖ్యమంత్రి ముందు ఆ సంస్థ తన కాళ్లపై తాను నిలబడేలా పూర్వవైభవం తేవాలని బిజెపి నాయకుడు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కోరారు. తెలంగాణ ఆవిర్భావం స్వరాష్ట్రంలో సాధించిన ప్రగతిపై ఆయన లఘు చర్చలో పాల్గొని 2014లో సింగరేణిలో 62వేల కార్మికులు పనిచేసేవారి ఇపుడు ఆ సంఖ్య 42వేలకు తగ్గిందని ఆయన చెప్పారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడం మంచి నిర్ణయమని అయితే అందులో 240 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగాలను కూడా క్రమ బద్ధీకరణ చేయాలని కోరారు. ఆర్టీసి కార్మికులకు బకాయి వున్న రెండు పిఆర్‌సిలు కూడా ఇవ్వాలని సిసిఎస్ సంబంధించిన ఆర్థిక అంశాలను త్వరగా కార్మికులకు లాభదాయకంగా వుండేలా పరిష్కరించాలని ఆయన సూచించారు. దళితబంధు, గిరిజనబంధు, బిసిలకు ఇచ్చే ఆర్థిక లబ్ధి పథకాలు పేదలను ప్రాధాన్యతగా తీసుకొని ముందుగా మంజూరు చేయాలని ఆయన కోరారు. 132 బిసి కులాలకు లబ్ధికలిగేలా పథకాలు రూపొందించాలని ఆయన కోరారు. బిజెపికి కనీసం శాసనసభలో రూమ్ కూడా ఇవ్వలేదని స్పీకర్ పట్ల అసం తృప్తిని వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలను అవమాన పరచడం ప్రజా స్వామ్యాన్ని అగౌరపచడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ప్రోటోకాల్ కాపాడేందుకు చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. డబుల్ బెడ్ ఇళ్లను వెంటనే అర్హులైన పేదలకు అందిచాలని కోరారు. సమానపనికి సమానవేతనం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇవ్వాలని కోరారు. 33 మెడికల్ కాలేజిలు, అప్‌గ్రేడ్ చేసిన ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించాలని అదేవిధంగా వైద్యపరికరాలు కూడా సమకూర్చాలని ఆయన సూచించారు. సెకండ్ ఏఎన్ఎం ఫస్ట్ ఎఎన్ఎం చేసే విధులు ఒకటనని వారికి జీతాల్లో ఎందుకు తేడా ఉండాలని దానిపై దృష్టికేంద్రీకరించాలని కోరారు. ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో రిజ్వేషన్ కల్పించాలని ఆయన సూచించారు. పాఠశాలలో అన్ని సబ్‌జెక్టుల టీచర్లను నియామకం చేయాలని కోరారు. తెలుగు బోధించేవారు మ్యాథ్ చెప్పే దుస్థితి వుందని ఆయన అన్నారు. గెస్టులెక్చరర్లకు 12 నెలలు జీతాలు ఇవ్వండి అని అన్నారు. విద్యార్థులు అధికంగా వుండే స్కూళ్ళను రెసిడెన్షియల్ స్కూల్ గా మార్చాలని ఆయన కోరారు.

# అసెంబ్లీని ముట్టడించిన ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులు

## కొద్దిసేపు ఉద్రిక్తత

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశల సందర్భంగా ముట్టడి పర్వం కొనసాగుతూనే వుంది. అసెంబ్లీ సమావేశాలు మొదలైన రోజు నుంచి వరుసగా రోజు ఏదో ఒక రాజకీయ పార్టీ లేదా సంస్థ తరపున శాసనసభ ముట్టడికి ప్రయత్నాలు జరుగుతుండడం తెలిసిందే. ఆదివారం నాడు ఎస్ ఎఫ్ఐ విద్యార్థులు, నేతలు ఒక్కసారిగా అసెంబ్లీ వైపు దూసుకురావడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. విద్యార్థులకు మూడేళ్లుగా పెండింగ్‌లో వున్న స్కాలర్‌షిపులు, ఫీజ్ రియంబర్స్‌మెంట్‌లు 5177 కోట్ల రూపాయ లు వెంటనే విడుదల చేయాలని ఆందోళనకారులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పాఠశాలలు, కాలేజీలు, యూనివర్శిటీలలో ఖాళీగా వున్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు సర్కారును కోరారు. ఉన్నత పాఠశాలలు, కెజిబివిలు, మోడల్ స్కూల్స్‌లోకి విద్యార్థి సంఘాలను అనుమతించవద్దని సెక్యూలర్ పేరు తో విద్యా శాఖ డైరక్టర్ దేవసేన ఇచ్చిన ఆదేశాలను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అద్దె భవనాలలో నడుస్తున్న గురుకులాలు, కెజిబివి సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించాలని, ఇందుకోసం ప్రత్యేకంగా బడ్జెట్‌ను కేటయించాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో వెంటనే తీర్మానం ఆమోదించ చేయాలని వారు కోరారు. కాగా ఆందోళనకారులు అసెంబ్లీ లోపలికి చొచ్చుకు పోయేందుకు చేసిన ప్రయత్నాలను పోలీసులు అడ్డుకోవడంతోపాటు వారిని బలవంతంగా వాహనంలో ఎక్కించి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

# మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలి

## జిల్లా నేతలతో రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి భేటీ

## 9 నుంచి 31వ తేదీ వరకు కార్యక్రమాలు

## ప్రతి గ్రామానికి చేర్చేలా ప్రచారం నిర్వహించాలి



**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకంగా నేను పుట్టిన నేల నను కన్న దేశం(మేరీ మాటి-మేరా దేశ్) కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్రకార్యాలయంలో మేరీ మాటి - మేరా దేశ్ జిల్లా నేతలతో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అన్ని జిల్లాల నుంచి కమిటీ సభ్యులు సమావేశానికి హాజరు అయ్యారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో దేశవ్యాప్తంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్న వేళా భారతదేశ వైభోవోపేతమైన చరిత్రను, దేశ స్వాతంత్ర్య కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఆగస్టు 9వ తేది నుంచి అక్టోబరు 31వ తేది వరకు ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మన మట్టికి మనస్సులు, మన వీరులకు వందనం అనేది ఈ కార్యక్రమ నినాదం అన్నారు. ఆగస్టు 13 నుంచి 15వ తేది వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామానికి చేర్చేందుకు అవసరమైన ప్రచారం కల్పించేలా మీడియాను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. నేను పుట్టిన నేల నను కన్న దేశంలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు పంచాయతీ స్థాయిలో, మండల స్థాయిలో జిల్లా స్థాయిలో, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ కార్యక్రమాల నిర్వహణ ద్వారా దేశ కోసం త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, ప్రతి వీరుడు, వీరమాతలకు నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా మూడు దశల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఘనమైన భారతదేశ సంస్కృతి, వారసత్వాలకు ప్రోత్సాహించడం, ప్రచారం చేయడ అన్నారు. దేశ ఐకమత్యం, సారభౌమత్వం కోసం నిరంతర కృషి, దేశ రక్షణ కోసాం దేశాభివృద్ధికోసం త్యాగాలు చేసిన వారందినీ గుర్తుచేసుకుని, గౌరవించడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్ని గ్రామాల్లో ప్రతి వ్యక్తి తన చేతిలో మట్టిన పట్టుకుని, వ్యక్తిగతంగా లేదా బృందంగా సెల్ఫీలు తీసుకుని వెబ్‌సైట్‌లో పోస్టు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో 75 మొక్కలను నాటుతూ అమృత పార్కులను ఏర్పాటు చేయాలన్నారు. మన దేశ స్వాతంత్ర్య పోరాట ఘట్టాలను మొదలుకుని, నేటి అభివృద్ధి పథంలోన ప్రయాణం వరకు ప్రతి అంశాన్ని దేశ ప్రజలకు గుర్తుచేయడం ఈ కార్యక్రమ ముఖ్యఉద్దేశ్యం అన్నారు. దేశం పట్ల గౌరవభావాన్ని ప్రేమను భక్తిని భవిష్యత్తు తరాల్లో స్ఫూర్తిని రగించేలా ఈ కార్యక్రమ రూపకల్పన జరిగిందన్నారు. దేశ చరిత్రంలో ఈ కార్యక్రమం ప్రత్యేకంగా గుర్తుండిపోయేలా అన్ని వర్గాల ప్రజలు కలిసి పనిచేయాలన్నారు.

# రైల్వే అభివృద్ధికి కేంద్రం మద్దతు సంతోషకరం

## డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

**విజయనగరం, ఆగస్టు 6 ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని అభివృది పధంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహనరెడ్డి చేస్తున్న కృషికి కేంద్ర ప్రభుత్వం తోడ్పాటునందించడం సంతోకరమని శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. దేశవ్యాప్తంగా అమృత్ భారత్ స్టేషన్ పనులకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపనచేశారు. విజయనగరం రైల్వేస్టేషన్ వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కోలగట్ల మాట్లాడుతూ దేశానికి,రాష్ట్రానికి ఒక ముందుచూపు కల నాయకత్వం ఉన్న కారనంగా నే పురోగమనిస్తున్నాయని అన్నారు. పొరుగున ఉన్న ఒడిషా, ఛత్తీస్‌గడ్, పశ్చిమ బంగ వంటి రాష్ట్రాలకు ఇది ముఖ్యకూడలి వంటిదని అన్నారు.అటువంటి రైల్వే స్టేషన్‌ను అబివృద్ధి కి ఎంచుకోవడం అబినందించదగ్గ విషయమని అన్నారు.35 కోట్ల రూపాయిల వ్యయంతో చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా ఇక్కడి రైల్వే స్టేషన్ అభివృద్ధి ఆధునీకరణ జరిగి ప్రయానికులకు ఆధునిక వసతులు అందుబాటులో కివస్తాయని అన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో, ప్రజా రవాణాలో రైల్వేలది ఎంతోకీలక పాత్ర అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు), రైల్వే నిర్మాణ విభాగం చీఫ్ ఇంజినీర్ కె.ధనుంజయరావు,బిజెపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పావని,పార్టీ నాయకుడు బొబ్బిలి శ్రీను , రైల్వే అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా రైల్వే భద్రత, రైల్వే ప్రయాణికుల బాధ్యతలు, ప్రయాణికులకు రైల్వేలు కల్పిస్తున్న సౌకర్యాలపై రైల్వే ఉద్యోగులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# ఉత్తరాంధ్రలో అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేస్తా

## బ్రాహ్మణ కార్పోరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్



**విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ఉత్తరాంధ్రలో పార్టీ అభ్యర్తులకు కృషి చేస్తానని, పార్టీ బలోపేతానికి కూడా తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సుధాకర్ అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సూచించిన అభ్యర్థులు గెలుపులకు శక్తివంతులు లేకుండా శ్రమిస్తానన్నారు. ఉత్తరాంధ్ర జిల్లా కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, విశాఖ జిల్లా అధ్యక్షుడు కోల గురువులతో సమన్వయం చేసుకుంటూ అన్ని నియోజకవర్గాల్లో కార్యకర్తలు ఉత్తేజపరుస్తూ అభ్య ర్థులను అఖండ విజయానికి కృషి చేస్తానని తెలిపారు.

# మేదర్ల సమస్యలపై త్వరలో నిరసన ప్రదర్శనలు

- మేదరి సంఘం తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 6, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా మేదర్లు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని వెంటనే పరిష్కరించకపోతే త్వరలో రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో మేదర్లు పెద్దయెత్తున నిరసన ప్రదర్శనలు చేపట్టాల్సి వస్తుందని తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.వి.మురళీకృష్ణ ప్రభు త్వాన్ని హెచ్చరించారు. ఆయన ఆదివారం తమ సమస్యలు, డిమాండ్లలపై పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వెదురు వృత్తిమీద ఆధారపడి జీవిస్తున్న 90వేలమంది కార్మికులను ప్రభుత్వం




సమావేశంలో మాట్లాడుతున్న మురళీకృష్ణ, యాదగిరి, వెంకటేష్, లక్ష్మణ్ తదితర సంఘ నాయకులు

ఆర్థికపరంగా ఆదుకోవాలని, ఈ వృత్తిపైన ఆధారపడి జీవిస్తున్న మేదర్లకు గత 6 సంవత్సరాలుగా ప్రభుత్వం వెదురు సరఫరా చేయకపోవడంతో అనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే సదరు సొసైటీలకు తగినంత వెదురు సరఫరాచేయాలని; 2023 సంవత్సరం నుండి ప్రభుత్వం పెంచిన ధరలను రద్దుచేసి 2018నాటి పాత ధరలను ప్రామాణికంగా తీసుకుని చేతి వృత్తి చేసుకునే మేదరులను ఆదుకోవాలని; రాష్ట్రవ్యాప్తంగా 33జిల్లాల్లో మేదర్లకు వృత్తివిద్య నైపుణ్య ఉచిత శిక్షణా శిబిరాలను ఏర్పాటుచేసి సుశిక్షితులకు 10లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలన్న తదితర డిమాండ్లను వివరిస్తూ, తమ సమస్యలు, డిమాండ్లను పరిష్కరించకపోతే పోరాటం తప్పదన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుట్ట యాదగిరి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు శీలం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, కోశాధికారి మహేష్, పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం పోరాటం చేసింది టిఆర్ఎస్ మోసం చేసింది కాంగ్రెస్: విప్ బాల్కసుమన్

**హైదరబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** తెలంగాణ కోసం కెసిఆర్ నేతృత్వంలో పోరాటం చేసింది బి ఆర్ ఎస్ మాత్రమేనని మోసం చేసిందఇ కాంగ్రెస్ అని ప్రభుత్వ విప్ బాల్కసుమన్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ లఘు చర్చలో మాట్లాడుతూ అన్నారు. కాంగ్రెస్ నాయకులు తెలంగాణ అంటు మంత్రి పదవుల కోసం గళం ఎత్తేవారి ఆరోపించారు. 1954, 1969 2009లో ఇలా అనేకసార్లు తెలంగాణను కాంగ్రెస్ మోసం చేసిందని చెప్పారు. 14 ఎఫ్, ఫ్రీజోన్ అంశంపై కెసిఆర్ పోరాటం చేస్తే మన కాంగ్రెస్ నాయకులు రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి పంచన చేరి తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా వ్యవహరించారని అన్నారు. శ్రీకాంతచారి, వేణుగోపాల్‌రెడ్డి, యాదయ్య వంటి విద్యార్థులు బలిదానాలు చేయాల్సిన పరిస్థితి కాంగ్రెస్ తీసుకొచ్చిందని ఆయన ఆరోపించారు. కరీంనగర్‌లో తెలంగాణ ఉద్యమకారులపై తుపాకితో పరిగెత్తిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడని ఆయన గుర్తుచేశారు. అంతకుముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంతో రైతులకు సాగునీటి కష్టాలు తొలిగిపోయాయని చెప్పారు. తెలంగాణలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో జరుగుతుందని ఆయన చెప్పారు.

# విమర్శలను పట్టించుకోను




మాజీ విశ్వసుందరి, బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ సుస్మితాసేన్ సోషల్ మీడియాలో ఇపుడు విపరీతమైన ట్రోలింగ్‌ను ఎదుర్కొంటున్నారు.. గోల్డ్ డిగ్గర్ అంటూ కొందరు నెటిజన్లు విమర్శిస్తున్నారు. ఈ విమర్శలపై ఆమె స్పందించారు. 'డబ్బుకోసం నేను ఎంతకైనా దిగజారతాను అంటూ కొందరు నన్ను విమర్శిస్తున్నారు.అయితే ఇలాంటి విమర్శలను నేను పట్టించుకోను' అంటూ పేర్కొన్నారామె.. నా దృష్టిలో అవమానాలను స్వీకరించటం అంటే అది అతిపెద్ద అవమానం అని పేర్కొంటూ, అందుకే నేను అవమానాలను స్వీకరించను అని తెలిపారు. ఇతరుల వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడే హక్కు ఎవరికీ లేదు అనే విషయాన్ని అందరూ గుర్తుపెట్టుకోవాలని అన్నారు. మనం సంతోషంగా బతకాలి, ఆసంతోషం కోసం చేసే పనులు ఏవీ నా దృష్టిలో తప్పుకాదు.. ప్రస్తుతం నేను సింగిల్‌గానే ఉన్నాను.అంటూ పేర్కొన్నారు.

# 'బేబి' లేటెస్ట్ వెర్షన్...



యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ హీరోగా వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా దర్శకుడు సాయి రాజేష్ తెరకెక్కించిన సెన్సేషనల్ హిట్ మూవీ 'బేబి'.. మేకర్స్ అంచనాలకు మించి భారీ హిట్ అయ్యింది. ఈచిత్రం సక్సెస్‌మీట్‌లో మేకర్స్ ఇపుడు బిజీగా ఉండగా, తాజాగా ఈచిత్రం థియేటర్లలో 25 రోజులు సక్సెస్ రన్‌ను కంప్లీట్ చేసుకుంది. కాగా, ఈచిత్రంకొత్త వెర్షన్ అదనపు నిడివితో ఈ ఆగస్టు నుంచి అందుబాటులో ఉంటుందని మేకర్స్ తెలిపిన సంగతి తెలిసిందే.. అయితే ఈ సరికొత్త వెర్షన్ ఇపుడు ఆదివారం నుంచి మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో అప్‌డేట్ చేశారని తెలిసింది. ఈ వెర్షన్‌లో చందమామ సాంగ్ మరికొన్ని సన్నివేశాలు యాడ్ చేశారని తెలిసింది.

# నందమూరి కళ్యాణ్‌రామ్ 'డెవిల్'



వైవిధ్యమైన సినిమాలను చేస్తూ తనదైన గుర్తింపు సంపాదంచుకున్న టాలీవుడ్‌హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ .. ఆయన హీరోగా నటిస్తున్న లేటెస్ట్ పీరియాడిక్ స్పైథ్రిల్లర్ డెవిల్.. రీసెంట్‌గా విడుదలైన గ్లింప్స్ లో హీరో పాత్ర తీరుతెన్నులు. డెవిల్ పాత్రలో తను ఒదిగిపోయిన విధానం, లుక్‌కి మంచి స్పందన వచ్చింది. దీంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. నవంబర్24న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా భారీఎత్తున విడుదల చేస్తున్నట్టు మేకర్స్ పోస్టర్ ద్వారా ప్రకటించారు. డెవిల్ చిత్రంలో ఎవరికీ అంతు చిక్కని ఓ రహస్యాన్ని ఆయన చేధించే బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్‌గా నందమూరి కళ్యాణ్‌రామ్ ఆకట్టుకోనున్నారు. గత ఏడాది తెలుగు సినీ ఇండస్ట్రీలో వన్ ఆఫ్‌ది బిగ్గెస్ట్ మూవీగా నిలిచిన బింబిసారతో మెప్పించిన ఆయన ఈ ఏడాది డెవిల్‌తో మెప్పించటానికి రెడీ అవుతున్నారు. రీసెంట్‌గా విడుదల చేసిన హిందీ వెర్షన్‌ను గ్లింప్స్ను మేకర్స్ రిలీజ్ చేయగా నెట్టింట తెగ వైరల్ అయ్యింది.. సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది అభిషేక్ పిక్చర్స్ దర్శకత్వ పర్యవేక్షణలో దేవాన్ష్ నామా సమర్పకుడిగా ఉన్నారు. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై మేదారం నవీన్ దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ నామా నిర్మిస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో విడుదల చేస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు.

# ఆర్కే టెలీ షో 25 ఏళ్ల వేడుకలో 'సర్కారు నౌకరి' టీజర్ రిలీజ్

దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు నిర్మాణ సంస్థ ఆర్కే టెలీషో స్థాపించి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా హైదరాబాద్‌లో వేడుకను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ గాయని సునీత కుమారుడు ఆకాష్‌నుహీరోగా పరిచయంచేస్తున్న 'సర్కారు నౌకరి' సినిమా టీజర్‌ను విడుదల చేశారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో భావనా వళపండల్ హీరోయిన్ నటించింది.. ఆర్కే టెలీ షో 25 ఏళ్ల వేడుకలో నిర్మాతలు సురేష్‌బాబు, మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, టీజీ విశ్వప్రసాద్, దేవినేని , శోభు యార్లగడ్డ తదితరులు పాల్గొన్నారు. సింగర్ సునీత మాట్లాడుతూ, రాఘవేంద్రరావుగారి సినిమాల్లో ఎన్నో పాటలు పాడానని, ఇవాళ ఈ



కార్యక్రమంలో పాల్గొనటం ఎమోషనల్‌గా ఉందన్నారు. ఈ సంస్థలో డబ్బింగ్ చెప్పామని, పాటలు పాడానని అన్నారు. ఇదొక మాకు హోం బ్యానర్ లాంటిది అన్నారు. నంది అవార్డులు సమా ఎన్నో పురస్కారాలు అందుకున్నా ఇంత ఎమోషనల్ కాలేదన్నారు. రాఘవేంద్రరావుగారు మా అబ్బాయిని హీరోగా పరిచయం చేస్తూ సర్కారు నౌకరి సినిమాను నిర్మించారని అన్నారు. సినిమా బాగా వచ్చిందన్నారు. దర్శకుడు రాఘవేంద్రరావు మాట్లాడుతూ, కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేసేందుకే ఆర్కే టెలీ ఫిలింస్ స్టార్ట్‌చేసినట్టు తెలిపారు.. మాతో 25 ఏళ్లుగా ప్రయాణం చేస్తున్నటీమ్‌కు అందరికీ కంగ్రాట్స్ అన్నారు. వేదికపై చాలా మంది పెద్ద ప్రొడ్యూసర్లు నా సినిమాలు చూసి ఇన్‌స్పైర్ అయ్యామని చెబుతున్నారని, మీరు చాలా పెద్ద సినిమాలు చేస్తున్నారు.. అప్పుడప్పుడూ చిన్న సినిమాలు చేసి కొత్త టాలెంట్‌కు అవకాశాలు ఇస్తే ఇన్నేళ్లుగా నేను చేసిన ప్రయత్నానికి కొనసాగింపుగా ఉంటుందన్నారు. మా సంస్థలో ఎంతో మంది యంగ్ టాలెంట్ ఉన్నారని అన్నారు. మీరు చేసే చిన్న సినిమాల్లో వారికి అవకాశాలు కల్పిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ భావన వళపండల్, హీరో ఆకాష్, రైటర్ బివిఎస్ రవి, సంగీత దర్శకుడు శాండిల్య, సంగీత దర్శకుడు బొబ్బిలి సురేష్ తదితరులు మాట్లాడారు.

# 'ఏ మాస్టర్ పీస్' విలన్ ఫస్ట్‌లుక్

శుక్ర, మాటరాని మౌనమిది..వంటి డిఫరెంట్ మూవీస్ తర్వాత దర్శకుడు సుకు పూర్వజ్ రూపొందిస్తున్న చిత్రం ఏ మాస్టర్ పీస్... అరవింద్ కృష్ణ, అషురెడ్డి లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈచిత్రాన్ని సినిమా బండి ప్రొడక్షన్ పతాకంపై శ్రీకాంత్ కండ్రేగుల నిర్మిస్తున్నారు. ఏమాస్టె పీస్ సినిమా నుంచి తాజాగా సూపర్ విలన్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. మనీష్ గిలాడా ఈ సూపర్ విలన్ క్యారెక్టర్‌లోనటిస్తున్నారు. ఫస్ట్ లుక్‌లో విలన్ డేట్ ఆఫ్ బర్త్ మూడుసార్లు, డేట్ ఆఫ్ డెత్ రెండు సార్లు అని రాయటం ఇంట్రెస్టింగ్‌గా ఉంది.. 1960 లో పుట్టి 1986లో చనిపోయిన ఈ సూపర్ విలన్ మళ్లీ 1986లో పుట్టి 2010లో మరణిస్తారు. తిరిగి 2010లో పుట్టి ఎపుడు కన్నుమూస్తాడు.. అనేది ప్రశ్నార్థ కంతో ఫస్ట్‌లుక్‌ను డిజైన్ చేశారు. ప్రస్తుతం రెగ్యులర్ చిత్రీకరణలో ఉందని. న్యూ కాన్సెప్ట్ సూపర్ హీరో మూవీ ఎక్స్‌పీరియన్స్‌ను త్వరలో తెలుగుప్రేక్షకులకు అందించబోతున్నట్టు మేకర్స్ ఈసందర్భంగా తెలిపారు.








**వెకేషన్ పిక్:** స్కాట్లాండ్ వెకేషన్‌లో సూపర్‌స్టార్ మహేష్‌బాబు ఫ్యామిలీ నమ్రతా, గౌతమ్, సితార

# పాపులర్ హారర్ థ్రిల్లర్ ఫ్రాంచైజీ 'పిజ్జా-3'

మోస్ట్ పాపులర్, సక్సెస్‌ఫుల్ హారర్ థ్రిల్లర్ ఫ్రాంచైజీ 'పిజ్జా'.. ఈ ఫ్రాంచైజీలో వచ్చిన రెండు చిత్రాలు తెలుగుప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని భారీ విజయాలు అందుకున్నాయి. ఇపుడు పిజ్జా-3 తెలుగుప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కనెక్ట్ మూవీస్ ఎల్‌ఎల్‌పి నిర్మాతలు ఈచిత్రం రైట్స్‌ను సొంతం చేసుకున్నారు.. ఇటీవలే తమిళంలో విడుదలైన పిజ్జా-3 బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.. అశ్విన్ కాకుమణి, పవిత్ర మరిముత్తు ప్రధాన పాత్రల్లో మోహన్ గోవింద్



దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన పిజ్జా-3 తమిళనాటు అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుని మంచి విజయం సాధించింది. ఈచిత్రం తెలుగు రైట్స్‌ను సొంతం చేసుకున్న కనెక్ట్ మూవీస్ ఎల్‌ఎల్‌పి త్వరలోనే ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతోంది.. ఈచిత్రం విజువల్ వండర్‌గా, ప్రేక్షకులకు థ్రిల్‌తోపాటు గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని తెలిపారు.

## ఓటిటి తాజా విశేషాలు


### వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు 'విమానం' రెడీ

ప్రముఖ నటుడు సముద్రఖని, మాస్టర్‌ధ్రువన్ ప్రధాన పాత్రల్లో, శివ ప్రసాద్ రచన, దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం విమానం... ఈచిత్రాన్ని కిరణ్ కొర్రపాటి క్రియేటివ్ వర్క్స్, జీ స్టూడియోస్ బ్యానర్లపై నిర్మించారు. ఈ చిత్రం థియేట్లలో రిలీజై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.. ఇపుడు ఈ సినిమా వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెరప్రేక్షకులను అలరించటానికి రెడీ అయ్యింది.. ఈ సినిమా ఆగస్టు 13న సాయంత్రం 6.40 గంటలకు జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. చరణ్ అర్జున్ సంగీతం అందించారు.




### డిజిటల్ ప్రీమియర్‌లోకి రాబోతోంది..

యంగ్ హీరో అశ్విన్‌బాబు తాజాగా అనిల్ కన్నెగంటి దర్శకత్వంలో యాక్షన్‌థ్రిల్లర్ 'హిడింబ'లో కన్పించారు. శ్రీ విఘ్నేష్ కార్తీక్ సినిమాస్ బ్యానర్‌పై గంగపట్నం శ్రీధర్ ఈ చిత్రాన్ని నిర్మించారు.. నందిత శ్వేత హీరోయిన్‌గా నటించింది.. ఈసినిమా థియేట్రికల్ రిలీజ్ రీసెంట్‌గా ముగిసింది.. తాజా సమాచారం ప్రకారం ఈసినిమా ఆగస్టు 10న సాయంత్రం 7 గంటలు ఆహాలో ప్రీమియర్ షోను ప్రదర్శించనుంది..



# 'రూల్స్ రంజన్' పాట విడుదల

కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి జంటగా రత్నం కృష్ణ దర్శకత్వంలోరూపొందుతున్న చిత్రం 'రూల్స్ రంజన్'..సుప్రసిద్ధ నిర్మాత ఏఎం రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్‌టైన్‌మెంట్‌పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళీకృష్ణ వేమూరి నిర్మిస్తున్నారు.. రింకు కుక్రెజ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. అమ్రిష్ గణేష్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. తాజాగా ఈచిత్రం నుంచి మూడో పాటను విడుదలచేశారు.. ఎందుకురా.. బాబూ.. అంటూ సాగే



ఈ పాట లిరికల్ వీడియోను ఆదివారం విడుదల చేశారు. ఇదొక ప్రేమక విఫలగీతంగా ఉంది.. హీరో తన ప్రేమ విఫలమైందని బాధలో ఉండగా, అతన్ని ఆ బాధ నుంచి తీసుకురావటానికి స్నేహితులు పాడిన పాట ఇది.. సంగీతం, సాహిత్యంలో కొద్దదనం కన్పిస్తోంది.. వినోదమే ప్రధానంగా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. కిరణ్ గత చిత్రాలకు, ఇమేజ్‌కు భిన్నంగా ఈ చిత్రం సరికొత్తగా ఉండటంతో పాటు పూర్తిస్థాయి వినోదభరిత కథాచిత్రంగా రూపొందుతోంది. ఈచిత్రం అందరినీ అలరిస్తుందని నిర్మాతలు దివ్యాంగ్ లవానియా, మురళీకృష్ణ వేమూరి తెలిపారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, సెప్టెంబర్ నెల ప్రథమార్థంలో చిత్రం విడుదలకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

# గౌతమ్స్ ఈగల్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ నెం1 ప్రారంభం

చైతన్యరావ్, హృతికా శ్రీనివాస్ హీరోహీరోయిన్లుగా గౌతమ్స్ ఈగల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. బ్యానర్‌పై సాయితేజ దర్శకత్వంలో ఎం.గౌతమ్ నిర్మాతగా రూపొందుతున్న చిత్రం ఆదివారం ప్రారంభమైంది.. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ క్లాప్ ఇచ్చారు.. ఎఫ్‌డిసి చైర్మన్ అనీల్ కూర్మాచలం కెమెరా స్విచ్చాన్ చేశ్మారు.. బెక్కం వేణుగోపాల్ గౌరవ దర్శకత్వం




వహించారు.. నిర్మాత ఎం.గౌతమ్, సి.కల్యాణ్ చేతులమీదుగా డైరెక్టర్‌కు స్క్రిప్టును అందించారు.. నిర్మాత రాచాల యుగంధర్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. పలువరు సినీసెలబ్రిటీలు హాజరయ్యారు. చిత్ర నిర్మాత ఎం. గౌతమ్ మాట్లాడుతూ,మా బ్యానర్‌లో మేం చేస్తున్న తొలి చిత్రమన్నారు. చైతన్యరావ్, హృతికా శ్రీనివాస్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారని తెలిపారు. డైరెక్టర్ సాయతేజ డిఫరెంట్ పాయింట్‌తో స్క్రిప్టును సిద్ధం చేశారన్నారు. కొత్తగా పెళ్లైన జంటలో భర్తలో కొన్ని అనుకోని పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని, దానిన తనెలా హ్యాండిల్ చేశాడనే కథాంశంతో సినిమా రూపొందుతోందని తెలిపారు. మంచి కామెడీ, లవ్, ఎమోషన్స్‌తోపాటు ఫ్యామిలీ ఆడియెన్స్, యూత్‌ను ఆకట్టుకునేలా ఉంటుందన్నారు. వివరాలను త్వరలోనే తెలియజేస్తామన్నారు.

# వైవిధ్యమైన కథ '1134' హిట్ అవ్వాలి

కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాగా వైవిధ్యమైన కథతో ప్రేక్షకులముందుకు రాబోతోంది '1134'.. డిఫరెంట్ టైటిల్‌తో థ్రిల్లింగ్ ప్రధానంగా ఈసినిమాను రూపొందిస్తున్నారు.. నూతన దర్శకుడు శరత్‌చంద్ర తడిమేటి , రాబరీ నేపథ్యంలో బలమైన కథ, కథనంతో ఈసినిమా సాగనుంది.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేసి చిత్రంపై అంచనాలను పెంచేశారు..ఆద్యంతం ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో ట్రైలర్ ఆకట్టుకుంది.. ఎటిఎం దొంగతనాలు చేస్తున్న ముగ్గురు వ్యక్తుల కథను ఎంతో వైవిధ్యంగా చూపించారు. సొంతం



గా తనే కథరాసుకుని హై టెక్నికల్ వాల్యూస్‌తో అన్నివర్గాల ఆడియెన్స్ అట్రాక్ట్ అయ్యేలా ఈసినిమాను తెరకెక్కించారు దర్శకుడు శరత్ చంద్ర.. ప్రతిసన్నివేశం కూడ ఎంతో థ్రిల్ చేసేలా షూట్ చేశారు. అతిత్వరలోనే ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కార్యక్రమంలో నందు, శరత్ చంద్ర తడిమేటి మాట్లాడారు. రాంధుని క్రియేషనన్స బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈచిత్రంలో కృష్ణ మడుపు, ఫణి భార్గవ్, నర్సింగ్ వాడేకర్, గంగాధర్‌రెడ్డి,ఫణిశర్మ నటిస్తున్నారు. శ్రీమురళీ కార్తికేయ సంగీతం అందిస్తున్నారు.

# చర్మం బాగుండాలంటే..



చర్మ సంరక్షణ విషయంలో భారతీయులు ఓ రకంగా అదృష్టవంతులనే చెప్పుకోవాలి. ఎందుకంటే ఫుడ్ అలర్జీకి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలు ఇక్కడి వారిలో ఉండవు. అయితే కొద్దిమందికి మాత్రమే ఈ సమస్యలు ఎదురవుతుంటాయి. ఈ సమయంలో చర్మంలో కూడా చాలా మార్పులు కనిపిస్తుంటాయి. ఈ క్రమంలో చర్మం రఫ్‌గా తయారవుతున్నా.. డల్‌గా కనిపిస్తున్నా ఓసారి వైద్య నిపుణులను సంప్రదించి అలర్జీ టెస్ట్ చేయించుకోవడం అవసరం. దీంతోపాటు చర్మం సంరక్షణకు సంబంధించి కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

- మన శరీరానికి సరిపడే ఆహారం మాత్రమే తీసుకోవాలి. అదే మన ఆరోగ్యానికి మంచిది. ప్రత్యేకించి జంక్ ఫుడ్స్, డెయిరీ ప్రొడక్ట్స్ తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రోజుకు కనీసం 2 లీటర్ల నీళ్లు తాగడం తప్పనిసరి.
- ఏ కాలమైనా సరే బయటికి వెళ్లేటప్పుడు చర్మానికి సన్‌స్క్రీన్ రాసుకోవాలి.



- అదేవిధంగా అవసరాన్ని బట్టి డెర్మటాలజిస్ట్ సలహా మేరకు సి-విటమిన్ అధికంగా లభించే సీరంను రోజూ చర్మానికి రాసుకోవాలి. ఇది చర్మసంరక్షణకు ఎంతగానో ఉపకరిస్తుంది.
- చర్మంలో తేమ స్థాయులు తగ్గకుండా ఉండేందుకు మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ప్రత్యేకించి మెడ భాగంలో, కళ్ల కింద మాయిశ్చరైజర్‌తో మృదువుగా మర్దన చేసుకోవాలి.
- .రోజుకు రెండుసార్లు శుభ్రమైన నీటితో ఫేస్ వాష్ చేసుకోవాలి. ముఖం కడుక్కునేటప్పుడు చేతులతో మరీ గట్టిగా రుద్దకూడదు. ఎందుకంటే ఇలా చేస్తే చర్మం పొడిబారిపోయే ప్రమాదముంది.
- మచ్చలు, మొటిమలు ఏర్పడితే వాటిని గిల్లకూడదు. అలా చేస్తే ఆ ప్రాంతం మరింత అందవిహీనంగా తయారవుతుంది. ❑

# అనాథ పిల్లలకు ఆమే అమ్మ!



**చిన్నీ రాజూ పాలు తాగారా.. అన్న పిలుపు తో ఆ పసి ముఖాల్లో ఆనందం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ఆమె కూడా అంతే ఏళ్లుగా పిల్లలను వదిలిన తల్లిలా వాటిని తడిమి మరీ చూసుకుంటారు. ఇంతకీ ఆమె ఆ ప్రేమ కురిపించేది ఎవరిపై అనుకుంటున్నారు. ఒక్క వేటుతో మనుషులను చంపే చిరుతలు, వన్య మృగాలు, తల్లిలేని చిరుత కూనలను కన్నబిడ్డలుగా సాకుతోంది సావిత్రమ్మ. ఆమె ప్రేమను చూసే అనాథ చిరుత పిల్లలను అధికారులు ఆమె సంరక్షణకే వదిలేస్తుంటారు. అనుకోకుండా ఈ పనిలో చేరినామె ఇంతపేరెలా తెచ్చుకున్నారో తెలుసుకుందాం..**

తల్లి చనిపోయిన వదిలెల్లిన వన్యమృగాల పసికూనలు పసి పిల్లల్లాంటివే నెమ్మదిగా పాలు అలవాటు చేయాలి. ఓపికతో లాలించాలి. అందుకే ఇవీ నా కన్నబిడ్డల్లాంటివి. మా కర్ణాటకలోని బన్నేరుఘుట్ట, మావారు జంతు ప్రదర్శనశాలలో కాపలాదారుగా చేసేవారు. 2000లో అనారోగ్యంతో చనిపోయారు. ఇద్దరు చిన్నపిల్లలు. నాకేమో ఇల్లు తప్ప మరోలోకం తెలియదు. స్కూల్లో చేర్చడం కాదుకదా. తిండీ పెట్టలేని పరిస్థితి. అప్పుడు మావారి అన్నయ్య ఆదుకున్నారు. జంతు ప్రదర్శనశాల వాళ్లు ఆర్థికసాయం చేయబోతే నాకు ఉద్యోగం వచ్చేలా చూశారు. అక్కడ పర్యవేక్షకురాలిగా చేరా. రెండేళ్లు గడిచాయి. అంతా సజావుగా సాగుతోందనుకుంటే మరో కుదుపు. వాకు అండగా ఉన్న బావగారూ చనిపోయారు. దీంతో వాళ్లబ్బాయి. బాధ్యతనీ నేనే తీసుకున్నా ఈలోగా నాకు బన్నేరుఘట్ట జంతు సంరక్షణశాలకి బదిలీ అయ్యింది.

**పిలుపు వింటే...** కేర్‌టేకర్ పని.. నాకేమో దాని గురించే తెలీదు. అధికారికి అదే చెబితే.. మీ పిల్లల్ని చూసుకుంటావు కదా.. ఇదీ అంతే అన్నారు. చనిపోయిన, తల్లి నుంచి విడిపోయిన క్రూరమృగాల పిల్లలను మా వద్దకి పంపిస్తారు. వాటి సంరక్షణ నా పని. ఆయన చెప్పడంవల్లో ఏమో. ఆ కూనలూ నాకు పసిపిల్లల్లానే కనిపించేవి. అందుకే కన్నా, బుజ్జీ అంటూ ముద్దు చేస్తుంటా. వీటిని పెంచడం అంత సులువేమీ కాదు. ప్రతి అరగంటకీ పాలు పట్టాలి. అవేవీ ముట్టుకోవు. బలవంతంగా పట్టిస్తే వాటి ప్రాణానికే ప్రమాదం. ఒళ్లో పడుకోబెట్టుకొని, శరీరాన్ని నిమురుతూ జాగ్రత్తగా తాగిస్తుంటా. నిపుణుల సూచనలూ గుర్తుంచుకోవాలి. క్రమంగా మాంసం అలవాటు చేయాలి. అలా ఓ కూనను ఆరునెలల నుంచి ఏడాది వరకు పెంచి సఫారీకి తరలిస్తాం. పెంపుడు జంతువులేకాదు. వన్యమృగాలూ ప్రేమ, విశ్వాసాన్ని చూపిస్తాయి. నా గొంతు వినడం ఆలస్యం.. చుట్టూ చేరతాయి. అందుకే అవి ఆహారానికి అలవాటైతే ఎంత ఆనందంగా ఉంటుందో. వాటిని సఫారీలకు తరలిస్తోంటే బిడ్డ దూరమైనంత బాధతో కన్నీరు ఉబుకుతుంది. నాకే కాదు. వాటిదీ అలాంటి పరిస్థితే! ఓసారి చిరుతను సఫారీకి తరలిస్తే. రోజులు తరబడి తిండే ముట్టలేదు. కంగారుపడిన అధికారు ఫోన్ చేశారు. స్పీకర్ ఆన్‌చేయమని చెప్పి 'చిన్నీ.. తిన్నావా' అంటూ మాట్లాడా. వెంటనే తినేసింది. ఇలా కొద్దిరోజులు చేశాక కానీ అలవాటు పడలేదు. ఈ 22 ఏళ్లలో ఇలాంటి సంఘటన లెన్నో చేశా.



ఇప్పటివరకు వందల్లో చిరుతలు, పులులు, సింహాలు, పక్షులు, జింకలను సంరక్షించి సఫారీకి తరలించాం. 8మంది బృందానికి ప్రధాన పర్యవేక్షకురాలిగా ఉన్నా.

**అనుబంధం.....** వన్య మృగాల శైలి భిన్నంగా ఉంటుంది. వీటి గోళ్లు, పళ్లకు పదునెక్కువ. నేను వాటి బోనులోకి వెళ్లడం ఆలస్యం చుట్టేసుకుంటాయి. లాలన కోరుతూ గీరడం, కొరకడం చేస్తాయి. బయటి వ్యక్తులొస్తే ఒక్కోసారి కోపంతోనూ దాడి చేస్తుంటాయి. అప్పుడేం అనిపించదుకానీ పడుకున్నాక మంట, నొప్పి మొదలవుతాయి. పిల్లల పెద్దవాళ్లయ్యారు. ఇది చూసి నువ్వింక విశ్రాంతి తీసుకోవచ్చుగా అంటారు. ఏళ్ల అనుబంధం. అవీ నా పిల్లలే! వదలాలంటే మనసొప్పదు సావిత్రమ్మ చూసుకుంటుందని ధైర్యంగా ఆ కూనలను ఎక్కడెక్కడి నుంచో నా దగ్గరికే తీసుకొస్తుంటారు. అలా ఎన్నో జీవాలకు అమ్మనవుతున్నానన్న సంతృప్తి.. ఇంతకన్నా ఇంకేం కావాలి. ❑

## చెలి చిట్కా

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి. ❑

# చదువుకోవడానికి అనుకూలంగా..

**పిల్లలను ఆటల నుంచి చదువు వైపు మళ్లించాల్సిన బాధ్యత పెద్దవాళ్లదే. దీని కోసం పిల్లలకు ఇంట్లో ప్రత్యేకంగా సౌకర్యవంతమైన చోటొకటి ఏర్పాటు చేసివ్వాలంటున్నారు నిపుణులు.**

హోంవర్క్ చేయాలన్నా లేదా పాఠ్యాంశాలను బాగా అర్థమయ్యేలా చదువుకోవాలన్నా.. చుట్టుపక్కల వాతావరణం ప్రశాంతంగా ఉండాలి. ముందుగా పిల్లలకు ఏకాగ్రత చెదరనివ్వని చోటును ఇంట్లో ఎంపిక చేసివ్వాలి. దాన్ని వారి గదిగా కేటాయిస్తే మరీ మంచిది. అక్కడే ప్రతిరోజూ తమ వర్క్‌ను పూర్తిచేసుకొనేలా అవాటు చేయాలి. బయటి వాతావరణం కనిపించేలా ఉంటే ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. ఇంట్లోకి వచ్చేపోయేవాళ్లెవరూ కనిపించకుండా ఉండేలా, టివి శబ్దాలు వినిపించని గదిని వారికివ్వాలి. లేదంటే వారి ఏకాగ్రత తప్పుతుంది.



**కిటికీ పక్కగా..** గదిలో కిటికీ పక్కగా స్టడీ టేబుల్, కుర్చీతోపాటు దగ్గర్లో పుస్తకాల అలమర ఉండాలి. అవసరమైన పుస్తకాలను అప్పటికప్పుడే తీసుకొనే సౌకర్యం ఉంటే పిల్లలకు ఆసక్తి దూరమవ్వదు. బల్లపై ఓ పక్కగా ఇండోర్ మొక్కనుంచాలి. దాని పెంచే బాధ్యతా వాళ్లదే. చిన్న స్నాక్స్ బాక్సు, పెన్సిళ్లు, పెన్నులు, స్కేలు వంటి టూల్ బాక్సు వంటివి సర్దడానికి కూడా చోటుండేలా బల్ల పరిమాణం విశాలంగా ఉండాలి. ఒక టేబుల్ ల్యాంప్ ఏర్పాటు చేస్తే ఇంకా మంచిది. కిటికీ నుంచి బయటకు చూసినప్పుడు తోట లేదా బాల్కనీ, ఆకాశం కనిపిస్తుంటే వారికీ తెలియని ఉత్సాహం. సహజసిద్ధమైన వెలుతురు, మొక్కలు, పూలు వంటివి వారి ఒత్తిడిని దూరం చేస్తాయి. ఏకాగ్రతను పెంచుతాయి. గోడపై.. స్టడీ టేబుల్‌కుఎదురుగా స్కూల్ టైం టేబుల్, క్యాలెండర్ వంటివి అంటించాలి. గది గోడలకు ఆల్ డెకరేషన్స్ బాధ్యత వారికే అప్పగించండి. పిల్లల అభిరుచి మేరకు బొమ్మలు గీసి అంటించమనొచ్చు. వారి లక్ష్యాన్ని ప్రతిబింబిచేలా. విమానం, అంతరిక్షం వంటి వాల్‌పోస్టర్లతో అలకరించుకోమని సలహా నివ్వాలి. గదిలో పుస్తకాల అలమరతో పాటు చిన్న లైబ్రరీ అలాగే బొమ్మలను సర్దుకొనే కప్‌బోర్డు సౌకర్యం ఉంటే చాలు. ఆ గది వారికిష్టమైన ప్రాంతంగా మారిపోతుంది. ❑

# పాపాయి జారిపోకుండా..








నెలల పిల్లల్ని ఎత్తుకోవడమే కష్టమనుకుంటే.. వారికి స్నానం చేయించడం తల్లులకు పెద్ద సవాలు! ఎందుకంటే ఒంటికి సబ్బు, షాంపూ రుద్దే క్రమంలో వారు చేతుల్లోంచి ఎక్కడ జారిపోతారోనని భయపడుతుంటారు. అలాగని టబ్ బాత్ చేయిద్దామా అంటే.. అందులోనూ కుదురుగా కూర్చుంటారో, లేదోనన్న భయం. ఈ సమస్యను తీర్చేందుకే 'బేబీ బాత్ టబ్ సీట్ చెయిర్స్' ప్రస్తుతం అందుబాటులోకి కొచ్చాయి.

చెయిర్ మాదిరిగా, స్విమ్మింగ్ పూల్ ట్యూబ్ తరహాలో, కంఫర్టబుల్‌గా కూర్చొని స్నానం చేసే కుర్చీ లాంటివి, నెట్టెడ్ తరహాలో రూపొందించినవి, వివిధ రకాల బొమ్మల ఆకృతుల్లో రూపొందించినవి. ఇలా చాలా డిజైన్లలో ఇవి మార్కెట్లో దొరుకుతున్నాయి. వీటిని ఆయా సూచనల ప్రకారం బాత్ టబ్‌లో అమర్చితే.. సురక్షితంగా పాపాయికి స్నానం చేయించచ్చు. అంతేకాదు.. ఈ సీట్స్‌పై పడుకున్నా, కూర్చున్నా బేబీ జారకుండా ఉండేందుకు.. యాంటీ స్లిప్ షీట్ ఒకటి దాని ఉపరితలంపై ఫిక్స్ చేసి ఉంటుంది. చిన్నారిని ఇందులో కూర్చోబెట్టి.. తను నీటితో ఆడుకుంటుంటే.. మీరు గబగబా స్నానం చేయించేయచ్చు. స్నానం అంటే ఏడ్చే పిల్లలకు ఈ గ్యాడ్జెట్ మరింత ఉపయుక్తం. ఇక పాపాయి స్నానం పూర్తయ్యాక ఈ చెయిర్‌ని శుభ్రంగా కడిగి ఆరుబయట ఆరబెడతే.. మరునాడు తిరిగి ఉపయోగించుకోవచ్చు. ❑











# మహాశివుడి తల్లి!

బెజ్జమహాదేవి గొప్పశివభక్తురాలు. శివుడికి తల్లి లేదని బాధపడేది. తల్లి ఉంటే జుట్టు జడలుకట్టనిచ్చేదా? బూడిత పూసుకోనిచ్చేదా? పామును మెడలో వేసుకోనిచ్చేదా? విషం తాగనిచ్చేదా? శ్మశానంలో ఉండనిచ్చేదా? తల్లి లేనందువల్లే అలా కష్టస్థితిలో ఉన్నాడనే బాధ తీవ్రమై ఆ లోటు తీర్చాలనుకుంది. తల్లి ఆలన పాలన లేకుండానే ఇంతగా ఎదిగిన వాడు, తల్లి ఉండి యోగక్షేమాలు చూస్తే ఇంకెంత పెద్దవాడయ్యేవాడో! అనిపించింది. ఆ వెంటనే శివయ్యను పసిబాలుడిగా, తనను తల్లిగా భావించుకుంది. పసిబిడ్డకి చేసే సేలన్నీ శ్రద్ధగా చేసింది. పచ్చికను విభూతిగా పెట్టేది. కళ్లకి కాటుక పులిమేది. పాలుపట్టి జోకొట్టి బజ్జోపెట్టేది.

బెజ్జమహాదేవిని పరీక్షించటానికి శివుడు జబ్బుచేసినట్టు నటించాడు. ఆమె కంగారుపడిపోయింది. పాలు తాగటం లేదు కనుక అంగిటిముల్లు అనుకుని మందువేసి తోచిన ఉపచారాలు చేసింది. ప్రయోజనం లేక బాధపడింది. నిష్ఠూరమాడింది. అమ్మవ్వ ఇంట్లో ఆడి ఆడి అలిసిపోయావట! పిట్టవ్వ కోసం పిట్టు అమ్మటానికి వెళ్లావట. ఇంకా ఏవేవో చెబుతున్నారు. ఇంట్లో నీకేం తక్కువ లేదుగా చెప్పినట్టు విని, పెట్టింది తింటే జబ్బుచేసేది కాదు. ఇది స్వయంకృతం. అయినా నీ బాధ నేను చూడలేకపోతున్నాను. ఏం చేసినా తగ్గటంలేదు. ప్రాణానికి ప్రాణమే మందు. కనుక నీ కోసం నా ప్రాణాలు వదులుతాను అని ప్రాణత్యాగానికి సిద్ధమైంది. అప్పుడు శివుడు ప్రత్యక్షమై నీవంటి తల్లి ఉండగా నాకేమీ కాదు. నువ్వు నేటి నుంచీ అమ్మవ్వగా ప్రసిద్ధి పొందుతావు అంటూ ఆమెకి మోక్షం ప్రసాదించాడు. ❑

ఆధ్యాత్మికం

# దీంతో మరకలు మాయం



ఉల్లి ఉండని వంటిల్లు ఉండదేమో. ప్రతి కూరలో **ఉప్పుతో పాటు తప్పనిసరిగా కనిపిస్తుంది.** ఆమ్లెట్ మొదలు మాంసాహార కూరల అన్నింట్లో ఇది ఉండాల్సిందే. సలాడ్లలో సైడ్ డిష్‌గానూ కనువిందు చేస్తుంది. ఇన్ని సుగుణాలున్న ఉల్లి రుచినే కాదండోయ్.. శుచినీ అదేనండీ శుభ్రతనూ ఇస్తుంది. వంటసోడా, ఉప్పులాంటి పదార్థాలతో కలిసి ఇంటిని శుభ్రం చేస్తుంది.

**ఎగ్జాస్ట్ ఫ్యాన్..** నూనె, దుమ్ము, ధూళితో మురికి పట్టిన ఈ ఫ్యాన్‌ను శుభ్రం చేయాలంటే కొంచెం ఇబ్బందే. సగం ఉల్లిపాయ ముక్కను వంటసోడాలో ముంచి దాంతో ఫ్యాన్‌ను తుడవండి. కాస్త గట్టిగానే రుద్దితే జిడ్డు తొలగి పోతుంది. కాసేపటి శుభ్రమైన పొడి వస్త్రంతో తుడిచేస్తే చాలు.

**మరకలు మాయం..** దుస్తులపై పడిన ఇంకు, ఇనుము మరకలను ఉల్లిరసం తొలగిస్తుంది. మరకలపై ఉల్లిపాయ ముక్కతో కాసేపు రుద్ది ఆరనివ్వాలి. అప్పటికీ మరక పోకపోతే మరోసారి రుద్ది కొన్ని నిమిషాలు పిండితే మరక మాయం.

**గిన్నెల మసి వదిలేలా..** మురికి పట్టిన లేదా బాగా మాడిన గిన్నెలను ఉల్లిపాయ ముక్కతో రుద్ది చూడండి. కాసేపు అలాగే ఉంచి ఆ తర్వాత ఎప్పటిలానే శుభ్రం చేయండి. మార్పు మీకే తెలుస్తుంది. లోహ పాత్రలు మెరిసేలా.. స్టీలు, ఇత్తడి, రాగి పాత్రలను మెరిపించాలా. ఉల్లిపాయ ఉంటే చాలు. ఇక మెరుపులే, ఉల్లిపాయ ముక్కలనుకచ్చాపచ్చాగా దంచాలి. ఈ మిశ్రమంలో లోహ పాత్రలను రుద్దితే సరి. ఇలా చేస్తే గిన్నెలపై పట్టిన చిలుము లాంటివి పోవడమే కాకుండా కొత్తవాటిలా మెరుస్తాయి.


**గ్యాస్ స్టవ్..** వంట చేసేటప్పుడు అన్నం, పప్పు, కూర.. ఇలా రకరకాల పదార్థాలు స్టవ్‌పై పెటడం సాధారణమే. వీటినివెంటనే తుడవకపోతే మొండి మరకలుగా మారతాయి. అయితే సులువుగా వీటిని వదిలించాలంటే మీ దగ్గర ఓ చిన్న ఉల్లిపాయ ముక్క కాస్తంత ఉప్పు ఉంటే సరిపోతుంది. స్టవ్‌పై ఉప్పు చల్లి, ఉల్లిముక్కతో బాగా రుద్ది కాసేపు అలా వదిలేయాలి. ఆ తర్వాత శుభ్రమైన వస్త్రంతో తుడిస్తే మరకలు పోతాయి. ❑

# ఆర్టిఫిషియల్ నగలతో అలర్జీనా?




ఆడవాళ్లకు, నగలకు అవినాభావ సంబంధం ఉందనడంలో సందేహం లేదు. అయితే వీటిని ఎంత ఇష్టంగా ధరించినా.. వీటి తయారీలో వాడే కొన్ని లోహాలు కొంతమంది చర్మతత్వాలకు సరిపడవు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ నగల విషయంలో ఈ సమస్య ఎక్కువగా తలెత్తుతుంటుంది. ఫలితంగా చర్మంపై ఎర్రటి దద్దుర్లు, దురద, మంట.. వంటి సమస్యలొస్తాయి. మరి, వీటి నుంచి విముక్తి పొందడమెలాగో తెలుసుకుందాం రండి..

- ఆర్టిఫిషియల్ నగల తయారీలో నికెల్ అనే లోహాన్ని వాడుతుంటారు. చాలామందిలో అలర్జీ రావడానికి ఇదే ముఖ్య కారణమంటున్నారు నిపుణులు. ముఖ్యంగా సున్నితమైన చర్మతత్వం ఉన్న వారిలో దీని కారణంగా దురద, దద్దుర్లు, ఎరుపెక్కడం. వంటి సమస్యలొస్తాయంటున్నారు. అలాంటి వారికి ఈ చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు.
- నగల అలర్జీ ఉన్నవారు వాటిని ధరించే ముందు మాయిశ్చరైజర్, పౌడర్, క్యాలమైన్ లోషన్స్ వంటివి రాసుకోవాలి. ఇవి చర్మానికి కవచంలా పనిచేసి లోహపు ప్రభావం, చర్మంపై పడకుండా చేస్తాయి.
- అవుట్‌ఫిట్ ఏదైనా.. కొంతమంది మెడ దగ్గరగా ఉండే చోకర్, నెక్‌పేస్. వంటి బిగుతుగా ఉంటే జ్యుయలరీని ఎంచుకుంటారు. దీనివల్ల గాలి ఆడక కూడా అలర్జీ వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే వీలైనంతవరకు వదులుగా ఉండే నెక్‌పీస్‌లు, లాంగ్ చెయిన్స్.. వంటి ఎంచుకోవాలి.



- ధరించే ముందు పారదర్శక నెయిల్ పాలిష్ (ట్రాన్స్‌పరెంట్ నెయిల్ పాలిష్)ను నగలపై ఓ కోటింగ్ వేసి.. ఆపై వేసుకోవడం మంచిది. ఇది నగల్లోని లోహాల ప్రభావం చర్మంపై పడకుండా కాపాడుతుంది.
- ఆర్టిఫిషియల్ నగలే కదా అని వీటి విషయంలో చాలామంది అంత శ్రద్ధ తీసుకోరు. తడిసినా, చెమట పట్టినా.. అలాగే వాటిని బాక్సుల్లో భద్రపరుస్తుంటారు. ఆ తడిదనం వల్ల నగల నాణ్యత దెబ్బతింటుంది. ఇది కూడా చర్మ అలర్జీలకు ఓ కారణమే. కాబట్టి నగల్ని భద్రపరిచే ముందు పూర్తిగా ఆరనివ్వడం మేలు. అలాగే తేమ అధికంగా ఉండే ప్రదేశాలకు వీటిని దూరంగా ఉంచాలి.
- నగల వల్ల చర్మంపై దురదగా అనిపిస్తే.. ఆ ప్రదేశంలో కలబంద గుజ్జును అప్లై చేసుకోవాలి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు సమస్య నుంచి త్వరిత ఉపశమనం కలిగిస్తాయి.
- గోల్డ్, సిల్వర్ కోటింగ్‌తో తయారుచేసిన వాచ్‌లను ధరించడం వల్ల కొంతమందిలో రాషెస్ రావడం చూస్తుంటాం. ఇలాంటి వాళ్లు లెదర్, క్లాత్, వంటి మెటీరియల్‌తో తయారుచేసిన వాచ్ బెల్టుల్ని ప్రత్యామ్నాయంగా ఎంచుకోవచ్చు.
- ఆర్టిఫిషియల్ జ్యుయలరీతో అలర్జీ సమస్య వస్తుందనుకునే వారు ఆ నగలకు లోపలి వైపు ప్లాటినం కోటింగ్ చేయించుకుంటే ఫలితం ఉంటుంది.
- చాక్లెట్స్, నట్స్, వంటి పదార్థాల్లో నికెల్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి దీన కారణంగా తరచూ అలర్జీ బారిన పడే వారు ఆయా పదార్థాల్ని దూరం పెట్టడం మంచిది.



ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఆర్టిఫిషియల్ నగలతో అలర్జీ సమస్య పదే పదే వస్తున్నా. ఉపశమనం కలగకపోయినా.. చర్మ వ్యాధి నిపుణుల్ని సంప్రదించి సలహాలు తీసుకోవడం ఉత్తమం. ❑

# సన్‌రైజర్స్ హెడ్‌కోచ్‌గా వీరేంద్ర సెహ్వాగ్




**ముంబయి:** ఐపిఎల్ 2024 సీజన్‌కోసం సన్‌రైజర్స హైదారబాద్‌ఇప్పటినుంచే ప్రక్షాళన ప్రారంభించింది. ముందుగా హెడ్‌కోచ్‌బ్రియాన్ లారాపై వేటువేసేందుకు సిద్ధం అవుతోంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో దెబ్బతినడానికి లారాయే బాధ్యుడని ఫ్రాంఛైజీ భావిస్తోంది. మరోవైపు బ్రియాన్ లారా సైతం ఐపిఎల్‌కోచింగ్‌కు సుముఖంగా లేదని తెలుస్తోంది. ప్రస్తుతం ఆతడు వెస్టిండీస్ టీమ్‌కు మెంటార్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కొత్తకోచ్‌కోసం వేట ప్రారంభించినట్లు టీమ్ వర్గాలు పేర్కొన్నాయి. ఐపిఎల్ 2023 సీజన్‌లో సన్‌రైజర్స్ దారుణంగా దెబ్బతిన్నది. 14 మ్యాచ్‌ల్లో నాలుగు మాత్రమే విజయం సాధించింది. పాయింట్ల టేబుల్‌లో చివరిస్థానంలో నిలిచింది. రజనీకాంత్‌సైతం సన్‌రైజర్స్ వైఫల్యంపై స్పందించాడు. అప్‌కమింగ్‌సీజన్‌లో అయినా మంచి ఆటగాళ్లను తీసుకుని జట్టును పటిష్టంచేయాలనిసూచించారు. ముందుగా హెడ్‌కోచ్‌ను మార్చాలని టీమ్ ఓనర్ కావ్య మారన్ నిర్ణయించింది. కొత్తకోచ్‌గా టీమిండియా మాజీ డాషింగ్‌ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అయితే బాగుంటుందని పంజాబ్‌కింగ్‌స మెంటార్‌గా ఐపిఎల్ ఆడిన ఆతడి అనుభవం జట్టుకు ఉపకరిస్తుందని ఆరెంజ్ ఆర్మీ భావిస్తోంది. ఆతడితోపాటు టామ్‌మూడీ, రవిశాస్త్రి, మైక్ హెస్సెన్ పేర్లను పరిశీలిస్తోంది. సన్‌రైజర్స్ ఫ్యాన్స్‌మాత్రం సెహ్వాగ్‌ను కోచ్‌గా నియమించాలని కోరుతున్నారు.

# స్టువర్ట్‌బ్రాడ్‌కు అరుదైన 'నైట్‌హుడ్' హోదా!



**లండన్:** క్రికెట్‌కు కొద్దిరోజులక్రితమే గుడ్‌బై చెప్పిన ఇంగ్లండ్ పేస్‌బౌలింగ్ దిగ్గజం స్టువర్ట్ బ్రాడ్‌కు అత్యున్నత గౌరవం దక్కనున్నది. ప్రపంచ క్రికెట్‌కు ముఖ్యంగా ఇంగ్లండ్‌క్రికెట్‌కు చేసిన సేవలకుగాను బ్రాడ్‌కు నైట్‌హుడ్ ఇవ్వాలనియుకెప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం. బ్రిటన్ ఎంపిలంతా బ్రాడ్‌కు నైట్‌హుడ్ ఇవ్వాలని డిమాండ్‌చేస్తున్నారని తేలింది. క్రికెట్ అభిమానులు, సాధారణప్రజలనుంచి కూడా ఈ డిమాండ్ ఎక్కువ ఉంది. బ్రాడ్‌నైట్‌హుడ్‌కు అర్హుడని యుకె ఆల్‌పార్టీ పార్లమెంటరీ గ్రూప్‌కూడా తీర్మానించింది. అందుకు ఆదేశప్రధాని రిషిసునక్‌కూడా సుముఖంగానే ఉన్నారని తేలింది. బ్రాడ్‌కు నైట్‌హుడ్ ఇస్తే ఆతని పేరుకు ముందు సర్ వచ్చి చేరుతుంది. క్రికెట్‌లో అతితక్కువమందికే ఈ గౌరవం దక్కింది. సర్‌బిరుదును ఇంగ్లండ్‌ఆటగాడు ఫ్రాన్సిస్ ఎడెన్ లేసీ, ఆసీస్ ఆటగదాడు డాన్‌బ్రాడ్‌మన్, జాక్ హాబ్స్, లెన్ హటన్; రిచర్డ్ హ్యాడ్లీ, గ్యారీసోబర్స్, కర్ట్‌లీ,ఆంబ్రోస్, ఆలిస్టర్‌కుక్, ఆండ్రూ స్ట్రాస్ వంటి పలువురుక్రికెట్ దిగ్గజాలకు నైట్‌హుడ్ లభించింది. భారత క్రికెటర్లలో విజయనగరం మహారాజ్‌కుమార్‌కు నైట్‌హుడ్ దక్కినప్పటికీ క్రికెటేతర కారణాలచేత ఈ గౌరవం లభించింది. యాషెస్ 2023 చివరి టెస్ట్‌మూడోరోజు ఆటలోనే స్టువర్ట్ బ్రాడ్ తన రిటైర్మెంట్‌నిర్ణయాన్ని వెల్లడించాడు. ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ తొలిరెండు టెస్ట్‌లు ఓడిపోయి వెనుకబడినా తర్వాత అనూహ్యంగా పుంజుకుని 2-2తో డ్రాచేసుకుంది.

# నేనేమీ ఇప్పట్లో రిటైర్‌కాను!

## అమెరికాలో హిట్‌మ్యాన్ రోహిత్‌శర్మ



**న్యూఢిల్లీ:** భారత్ టెస్ట్ వన్డేజట్టు కెప్టెన్ రోహిత్‌శర్మ తాను ఇప్పట్లో రిటైర్‌కావడంలేదని క్లారిటీ ఇచ్చాడు. 36ఏళ్ల రోహిత్‌పై కొంతకాలంగాపుకార్లు షికార్లుచేస్తున్నాయి. ఎవరికితోచిన విధంగా వారు హిట్‌మాన్ రిటైర్మెంట్‌పై వ్యాఖ్యలుచేసారు. హిట్‌మ్యాన్ తాజాగా అమెరికాలో జరిగిన ఒక కార్యక్రమంలో తాను ఇప్పట్లో రిటైర్‌కావడంలతేదని, అన్నాడు. అంతేకాకుండా వచ్చే ఏడాది అమెరికా, కరీబియన్ దీవుల్లోజరిగే టి20 ప్రపంచకప్‌కూడా అందుబాటులో ఉంటానని చెప్పకనే చెప్పాడు. ఇది తెలిసి ఆతని అభిమానులు సంబరపడుతున్నాడు. రోహిత్ క్లారిటీ ఇచ్చిన విడియో ఇపుడు నెట్టింట చక్కర్లుకొడుతోంది. గత ఏడాది టి20 వరల్డ్‌కప్ తర్వాత రోహిత్‌శర్మతోపాటు విరాట్‌కోహ్లీకూడా పొట్టిఫార్మాట్‌కు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. రోహిత్ వన్డే, టెస్ట్ కెప్టెన్సీలకు పరిమితం అయిన నేపథ్యంలో హార్ధిక్ పాండ్యా భారత టి20 జట్టు సారథ్యం వహిస్తున్నాడు. రోహిత్ విరాట్‌లు టి20లకు రిటైర్మెంట్‌ప్రకటించకపోయినా సెలక్టర్లు వారిని ఎంపికచేయకుండాయువ క్రికెటర్లకు ఛాన్స్‌లిస్తున్నారు. విండీస్‌లోని టి20 సిరీస్‌కు కూడా సెలక్టర్లు వీరిద్దరినీ ఎంపికచేయకపోవడం గమనార్హం.




# రిజర్వుబెంచ్‌పై ఉన్నా భారత్ జెర్సీతోనే ఉంటా

## మణికట్టు మాంత్రికుడు యుజ్వేంద్ర చాహల్

**న్యూఢిల్లీ:** మణికట్టు మాంత్రికుడిగా పేరున్న యుజ్వేంద్ర చాహల్‌కు ఇటీవల ఛాన్స్‌లు తక్కువవుతున్నాయి. టీమిండియా తోపాటు కొనసాగుతున్నా తుదిజట్టులో చోటు సాధించలేకపోతున్నాడు. రిజర్వు బెంచ్‌కేపరిమితం అయిపోతున్నాడు. తాజాగా విండీస్‌తో వన్డేసిరీస్‌లోనూ ఒక్కమ్యాచ్‌కూడా ఆడలేదు. అయితే టి20 సిరీస్‌లోని తొలిమ్యాచ్‌లో ఆడే ఛాన్స్ వచ్చింది. మూడు ఓవర్లు వేసి కీలకమైన ఓపెనర్ల వికెట్లను చాహల్ పడగొట్టి సత్తాచూపించాడు. విండీస్‌తో రెండో టి20 మ్యాచ్‌లో ఆశతో ఉన్నాడు. క్రికెట్ అంటే జట్టుగా ఆడాల్సి ఉంటుందనిచ చెస్ మాదిరిగా ఒక్కరే ఆడరని చాహల్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. జట్టుకూర్పు మా తొలిప్రాధాన్యం . ఇందులో కొత్తేమీలేదు. లోయర్ ఆర్డర్‌లో ఏడోస్థానంలో రవీంద్రజడేజా అక్సర్‌పటేల్‌లు వస్తారు. జట్టులోముగ్గురు స్పిన్నర్లు ఉండాలంటే పిచ్‌పరిస్థితి అందుకు తగ్గట్టు ఉండాలి. ప్రస్తుతం కుల్‌దీప్‌యాదవ్‌కు ఛాన్స్‌వచ్చింది. నాకు ఎప్పుడు ఛాన్స్‌వచ్చినా నా సత్తా చూపించేందుకు యత్నిస్తా. ఖాళీగా ఉండను. నాప్రాక్టీస్‌చేస్తూనే ఉంటా. మేం ప్రొఫెషనల్ ఆటగాళ్లం. సుమారు రెండునెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్నా. మొన్న ఐపిఎల్‌లో ఆడా. ఎవరైనాసరే రెండు సిరీస్‌లకు ఎంపికయి పక్కన ఉంటే ఆతడు జట్టునుంచి దూరం అయినట్లు కాదు. నేను సంతోషంగానే ఉన్నా. జట్టులోని 15 మందిలో 11 మంది మాత్రమే బరిలోకి దిగుతారు. నేను ఆడినపుడు కుల్‌దీప్‌కు ఛాన్స్‌రాలేదు. ఇపుడు ఆతడు ఆడుతున్నాడు. తుదిజట్టులో లేకుండా రిజర్వుబెంచ్‌పై ఉన్నా భారత జెర్సీ వేసుకునే ఉంటానని అన్నాడు. నలుగురి కెప్టెన్సీలో ఆడాలనని, దోనీ పెద్దన్నకాగా తర్వాత విరాట్;రోహిత్‌లు వచ్చారని, ఇపుడు హార్ధిక్‌నాయకత్వంలో ఆడుతున్నట్లు చాహల్‌చెప్పాడు.

# బచ్చాగాళ్లను పంపించమని మేం కోరలేదే..!


## నెటిజన్ల ట్రోలింగ్‌పై కెప్టెన్ మహ్మద్ హ్యారిస్




**న్యూఢిల్లీ:** ఎమర్జింగ్ ఆసియాకప్ 2023 టైటిల్‌ను పాకిస్థాన్ ఏ గ్రూప్‌జట్టు గెలిచిన సంగతి తెలిసిందే. భారత్‌ఏ కేటగిరీతో జరిగిన ఫైనల్‌లో 128 పరుగుల భారీ తేడాతో పాక్ ఏజట్టు గెలిచింది. అయితే ఈమ్యాచ్‌లోపాకిస్థాన్ అడ్డదారిలో విజయం సాధించిందని భారత ఫ్యాన్స్ మండిపడ్డారు. జట్టులో 20-23 ఏళ్లకుర్రాళ్లు ఉంటే పాకిస్థాన్, శ్రీలంక జట్లు మాత్రం అంతర్జాతీయ క్రికెట్ ఆడిన 30 ఏళ్ల ప్లేయర్లను ఆడించారని ఆరోపించారు. ఎమర్జింగ్ ఆసియా కప్ ఫైనల్‌లోసెంచరీతో చెలరేగిన తయ్యబ్ తాహిర్‌వయసు 30 ఏళ్లు అని ఆతడు పాకిస్థాన్‌తరపున మూడు అంతర్జాతీయ టి20లు కూడా ఆడాడని భారత అభిమానులు గణాంకాలతోసహా బయటపెట్టారు. ఈ విమర్శలపై పాకిస్థాన్ ఏ టీమ్ కెప్టెన్ మహ్మద్ హారీస్ ఘాటుగా స్పందించాడు. పిల్లల బచ్చాగాళ్లను ఎవరు పంపించమన్నారని ప్రశ్నించాడు. అయితే తమకంటే భారత కుర్రాళ్లకే ఎక్కువ అనుభవం ఉందన్నాడు. మేం ఎమర్జింగ్ ఆసియాకప్ గెలిచిన తర్వాత చాలామంది మా గెలుపును ఎగతాళిచేసారన్నాడు. సీనియర్లతో బరిలోకి దిగి గెలిచారని ట్రోల్‌చేసారని, వాళ్లందరినీ ఒక్కటే అడుగుతున్నా మేం పిల్ల బచ్చాలను పంపించమని చెప్పలేదే ఇంకా మా జట్టులో చాలామందికి అంతర్జాతీయ క్రికెట్ ఆడిన అనుబశం ఉందని చెపుతున్నారు. మేం ఎన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాం? సయీం ఐదు మ్యాచ్‌లు ఆడితే నేను ఆరుమ్యాచ్‌లు ఆడాను అని అన్నాడు. టీమిండియా కుర్రాళ్లు సుమారు 260 ఊఐపిఎల్‌మ్యాచ్‌లు ఆడారు. అది ఎవ్వరూ పట్టించుకోరా అని హ్యారీస్ ఘాటుగా స్పందించాడు. 20 ఏళ్ల యశ్‌ధుల్ కెప్టెన్సీలోని భారత్ ఏజట్టు అసాధారణ ప్రదర్శనతో ఫైనల్‌కు దూసుకువెళ్లింది. చివరిలీగ్‌మ్యాచ్‌లోనూ పాకిస్థాన్‌ను చిత్తుచేసింది. కానీ ఫైనల్‌లో మాత్రం ఒత్తిడిని అధిగమించలేకపోయింది. టాస్ గెలిచి బౌలింగ్ తీసుకోడంతోపాటు రాజవర్ధన్ హంగర్గేకర్‌నోబాల్ వేయడం టీమిండియా గెలుపును దెబ్బతీసింది.

# ఆస్ట్రేలియా టోర్నీలో రన్నరప్‌గా ప్రణయ్

## చైనా షట్లర్ చేతిలో ఫైనల్స్‌లో ఓటమి



**సిడ్నీ:** ఆస్ట్రేలియా ఓపెన్ 2023 బ్యాడ్మింటన్ టోర్నీ ఫైనల్‌లో భారత స్టార్ షట్లర్ హెచ్‌ఎస్‌ప్రణయ్ తీవ్ర నిరాశపరిచాడు. చైనా షట్లర్ వాంగ్ హాంగ్‌యాంగ్‌చేతిలోపోరాడి ఓడిపోయాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్‌లోప్రణయ్ 9-21, 23-21, 20-22 తేడాతో వాంగ్ హాంగ్‌చేతిలో పరాజయం చెందాడు. వరుసగా రెండో బిడబ్ల్యుఎఫ్ టైటిల్‌నెగ్గే అవకాశం జారవిడుచుకున్నాడు. సుమారు 90 నిమిషాలపాటు సాగిన ఈ ఫైనల్‌పోరులోప్రణయ్ ఆఖరి క్షణం వరకూ పోరాడాడు. తొలిసెట్‌లోచైనా షట్లర్ ఆధిపత్యం చెలాయించడంతో ప్రణయ్ కనీస పోటీ ఇవ్వలేక 9-21తో ఓటమి పాలయ్యాడు. రెండోసెట్‌లో పుంజుకున్న ప్రణయ్‌చైనా షట్లకు పోటీ ఇచ్చాడు. ఈగేమ్‌లో చివరకు 23-21తేడాతో విజయం సాధించాడు. దాంతో నిర్ణయాత్మక సెట్‌లోప్రణయ్ అదే జోరుచూపించినా చివరకు ఓటమి తప్ప లేదు. 19-17తో ఆధిక్యంలోనిలిచిన ప్రణయ్‌ఖు చైనా షట్లర్ అధిగమించాడు. ఒకదశలో వాంగ్ 20-20స్కోరుతో సమంచేసాడు. అక్కడినుంచి నువ్వానేనా అన్నట్లు ఇద్దరు షట్లరు పోటీపడ్డారు.వరుసగా రెండు పాయింట్లను ఖాతాలోవేసుకున్న చైనా షట్లర్ 22-20 స్కోరతో గేమ్‌తోపాటు టైటిల్‌కూడా సాధించాడు. మేలో జరిగిన కౌలాలంపూర్ మలేషియా మాస్టర్స్ సూపర్500 టోర్నీలో వాంగ్‌హాంగ్‌యంగ్‌ను ఓడించి ప్రణయ్ విజేతగా నిలిచాడు. కానీ ఈసారి అతడిపైనే ఫలితం సాధించలేకపోయాడు.

# పోస్టాఫీస్‌ల్లోనే అధిక వడ్డీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** గత కొన్ని త్రైమాసికంలో చిన్న పొదుపు పథకాల వడ్డీరేట్లు గణనీయంగా పెరిగాయి. ఐదేళ్లలో మెచ్యూర్ అయ్యే పోస్టాఫీస్ టైమ్ (పిఒటిడి)డిపాజిట్ల వడ్డీ రేటు కూడా 2023 జులై-సెప్టెంబర్ త్రైమాసినికాని 7.5




శాతానికి చేరుకుంది. ఈ సమయంలో ప్రధాన ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకులు 7నుంచి 7.25 వడ్డీరేటును అందిస్తున్నాయి. ఐదేళ్లలో మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై మెరుగైన రాబడి కోసం మీరు ఐదేళ్ల పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ ఎలా ఉపయోగపడుతుందో చూద్దాం. పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ అనేది బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ల మాదిరిగానే ఉంటుంది. మీరు ఒక నిర్దిష్ట కాలానికి స్థిర వడ్డీ రేటుతో డబ్బును పెట్టుబడి పెట్టాలి. ముందుగా నిర్ణయించిన రాబడిని పొందుతారు. ప్రభుత్వ మద్దతుతో, పోస్టాఫీసు టర్మ్ డిపాజిట్‌లోని డబ్బు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. జులై-సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో మీరు ఐదేళ్ల పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్లపై 7.5 శాతం వడ్డీరేటును పొంద వచ్చు. 7.75 శాతం వడ్డీ రేటుతో ఐదేళ్ల పిఒటిడి అందించే దాని కంటే డిసిబి బ్యాంకు మాత్రమే 0.25 శాతం ఎక్కువ అందిస్తుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు వంటి ప్రధాన బ్యాంకులు ఐదేళ్లలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 7 శాతం వడ్డీ రేటను అంది స్తాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు ఐదు సంవత్సరాలలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిల పై 7.25 శాతం వడ్డీరేటును అంది స్తుంది. ఐదేళ్లలో మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎస్‌బిఐ 6.5శాతం వడ్డీ రేటును అంది స్తుంది. చాలా ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో ఐదేళ్ల ఎఫ్‌డిల కంటే ఐదేళ్ల పోస్టాఫీస్ టర్మ్ డిపాజి ట్లలో పెట్టుబడి పెడితే సాపేక్షంగా ఎక్కువ వడ్డీని పొందుతారు. ఐదు సంవత్స రాల పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్లలో వడ్డీ త్రైమాసికానికి లెక్కిస్తారు. దరఖాస్తును సమర్పించడం ద్వారా వార్షిక వడ్డీని ఖాతాదారుని పొదుపు ఖాతాలో జమ చేయ వచ్చు. ఆన్‌లైన్‌లో పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ తెరవడానికి, మీరు ఇండియా పోస్ట్‌లో సేవింగ్స్ ఖాతాను కలిగి ఉండాలి. లేకపోతే మీరు ఏదైనా పోస్టాఫీస్‌లో ఖాతాను పోస్టాఫీసులో డిపాజిట్‌తెరవడానికి మీరు భారత దేశ నివాసి అయి ఉండాలి. 10యేళ్ల పైబడిన మైనర్ తన పేరు మీద పోస్టాఫీసులో ఖాతాను తెరవవచ్చు. ఐదేళ్ల పన్ను ఆదా ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ముందస్తుఉపసంహరణ ఎంపిక అందుబాటులో లేదు. కాబట్టి ఒకసారి పెట్టుబడి పెడితే, మీ డబ్బు ఐదేళ్ల పాటు లాక్‌అయి ఉంటుంది.

# 10% పెరిగిన స్మార్ట్‌ఫోన్ల గిరాకీ!

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** భారత్ స్మార్ట్‌ఫోన్ల మార్కెట్ ఈ యేడాది ప్రథమార్ధంలో 6.4 కోట్ల యూనిట్ల సరఫరాతో 10శాతం వృద్ధిని నమోదు చేసిందని ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ (ఐడిసి) గణాంకాలు వెల్లడించాయి. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్ల ఎగుమతు లు 3.4 కోట్ల యూనిట్లతో 3శాతం క్షీణించాయి. 16వేల రూపాయల కంటే తక్కువ ధర కలిగిన స్మార్ట్ ఫోన్ల వాటా గతేడాది 70శాతం నుంచి ఈ సారి 65శాతానికి తగ్గాయి. మిడ్-రేంజ్ విభాగం అంటే రూ.16వేల నుంచి 32 వేల రూపాయలలోపు మధ్య ఖరీదైన స్మార్ట్‌ఫోన్ల వాటా 22శాతంతో ఫ్లాట్‌గా ఉందని, మిడ్-టూ-హై-ఎండ్ విభాగం అంటే రూ.32 వేల నుంచి రూ.50వేలలోపు ఉన్న స్మార్ట్‌ఫోన్ల వాటా 5శాతంతో 34శాతం వృద్ధి చెందింది. రూ.50వేల కంటే ఎక్కువ ఖరీదైన ప్రీమియం స్మార్ట్‌ఫోన్ల వాటా అత్యధికంగా 75శాతం వృద్ధి చెంది 9శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకుంది. సులభరీతిన ఫైనాన్స్ కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ యేడాది ద్వితీయార్థంలోనూ వృద్ధి మరింత పుంజుకుంటుందని ఐడిసి ఇండియా ప్రతినిధి ఉపాసన జోషి పేర్కొన్నారు. శాంసంగ్, వివో, వన్‌ప్లస్ 54శాతం వాటాతో 5జి విభాగంలో ముందు వరుసలో ఉండగా, ఆపిల్‌కు చెందిన ఐఫోన్ 13, వన్‌ప్లస్ నార్డ్ సిఇ3 లైట్ ఈ త్రైమాసికంలో అత్యధిక డిమాండ్ ఉన్న 5జి ఫోన్‌లుగా నిలిచాయి.



# ఉద్యోగులకు సేల్స్ ఫోర్స్ ఉద్వాసన

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న తన శ్రామిక శక్తిలో 10 శాతాన్ని తొలగించనున్నట్లు ప్రముఖ దిగ్గజ సంస్థ సేల్స్ ఫోర్స్ ఈ యేడాది ప్రారంభంలోనే ప్రకటించింది. అయితే ఈ నిర్ణయం 7వేల మందిపై ప్రభావం చూపింది. ఇందుకు అదనంగా 2 గంటల సుదీర్ఘ విడియో కాల్ అనంతరం తాజాగా 50 మంది సేల్స్, కస్టమర్ సక్సెస్ టీమ్ ఉద్యోగులపై వేటు వేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. అయితే ఈ లేఆఫ్స్ ఇక్కడితో ఆగవని తెలుస్తోంది. 2024 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 8వేల మందికి ఉద్వాసన పలకాలని సేల్స్ ఫోర్స్ భావిస్తున్నట్లు ఒక నివేదిక వెల్లడించింది. అయితే ఈ తొలగింపులు కేవలం యుఎస్‌లోనా లేదా ఇతర దేశాలకూ విస్తరిస్తాయా అన్న ప్రశ్నకు మాత్రం కంపెనీ ప్రతినిధులు స్పందించలేదు. గతంలో తొలగించిన వారికి కంపెనీ మంచి సపరేషన్ ప్యాకేజీని అందించి మద్దతిచ్చినట్లు ఇండస్ట్రీ నిపుణులు గుర్తుచేస్తున్నారు. యుఎస్‌లో లేఆఫ్స్ బాధితులకు దాదాపు 5 నెలల జీతం, ఆరోగ్య బీమా సహా కెరీర్ బిల్డప్ కోసం ఇతర ప్రయోజనాలు అందించింది. కాగా భవిష్యత్తులోనూ ఆయా దేశాల్లోని స్థానిక చట్టాలకు అనుగుణంగా మంచి ప్యాకేజీతో ఉద్యోగులను సేల్స్ ఫోర్స్ సాగనంపుతుందని భావిస్తున్నారు.




# కొత్త మార్కెట్లకు ఎగుమతులపై దృష్టి: జిజెఇపిసి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** డిమాండ్ పుంజుకోవడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో భారత రత్నాభరణాల ఎగుమతులు మెరుగుపడతాయని జెమ్ అండ్ జ్యుయెల్లరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (జిజెఇపిసి) వెల్లడించింది. ఎగుమతులను విస్తరించేందుకు వియత్నాం, కంబోడియా, థాయిలాండ్, మయన్మార్, బంగ్లాదేశ్, శ్రీలంకలతో సహా కొత్త మార్కెట్లను అన్వేషిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంలో అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఎగుమతులను ప్రభావితం చేశాయి. అమెరికా, యూరప్‌లలో పండుగ డిమాండ్ కారణంగా ఈ యేడాది ద్వితీయార్థంలో ఎగుమతులు ఊపందుకుంటాయని ఆశిస్తున్నాం. ప్రస్తుతం కొత్త ఎగుమతి మార్కెట్లపై దృష్టి సారించామని కూడా అన్నారు. ఇండియా ఇంటర్నేషనల్ జ్యుయెల్లరీ షో (ఐఐజెఎస్) ఈ నెల 3-7వ తేదీనమధ్య ఐదు రోజుల పాటు జరగనుంది. 65 దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, 50 వేల కోట్ల రూపాయలకుపైగా వ్యాపారం జరుగుతుందని అంచనావేస్తున్నట్లు షా పేర్కొన్నారు.



# వాణిజ్యం

# ఐపిఒకు ఐటిసి హోటల్స్!

**ముంబై, ఆగస్టు 6:** ఐటిసికి చెందిన హోటళ్లను త్వరలో స్టాక్ మార్కెట్లో లిస్ట్ చేయాలనే ప్రతిపాదనలు ఉన్నట్లు సంబంధిత వ్యక్తులు వెల్లడించారు. ఆగస్టు 14న జరగనున్న బోర్డు సమావేశంలో తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఒక నివేదిక పేర్కొంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా నిబంధనలను అనుసరించి స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్ట్ కానున్నట్లు జులై 24న ఒక సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఇది కార్యరూపం దాల్చడానికి దాదాపు ఆరు నుంచి తొమ్మిది నెలల సమయం పట్టనుంది. ఆగస్టు 14న జరిగే మీటింగ్‌లో విభాగాల వారీగా రాబడి, ఆస్తులు, స్టాండ్‌లోన్ ఆదాయం మొదలగు వాటిని పరిగణలోకి తీసుకుని లిస్టింగ్ గురించిన ప్రతిపాదనలను ముందుకు తీసుకువెళ్లే ఆలోచనలో బోర్డు సభ్యులు ఉన్నారు. ఐటిసి తన హోటల్స్ వ్యాపార విభజనకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ప్రతిపాదిత పునర్నిర్మాణం వేగంగా విస్తరిస్తున్న హోటల్ వ్యాపారంలో సరైన మూలధనంతో మరిన్నిపెట్టుబడులను సాధించడానికి ఇది మరింత ఉపయోగపడుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఐటిసి దాని పోర్ట్‌ఫోలియోలో 120కిపైగా హోటల్స్‌ను కలిగి ఉంది.



# 10 కోట్లకు చేరువగా నిర్మాణ రంగం కార్మికులు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** దేశంలోని నిర్మాణ రంగంలో మొత్తం ఉద్యోగాల సంఖ్య 2030 నాటికి 7.06 కోట్ల నుంచి 10 కోట్లకు చేరుకుంటుందని ఓ నివేదిక వెల్లడించింది. ఈ దశాబ్దం చివరి నాటికి నిర్మాణ రంగంలో నైపుణ్యం కలిగిన కార్మికుల వాటా 9.7 శాతం నుంచి 10.5శాతానికి పెరుగుతుంది. నివాస మార్కెట్లో డిమాండే ప్రధానంగా దేశీయ స్థిరాస్తి రంగం వృద్ధికి దోహదపడుతుంది. దాంతో పాటు కమర్షియల్, రిటైల్, ఆతిథ్య, వేర్‌హౌసింగ్ విభాగాలు మద్దతిస్తున్నాయి. పెరుగుతున్న జనాభా నుంచి వస్తున్న గిరాకీని తీర్చేందుకు నిర్మాణాలు పెరుగుతాయని నివేదిక తెలిపింది. రియల్ ఎస్టేట్, మౌలిక సదుపాయాల కోసం పెరుగుతున్న డిమాండ్‌తో నైపుణ్యం ఉన్న కార్మికుల కోసం డెవలపర్లు, నిర్మాణ సంస్థలు, కన్సల్టింగ్ సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. ప్రస్తుతం నిర్మాణ రంగానికి అవసరమైన ఉపాధి అవసరాన్ని తీర్చేందుకు దేశంలో అధిక జనాభా కీలక ప్రయోజనకారిగా ఉంది. అయితే నిర్మాణ సంబంధిత విద్యా నేపథ్యం ఉన్న నిరుద్యోగులకు ఉపాధి అందించడం పరిశ్రమలో పెద్ద సవాలుగా ఉందని వెల్లడించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.